ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
నిజామాబాద్ fb.com/vaartha
Published from Nizamabad, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
20-6-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 141 పేజీలు: 10+4 వెల: 6.50

తమిళనాట కల్తీమద్యానికి 9 మంది బలి 2లో
ఢిల్లీలో భారీగా వడగాడ్పులు 15 మంది మృతి 5లో

## మనకు పనికి రాని
# చత్తీస్‌గఢ్ విద్యుత్!
### 80 శాతం కూడా రాలేదు..
### తొందరపడిన అప్పటి బిఆర్ఎస్ సర్కార్
### జస్టిస్ నరసింహారెడ్డి విచారణలో పలువురు నిపుణులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్19:** బిఆర్ఎస్ హయాంలో చత్తీస్‌గఢ్‌తో చేసుకున్న విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందం,యాదాద్రి,భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రాల నిర్మాణాల అవకతవకలపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి కమిషన్ విచారణ కొనసాగుతోంది. బుధవారం బిఆర్కే భవన్‌లో విద్యుత్ రంగ నిపుణలు తిమ్మారెడ్డి, వేణుగోపాల్‌లు జస్టిస్ నరసింహారెడ్డిని కలిసి పలు అంశాలపై వివరాలు అందజేశారు. చత్తీస్‌గఢ్ నుంచి విద్యుత్ కొనుగోళ్ల విషయంలో అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం తొందరపడిందని విద్యుత్ రంగ నిపుణులు తెలిపారు. గత ప్రభుత్వం 2014లో చత్తీస్‌గఢ్ రాష్ట్రంతో విద్యుత్ కొనుగోళ్లు చేసుకుందనీ, అప్పటికే సింగరేణి,జూరాలలో విద్యుత్ ఉత్పత్తి పెరిగిందని విద్యుత్ రంగ నిపుణుడు తిమ్మారెడ్డి తెలిపారు. చత్తీస్‌గఢ్ నుంచి విద్యుత్ సరఫరా 80శాతం కూడా చేయలేదని ఆరోపించారు. తద్వారా అదనపు విద్యుత్‌ను బహిరంగ మార్కెట్‌లో కొనుగోలు చేయాల్సి వచ్చిందని తద్వారా రూ.630 కోట్ల అదనపు భారం పడిందని అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. చత్తీస్‌గఢ్ విద్యుత్ కొనుగోలుతో రాష్ట్రానికి ఎలాంటి ఉపయోగం లేదన్నారు. భద్రాద్రి విద్యుత్ నిర్మాణ వ్యయం 40శాతం అధికం అయ్యిందన్నారు. చత్తీస్‌గఢ్ విద్యుత్‌ను >>2



బుధవారం బీహార్‌లోని పురాతన నలంద విశ్వవిద్యాలయాన్ని సందర్శించిన ప్రధాని మోడీ – 2లో

## రూ.6.33 లక్షల కోట్లతో
# భారీ రుణ ప్రణాళిక

### వ్యవసాయం, పరిశ్రమలకు అధిక రుణాలివ్వాలని బ్యాంకర్లను కోరిన డిప్యూటీ సిఎం భట్టి
### సబ్సిడీ పథకాలకు సహకరించాలి
### సమావేశంలో పాల్గొన్న మంత్రి తుమ్మల


బుధవారం హైదరాబాద్‌లో బ్యాంకర్ల రుణ ప్రణాళికను విడుదల చేస్తున్న డిప్యూటీ సిఎం భట్ట, మంత్రి తుమ్మల

**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రానికి 6,33,777.48 కోట్ల రూపాయల మేర వివిధ రంగాలకు రుణాలు ఇవ్వాలని రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ నిర్ణయించింది. దీనికి సంబంధించి హైదరాబాద్‌లో బుధవారం వ్యవసాయ మంత్రి నాగేశ్వరావుతో కలిసి ఆర్థికశాఖ మంత్రినమల్లుభట్టివిక్రమార్క 2024-25 బ్యాంకర్ల రుణ వార్షిక ప్రణాళికను విడుదల చేశారు. హైదరాబాద్‌లో 41వ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశం >>2

# రేపు కేబినెట్ భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్19:** జూన్ 21న తెలంగాణ కేబినెట్ సమావేశం కానుంది. సాయంత్రం 4 గంటలకు సెక్రటేరియట్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సమావేశం జరగనుంది.ఆగస్టు 15లోపు రుణమాఫీ చేస్తామని చెప్పిన నేపథ్యంలో కేబినెట్ భేటీలో రైతు రుణమాఫీ అమలుకు సంబంధించిన విధి విధానాలను ఖరారు చేసే అవకాశాలు ఉన్నాయి. రాబోయే ఐదేళ్లకు సంబంధించి సంక్షేమ,అభివృద్ధి ప్రణాళికలు ఎలా ఉండాలన్న అంశంపై కూడా మంత్రివర్గ సమావేశంలో చర్చించనున్నట్లు సమాచారం. విద్యా కమిషన్,వ్యవసాయ కమిషన్ల ఏర్పాటుపైనా చర్చించే అవకాశం ఉంది. అలాగే పంటల భీమా,అసెంబ్లీ సమావేశాలు బడ్జెట్‌పై చర్చించనున్నారు. రుణమాఫీకి >>2



# ఆర్ఆర్ఆర్‌తో పాటు రైల్వే లైన్
### డిసెంబర్‌లోగా రింగ్‌రోడ్ పనులు ప్రారంభం
### త్వరితగతిన హైదరాబాద్ -విజయవాడ ఆరులేన్ల రోడ్డు: మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**హైదరాబాద్, జూన్ 19,ప్రభాతవార్త:** రీజినల్ రింగ్ రోడ్‌కు సమాంతరంగా రైల్వే లైన్ ఏర్పాటు పనులు కూడా చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వంను అభ్యర్థించామని డిసెంబర్ నెలలో ఉత్తరం దిశలో రీజనల్ రింగ్‌రోడ్ పనులు మొదలు పెడుతామని ఆర్అండ్‌బి మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. బుధవారం బిఆర్ అంబెద్కర్ సచివాలయంలో ఆర్అండ్‌బి అధికారులతో రాష్ట్ర రోడ్లుభవనాలు, సినిమాటోగ్రఫి మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి సుమారు 9గంటలపాటు సమీక్షా సమాపేశం నిర్వహించారు.అనంతరం విలేఖరులో మాట్లాడుతూ తెలంగాణలో గ్రామీణ,జిల్లా స్టేట్‌రోడ్లు గత పది సంవత్సరాలుగా మరమ్మతు చేయలేదని ఎక్కడ వెళ్లినా గుంతలరోడ్లు ఉన్నాయని ఇక వాటి స్వరూపంమార్చడానికి కార్యచరణ ప్రణాళిక రూపొందించాలని ఇంజనీర్లను ఆదేశించామని కొమటిరెడ్డి తెలిపారు. ట్రాఫిక్ సమస్య అదిగమించడానికి రోడ్ల నిర్మాణంకు ప్రాధాన్యత ఇస్తున్నామని రీజినల్‌రింగ్‌కు ప్రధాన రహదారులు అనుసంధానించడానికి రేడియల్ రహదారులు కూడా నిర్మిస్తామని తెలిపారు. గత ప్రభుత్వం నిర్వాకం వల్ల రీజినల్ రింగ్‌రోడ్ మూడున్న సంవత్సరాల ఆలస్యం జరిగిందని మంత్రి ఆరోపించారు. గత ప్రభుత్వం యుటిలిటి చార్జీలు చెల్లించకపోవడానికి ముందుకు రాకపోగా ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టు రద్దు చేయబడిందని ఐతే ఎంపిగా గత ఐదేళ్ళు రీజినల్ రింగ్ కోసం పోరాటం చేశామని తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కాగానే నితిన్‌గడ్కారిని కలిసి రీజినల్‌రింగ్ కోసం యుటిలిటి చార్జీలు కడుతామని తెలిపామని >>2


నిదితుడిని రిమాండ్‌కు తరలిస్తున్న దృశ్యం

# అతడో కీచక ఎస్సై
### ముగ్గురు మహిళా కానిస్టేబుళ్లపై లైంగిక వేధింపులు
### అరెస్టు, సర్వీసు నుంచి తొలగింపు

**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి:** మహిళా పోలీస్ కానిస్టేబుల్‌పై లైంగిక దాడులకు పాల్పడినందుకుగాను కాళేశ్వరం ఎస్సై ఐ.భవాని సేన్‌ను సర్వీస్ నుండి శాశ్వతంగా తొలగిస్తూ మల్టీ జోన్1 ఐజీ ఏవి రంగానాథ్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.కాళేశ్వరం ఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న పీవీ భవానిసేన్ లక్ష్మీ పంప్‌హౌజ్ వద్ద పాత కాళేశ్వరం పోలిస్ స్టేషన్ బిల్డింగ్ 2లో అంతస్తులో నివాసం ఉంటుండగా అదే అంతస్తులో కింది బిల్డింగ్‌లోని గౌండ్ ఫ్లోర్‌లో మహిళా హెడ్ కానిస్టేబుల్ నివాసం ఉంటున్నారు.ఈ క్రమంలో ఈనెల 15వ తేదీన 10 గంటలసమయంలో బాధిత మహిళా కానిస్టేబుల్ తన విధులు >>2




MARUTI SUZUKI AUTHORISED DEALERS: TELANGANA STATE: RKS: (NARSINGI) CALL: 9848898488. VARUN: (NIZAMBAD) CALL: 8462236236, (KARIMNAGAR) CALL: 0878- 2950555. PAVAN: (NALGONDA) CALL: 8790902131. SRI JAYARAMA: (MEHABUBNAGAR) CALL: 8096998841. WIN MOTORS: (WARANGAL) CALL: 8688828002. ADARSHA: (KARIMNAGAR) CALL: 9133308022, (WARANGAL) CALL: 7799790501. E-OUTLETS: ADARSHA: (MANCHERIAL) CALL: 8886006633, (NIRMAL) CALL: 9133307720, (JAGITYAL) CALL: 8886776633, (GODAVARIKHANI) CALL: 8886556633, (ADILABAD) CALL: 7799784536, (JANGAON) CALL: 8886256633, (SIDDIPET) CALL: 9581656633. VARUN: (KAMAREDDY) CALL: 9966111132, (ARMUR) CALL: 9052022990, (KOTTAGUDEM) CALL: 9885260333. PAVAN: (MIRYALAGUDA) CALL: 8790902154, (KODADA) CALL: 8790902135. SRI JAYARAMA: (SHADNAGAR) CALL: 8096998841, (WANAPARTHY) CALL: 8096998841. MITHRA AUTO: (KHAMMAM) CALL: 8886063524. SAI SERVICE: (ZAHEERABAD) CALL: 7331168888.

*Terms & Conditions apply. *Offer includes consumer offer, exchange bonus and corporate offer (wherever applicable) on select models/variants and selected states. Maruti Suzuki reserves the right to withdraw offers at any point in time without any advance notice. All offers are applicable till 30th June 2024 or till stocks last. Creative visualization. **The mileage and the engine image shown are from the Celerio VXI AGS variant. Fuel efficiency certified by Test Agency Under Rule 115(G) of Central Motor Vehicles Rules 1989. ***The gearbox image shown is from the Swift ZXI + AGS varient . Offers may vary subject to the model and variant purchased. Car models and accessories shown may vary from the actual product. Images used are for illustration purposes only.



మధ్యప్రదేశ్‌లోని దిండోరిలో బుధవారం సంప్రదాయ డోలు వాయిస్తున్న ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్

# అతడో కీచక ఎస్సై

>> ముగించుకుని తన నివాసమైన పాత కాళేశ్వరం పోలీస్‌స్టేషన్‌లోని తన గదికి చేరుకుని నిద్రిస్తుండగా సుమారు ఒంటిగంట ప్రాంతంలో ఎస్సై భవానిసేన్ అక్రమంగా కిటిలోంచి వచ్చి అత్యాచారానికి యత్నించాడు. నిద్రలోంచి మేల్కొన్న బాధితురాలు ఎస్సైని ప్రతిఘటించగా తన సర్వీస్ రివాల్వర్‌తో బెదిరించి బలవంతంగా అత్యాచారం చేసి విషయం ఎవరికైనా చెబితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించినట్లు విచారణలో బాధిత మహిళా హెడ్ కానిస్టేబుల్ పేర్కొన్నట్లు సీపీ తెలిపారు. అలాగే గత 20 రోజుల క్రితం మహిళా హెడ్ కానిస్టేబుల్‌తో ఎలాగైనా కలవాలని దుర్బుద్ధితో రాత్రి సమయంలో కాలు స్లిప్ అయ్యిందని ఫోన్‌చేయగా పై అధికారి కావడంతో నిజమేనని నమ్మి గదిలోకి వెళ్లడంతో ఇదే అదనుగా భావించిన ఎస్సై భవానిసేన్ లైంగికంగా ప్రలోభ పెట్టడంతో అతడిని తోసేసి తన గదిలోకి వెళ్లి డోరు వేసుకుంది. ఎస్సై ఆగడాలు భరించలేనని భావించిన అద్దె గది కోసం వెతుకుతున్న క్రమంలోనే ఈనెల 16వ తేదీన ఒంటిగంట సమయంలో అత్యాచారానికి ఒడిగట్టాడు. ఘటనపై బాధిత మహిళా కానిస్టేబుల్ ఫిర్యాదు మేరకు కాళేశ్వరం పోలీస్‌స్టేషన్‌లో యూ/ఎస్ 449,376(2) (ఎ)(బీ)324,506,ఐ.పి.సి కింద విచారణ అధికారిగా ఉన్న భూపాలపల్లి డీఎస్పీ సంపత్‌రావు కేసు నమోదు చేశారు. విచారణలో ఆరోపణలు నిజమని తేలగా బాధిత మహిళను మెడికల్ ఎగ్జామినేషన్ కోసం ఆసుపత్రికి తరలించారు. నిందితుడు భవానిసేన్‌ను అరెస్ట్‌చేసి భూపాలపల్లి ఫస్ట్ క్లాస్ అడిషనల్ జేఎఫ్‌సీఎం కోర్టు ఎదుట హాజరుపరిచారు. పనిష్మెంట్‌తో బదిలీ గతంలో ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన పోలీస్‌స్టేషన్‌లో ఎస్సైగా పనిచేస్తున్న సమయంలో పోలీస్ ఉద్యోగాలకు ప్రిపేరయ్యే యువతికి మెటీరియల్ ఇప్పిస్తానని ఆఫీసుకు పిలిపించి ఆమెపై వేధింపులకు పాల్పడగా యువతి ఫిర్యాదు మేరకు అదే రెబ్బెన పీఎస్‌లో 354 ఐపీసీ సెక్షన్ ప్రకారంకేసునమోదు చేశారు. విచారణ జరిపిన ఉన్నతాధికారులు ఎస్సై భవానిసేన్‌ని సస్పెండ్ చేయగా ఇప్పటికీ ఆకేసు ఆసిఫాబాద్‌కోర్టులో ట్రయల్ నడుస్తుంది.

**సర్వీస్ నుంచి ఎస్సై తొలగింపు**

కాళేశ్వరం మహిళా హెడ్ కానిస్టేబుల్ ఘటనపై సమగ్ర నివేదికను పరిశీలించిన మల్టీజోన్ ఐజీ ఏవి రంగరాథ్ ఎస్సై హెదాను అడ్డుపెట్టుకుని మరో ముగ్గురు మహిళా కానిస్టేబుళ్లపై లైంగిక దాడులకు పాల్పడినట్లు ఆరోపణలు రావడంతో పాటు ఎస్సై తరుచుగా లైంగిక దాడులు,వేధింపులకు పాల్పడే వ్యవహారం పోలీస్‌శాఖ ప్రతిష్టను దిగజార్చే విధంగా ఉండడంతో భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 311 ప్రకారం సర్వీసు నుండి శాశ్వతంగా తొలగిస్తున్నట్లు ఐజీ రంగనాథ్ వెల్లడించారు.

# రేపు కేబినెట్ భేటీ

>> సుమారు రూ.30వేల కోట్లు,రైతుభరోసాకు మరోరూ.7వేల కోట్లు అవసరం అవడంతో.. నిధుల సేకరణ ఎలా అనే అంశంపైనా మంత్రివర్గంలో చర్చించి కీలకనిర్ణయం తీసుకోనున్నారు. జూన్2 నుంచి హైదరాబాద్ సంపూర్ణంగా తెలంగాణరాజధాని అయినందున హైదరాబాద్‌లో ఉన్న ఉమ్మడి భవనాలపై, పెండింగ్‌లో ఉన్న షెడ్యూల్ 9,10 పరిధిలోని అంశాలపై కేబినెట్ చర్చించే అవకాశం ఉంది.

# 6.33 లక్షల కోట్లతో భారీ రుణ ప్రణాళిక

>> జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హాజరయ్యారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ బ్యాంకర్ల సమావేశంలో రూ.2లక్షల రుణమాఫీ అంశంపై కీలక చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రైతు రుణ మాఫీకి బ్యాంకులు సహకరించాలని కోరారు. వ్యవసాయ రంగానికి సంబంధించి చెల్లింపుల్లో ఒక్క రూపాయి కూడా పెండింగ్‌లో పెట్టమని స్పష్టం చేశారు. బ్యాంకులకు సామాజిక, మానవీయ కోణం ఉండాలన్నారు. బ్యాంకర్లకు పాజిటివ్ దృక్పథం లేకపోతే రాష్ట్రం అభివృద్ధి చెందదని చెప్పారు. నిరుపేదలు, మధ్యతరగతి వర్గాలకు రుణాలు ఇచ్చేందుకు ముందుకు రావాలని సూచించారు. అలాగే ఉపాధి కల్పించే సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమలకు ఎక్కువ రుణాలు ఇవ్వాలన్నారు. సబ్సిడీ పథకాలకు సంబంధించి బ్యాంకులు సహకరించడం లేదని ఆరోపించారు. బ్యాంకలు మంజూరు చేసినప్పటికీ సబ్సిడీ మొత్తం విడుదలలో జాప్యం జరుగుతోందన్నారు. రుణ లక్ష్యాలను అధిగమించడంలో వెనుకబడిపోతున్నాయని వ్యాఖ్యానించారు. బ్రాంచీల సంఖ్యను తగ్గించడం సరికాదని చెప్పారు. త్వరలో రాష్ట్రంలో కొత్త విద్యుత్ పాలసీని తీసుకొస్తామని వెల్లడించారు. వ్యవసాయ రంగానికి రాష్ట్ర ప్రభుత్వం తొలి ప్రాధాన్యం ఇస్తుందని డిప్యూటీ సిఎం పేర్కొన్నారు. రైతు భరోసా పథకం, సన్న ధాన్యం క్వింటాల్‌పై బోనస్, 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్న క్రమంలో రాబోయే ధాన్యం, మొక్కజొన్న పంట ఉత్పత్తులకు డిమాండ్ రాబోతుందని అన్నారు. మంత్రి నాగేశ్వరావు మాట్లాడుతూ కేంద్ర పథకాలకు సంబంధించి వివరాలను వార్షిక ప్రణాళికలో సమగ్రంగా పేర్కొనడం లేదన్నారు. వ్యవసాయ రంగంలో మౌళిక సదుపాయలకు ఇచ్చే రుణాల శాతం తక్కువగా ఉంటోందని చెప్పారు. పంట రుణాలు తీసుకున్న రైతుల వివరాలు సమగ్రంగా లేకపోవడంతో వారికి ప్రభుత్వ సహాయం అందడం లేదన్నారు.రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగుకు బ్యాంకర్లు సహకరించాలని కోరారు. అందరికీ సమానమైన రీతిలో బ్యాంకింగ్ వ్యవస్థ పనిచేయాలన్నారు.

**2024-25 వార్షిక ప్రణాళికలోని ముఖ్యాంశాలు:**

మొత్తం రాష్ట్ర రుణ ప్రణాళిక రూ.6,33,777.48 కోట్లు, ప్రాధాన్యతా రంగాలకు రూ.2,80,550.80 కోట్లు, వ్యసాయా రంగానికి రూ.1,34,138.01 కోట్లు, స్వల్పకాలిక రుణాలకు రూ.81,478.08 కోట్లు, టర్మ్ లోన్స్ రూ.28,222.75 కోట్లు, వ్యవసాయ మౌలిక సదుపాయలకు రూ.5,197 కోట్లు, మైక్రో, చిన్న, మధ్య తరగతి రంగాలకు రూ.1,29.635.83 కోట్లు, విద్యా రుణాలు రూ.2,706.53 కోట్లు.

# యుజిసి నెట్ పరీక్ష రద్దు: ఎన్‌టిఎ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి. హైదరాబాద్, జూన్19:** ఈనెల 18న జరిగిన యుజీసీ నెట్ 2024 పరీక్ష రద్దు చేసినట్లు ఎన్‌టిఏ ప్రకటించింది. ఈ పరీక్షను మళ్లీ నిర్వహించాలని ఎన్‌టిఏ నిర్ణయించింది. నెట్ పరీక్షలో అవకతవకలు జరిగినట్లు గుర్తించిన యుజిసి ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. దాదాపు 9లక్షల మందికిపైగా అభ్యర్థులు ఈ పరీక్ష రాశారు. పారదర్శకతను కాపాడుకోవటం కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రం వెల్లడించింది.

అవకతవకలపై సిబిఐ విచారణ జరిపించాలని నిర్ణయించింది. పరీక్షల పారదర్శకతకు కట్టుబడి ఉన్నామని కేంద్ర విద్యాశాఖ స్పష్టం చేసింది. మరోవైపు నీట్ పేపర్ లీకేజీపై వస్తున్న ఆరోపణలపైనా కేంద్రం స్పందించింది. గ్రేస్ మార్కులు రద్దు చేస్తూ ఇప్పటికే నిర్ణయం తీసుకున్నామని తెలిపింది.

పట్నాలో నీట్ అవకతవకలపై పోలీసులు విచారణ చేస్తున్నారని వెల్లడించింది. ప్రాథమిక ఆధారాల మేరకు నీట్‌లో అవకతవకలు జరిగినట్లు నిర్ధారణకు వచ్చామని,బిహార్ ప్రభుత్వం తదుపరి చర్యలు తీసుకుంటామని పేర్కొంది.

# 'నలంద'కు కొత్త వెలుగు

## విశ్వవిద్యాలయాన్ని పునఃప్రారంభించిన ప్రధాని మోడీ

**పాట్నా, జూన్ 19:** అగ్నిజ్వాలలు పుస్తకాలను కాల్చగలవు, జ్ఞానాన్ని మాత్రం కాదు అని నలంద విశ్వవిద్యాలయ నూతన క్యాంపస్ ప్రారంభోత్సవ సభలో ప్రధాని మోడీ పేర్కొన్నారు. బీహార్‌లోని రాజ్‌గిర్‌లో ఉన్న నలంద విశ్వవిద్యాలయంలోని నూతన ప్రాంగణాన్ని మోడీ ప్రారంభించారు. కొత్త క్యాంపస్‌కు వెళ్లడానికి ముందు ప్రధాని యునెస్కో వారసత్వ కట్టడం నలంద మహావీరను విజిట్ చేశారు. నలందలో ఉన్న ప్రాచీన కళలకు చెందిన శిథిలాలను ఆయన పరిశీలించారు. అయితే కొత్తగా నలంద విద్యాసంస్థను 2010లో ప్రారంభించారు. 2014 నుంచి ఇది ఫంక్షనింగ్‌లో ఉంది. ప్రాచీన నలంద యూనివర్సిటీ 5వ శతాబ్దం నుంచి ఉన్నది. ఆ రోజుల్లో ప్రపంచదేశాల నుంచి విద్యార్థులు వర్సిటీకి వచ్చేవారు. సుమారు 800 యేళ్లపాటు నలంద విద్యాసంస్థ వర్ధిల్లింది. అయితే 12వ శతాబ్దంలో విదేశీయుల దండయాత్రతో ప్రాచీన నలంద విద్యాసంస్థ ధ్వంసమైంది. విద్యాసంస్థ పునఃప్రారంభసభలో మోడీ మాట్లాడుతూ నలంద కేవలం భారతదేశ పునరుజ్జీవన భూమిక మాత్రమే కాదు. దీనికి ప్రపంచంతో పాటు ఆసియాలోని అనేక దేశాల వారసత్వంతో అనుబంధం ఉందని అన్నారు. నలంద విశ్వవిద్యాలయ పునర్నిర్మాణంలో మన భాగస్వామ్య దేశాలు కూడా పాలుపంచుకున్నాయని, ఆయా స్నేహపూర్వక దేశాలను అభినందిస్తున్నానని మోడీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీహార్ గవర్నర్ రాజేంద్ర ఆర్లేకర్, సిఎం నితీశ్ కుమార్, విదేశాంగ మంత్రి జైశంకర్ పాల్గొన్నారు.



బుధవారం ఢిల్లీలో బడ్జెట్‌పై ఉన్నతాధికారులతో సమీక్ష చేస్తున్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్

# మనకు పనికి రాని చత్తీస్‌గఢ్ విద్యుత్!

>> కొనుగోలు చేసేందుకు కాంపిటీట్ విధానంలో వెళ్లకపోవడం వల్ల అధిక నష్టం వాటిల్లింది అని విద్యుత్ రంగ నిపుణుడు వేణుగోపాల్ ఆరోపించారు. తద్వారా అదనంగా వందల కోట్లు నష్టం వాటిల్లిందన్నారు. మిగిలిన బకాయిల చెల్లించాలంటూ చత్తీస్‌గఢ్ రాష్ట్రం ఒత్తిడి చేస్తోందని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం చత్తీస్‌గఢ్ రాష్ట్రంతో 1000 మెగావాట్ల పవర్‌ను కొనడానికి ఒప్పందం చేసుకుందని, కానీ ఆ మొత్తాన్ని ఉపయోగించుకోకపోవడం వల్ల రూ.630 కోట్ల అదనపు భారం తెలంగాణ ప్రజల మీద పడిందన్నారు. చత్తీస్‌గఢతో కొన్న విద్యుత్ ఖర్చు కూడా రూ.5.45 పైసల వరకు పెరిగిందని, బయట మార్కెట్‌తో పోలిస్తే ఎక్కువ ధరకు కొనుగోలు చేశారన్నారు. ఈ ఒప్పందం వల్ల రాష్ట్రానికి ఆర్థికంగా నష్టం కలిగిందని తిమ్మారెడ్డి తెలిపారు. చత్తీస్‌గఢ్ విద్యుత్ కొనుగోలుతో రాష్ట్రానికి ఎలాంటి ఉపయోగం లేదని వేణుగోపాల్ పేర్కొన్నారు. విద్యుత్ కొనుగోలు చేసేందుకు కాంపిటీట్ విధానంలో వెళ్లకపోవడం వల్ల అధిక నష్టం వాటిల్లిందన్నారు.

# ఆర్‌ఆర్‌ఆర్‌తో పాటు రైల్వే లైన్

>> దీనితో మళ్ళీ ఆమోదం తెలపడమే కాకుండా పనులకుఆమోదం తెలిపారు. హైదరాబాద్‌కు ఓఆర్ఆర్ రావడంతో దాని వెంటనే విమానశ్రయం, కోకాపేట్ ఫైనాన్సియల్ జిల్లా, ఎంఎన్‌సిలు వచ్చాయని దీనితో ఎకరం భూమి వందకోట్లకు చేరుకొందని ఆయన వివరించారు. ఎన్‌హెచ్ 65 గ్రీన్‌ఫీల్డ్ హైవే గా నిర్మాణంకోసం ముందుకు పోతున్నామని తెలిపారు. విజయవాడ హైదరాబాద్ ఆరు వరసల రోడ్డు నిర్మాణం పనులు కూడా చేపడుతున్నామని ఆ కాంట్రాక్టర్ నాకు నష్టం కలుగుతుందని విస్తరణ కు అడ్డుపడినా ప్రజల ప్రాణాలకు మించి ఆర్థిక నష్టం గొప్పది కాదని 17బ్లాక్‌స్పాట్స్ విషయం కూడా కోర్టుకు వివరించి పనులు ప్రారంభించామని తెలిపారు. రాష్ట్రంలోని 30రహదారులు జాతీయ రహదారులుగా అభివృద్ధి పరుస్తున్నామని 4983కిమి నిడివిగల రహదారుల నిర్మాణం పనులు వేగిరతరంచేస్తున్నామని తెలిపారు. నిజామబాద్ ఛత్తీస్‌గఢ్ జగద్దల్పుఊర్ రోడ్ల అభివృద్ధికి భూసేకరణ కూడా జరుగుతోన్నదని అన్నారు. ఆర్మూర్ మంచిర్యాల మధ్య కీలకమైన భాగం ఎన్ఎహెచ్‌కు ఇచ్చామని తెలిపారు.

# తెలంగాణకు పిజె కురియన్, హుస్సేన్, పర్గత్ సింగ్‌లతో నిజనిర్ధాణ కమిటీ

## లోక్‌సభ ఎన్నికల్లో ఓటమిపై ఆరా... పలు రాష్ట్రాలకు కాంగ్రెస్ కమిటీలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్19:** ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ ఆశించిన స్థాయిలో ఫలితాలు రాని రాష్ట్రాలపై కాంగ్రెస్ ఫోకస్ పెట్టింది. ఈ మేరకు బుధవారం సాయంత్ర పలు రాష్ట్రాలకు కమిటీలు వేసింది. రాష్ట్రాల్లో పార్టీ వైఫల్యాలకు గల కారణాలు తెలుసుకునేందుకు నిజ నిర్ధారణ కమిటీలు వేసింది. మధ్యప్రదేశ్,చత్తీస్‌గఢ్,కర్ణాటక,తెలంగాణ,ఒడిశా,హిమాచల్‌ప్రదేశ్, ఢిల్లీ,ఉత్తరాఖండ్‌లకు కమిటీలు ఏర్పాటు చేసింది. కొన్ని రాష్ట్రాల్లో పార్టీ అధికారంలో ఉన్నా ఆశించిన సీట్లు రాలేదు. మరికొన్ని రాష్ట్రాల్లో పార్టీ ఘోరంగా ఓటమి పాలయ్యింది. మధ్యప్రదేశ్,ఢిల్లీ, ఉత్తరాఖండ్‌లో మొత్తం బిజెపి క్లీన్ స్వీప్ చేసింది. కర్ణాటకలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నా 28 సీట్లకు కేవలం 9 సీట్లే గెలిచింది. చత్తీస్ఘడ్‌లో బిజెపి 10 సీట్లు గెలుచుకోగా,కాంగ్రెస్ ఒక సీటు గెలిచింది. తెలంగాణలోనూ 17 ఎంపీ సీట్లకుగానూ 8 సీట్లు మాత్రమే గెలిచింది. ఈ క్రమంలో ఆయా రాష్ట్రాల్లో అసలు సీట్లు తగ్గడానికి కారణాలేంటీ? పార్టీ పేలవమైన పనితీరుకు గల కారణాలను ఈ కమిటీలు తెలుసుకోనున్నాయి.మధ్యప్రదేశ్: పృథ్వీరాజ్ చవాన్, సప్తగిరి ఉలక, జిగ్నేష్ మేవానీ, చత్తీస్‌గఢ్: వీరప్ప మొయిలీ, హరీశ్ చౌదరి, ఒడిశా: అజయ్ మాకెన్, తారిక్ అన్వర్, ఢిల్లీ,ఉత్తరాఖండ్,హిమాచల్ ప్రదేశ్: పిఎల్ పునియా, రాజనీ పాటిల్, కర్ణాటక: మధుసూదన్ మిస్త్రీ, గౌరవ్ గొగోయ్, హిబీ ఈడెన్, తెలంగాణ: పిజే కురియన్, రకీబుల్ హుస్సేన్, పర్గత్ సింగ్‌లతో కూడిన కమిటీలు ఏర్పటయ్యాయి. ఈ మేరకు పార్టీ జాతీయ జనరల్ సెక్రటరీ కెసి వేణుగోపాల్ పత్రికా ప్రకటన విడుదల చేశారు.

# ఎపి డిజిపిగా ద్వారాకా తిరుమలరావు నియామకం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్19:** ఆంధ్రప్రదేశ్ నూతన డీజీపీగా సిహెచ్ ద్వారకా తిరుమలరావు నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ బుధవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఆయన ఆర్టీసి ఎండీగా విధులు నిర్వహిస్తున్నారు. 1989 బ్యాచ్‌కు చెందిన ఐపిఎస్ అధికారి ద్వారకా తిరుమలరావు, బుధవారం మధ్యాహ్నమే ఎపి సిఎం చంద్రబాబును సిఎం ఆఫీస్‌లో కలిశారు. ఆ సమయంలోనే సిఎం... ఆయన్ను డిజిపిగా నియమిస్తున్నట్లుగా సమాచారం ఇచ్చారని తెలుస్తోంది.

# తమిళనాట కల్తీ మద్యానికి 9 మంది బలి

**చెన్నై, జూన్ 19:** తమిళనాడు రాష్ట్రంలో మరోసారి కల్తీ మద్యం కలకలం సృష్టించింది. కళ్లకురిచి జిల్లాలలో కల్తీ మద్యం తాగి తొమ్మిది మందిప్రాణాలు కోల్పోయారు. మరో 10 మంది ఆసుపత్రి పాలయ్యారు. అస్వస్థతకు గురైన వారు కళ్లకురిచి ప్రభుత్వ కాలేజీలో చికిత్స తీసుకుంటున్నారు.ఈ ఘటనతో గ్రామంలో ఒక్కసారిగా ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. కల్తీ సారా విక్రయాలపై గ్రామస్థులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘటనలకు పాల్పడదుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు ఈఘటన నేపథ్యం అధికారులు అప్రమత్తమయ్యారు. కల్తీ మద్యం ఎక్కడి నుంచి వచ్చిందనే దానిపై విచారణ చేపట్టారు. ఈ ఘటనపై పూర్తి విచారణ జరపాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# తొలిసారిగా హైదరాబాద్‌లో బొగ్గు గనుల వేలం

## డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కకు ఆహ్వానం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్19:** కేంద్ర మంత్రిగా కిషన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన వెంటనే ఆయన సంబంధిత శాఖపై ఫుల్ ఫోకస్ పెట్టారు. ఈ మేరకు దేశంలో కొత్త గనులను వేలం వేసేందుకు కేంద్ర బొగ్గు గనుల శాఖ సర్వం అన్ని ఏర్పాట్లు చేసింది. అప్పట్లో ఒక్కో నగరంలో గనుల వేలం నిర్వహించిన ప్రభుత్వం మొట్టమొదటిసారిగా ఈనెల 21న హైదరాబాద్ కేంద్రంగా వేలం నిర్వహించనుంది. ఈ నేపథ్యంలో వేలం పాటకు రాష్ట్రం నుంచి డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్కను హాజరు కావాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ సమాచారం అందజేసింది. కేంద్రం వేలానికి పెట్టిన గనుల్లో సింగరేణి సమీపంలోని శ్రావణపల్లి బొగ్గు గని కూడా ఉంది. అయితే, అక్కడ 11.99 కోట్ల టన్నుల బొగ్గు గనుల నిల్వలు ఉన్నట్లు భూగర్భ సర్వేలో తేలింది. దీంతో ఈ గనిని ఎలాగైనా దక్కించుకునేందుకు సింగరేణి తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలో హైదరాబాద్‌లో తొలిసారి గనుల వేలంలో ఆ సంస్థ పాల్గొనబోతుంది.

## వారం - వర్జ్యం

తేది : 20-06-2024, గురువారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
త్రయోదశి ఉ.7.50,
అనూరాధ సా.6.09,
వర్జ్యం రా.11.48-1.25,
దు.ఉ.10.05-10.58, 2) మ.3.21-4.14,
శుభ సమయం : ఉ.6.00-6.50,
సా.6.00-6.40
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు.

**వృషభం :** ఆరోగ్య, వాహనాల విషయాలలో నిర్లక్ష్యం తగదు. కోపతాపాలకు దూరంగా వుండండి.

**మిథునం:** బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. వివాదాలకు దూరంగా వుండండి.

**కర్కాటకం :** చిన్ననాటి మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. నూతన వస్తు సేకరణ.

**సింహం:** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం లభిస్తుంది.

**కన్య :** ఉద్యోగాలలో ఎదురైన ఆటంకాలు కొంత వరకు తొలగుతాయి. ఆరోగ్యం, వాహనాల విషయాలలో కాస్త జాగ్రత్త అవసరం.

**తుల :** మిత్రులతో ఏర్పడిన తగాదాలు పరిష్కరించుకుంటారు.సోదరుల నుండి కీలక సమాచారం అందుతుంది.

**వృశ్చికం:** వృత్తి, వ్యాపారాలలో అనుకూలత. సంఘంలో గౌరవం. పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు.

**ధనుస్సు:** ఉద్యోగాలలో స్థాన మార్పులు. వివాదాలకు చాలాదూరంగా ఉండండి. అనుకోని అవకాశాలు లభిస్తాయి.

**మకరం:** నూతన ప్రయత్నాలలో ముందడుగు. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి.

**కుంభం:** ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి. దూరప్రాంతాల నుండి వచ్చిన వార్త ఆనందం కలిగిస్తుంది.

**మీనం :** కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ప్రముఖుల కలయిక. క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:19/06/24

DAY - SINGAM SERIES Dr No:244
1st Prize Rs.100000/- 102429
2nd Prize Rs.7000/- 94121
3rd Prize Rs.3500/-
27271 31017 43599 51040 51591
63998 64368 75377 77845 99516
4th Prize Rs.200/-
0151 1998 2211 2501 3959 4220 6122
6514 7900 9467
5th Prize Rs.100/-
0634 1449 1584 2695 3170 3773 6872
7849 8995 9689
6th Prize Rs.50/-
0060 1508 2778 4171 5795 7315 9112
0245 1539 2808 4206 5834 7335 9396
0377 1585 2919 4293 5961 7438 9403
0399 1781 3035 4383 6073 7776 9446
0470 1824 3049 4502 6256 7872 9469
0763 1862 3067 4532 6317 7898 9560
1039 2147 3205 4562 6358 8077 9639
1175 2158 3220 4676 6724 8078 9838
1226 2367 3231 5019 6756 8127 9960
1286 2444 3659 5339 6993 8158 9983
1388 2472 3714 5375 7010 8256
1401 2483 3750 5536 7034 8446
1419 2484 3904 5576 7071 8788
1442 2651 4002 5652 7228 9060
1458 2693 4075 5779 7296 9111

DAY - KUIL SERIES Dr No:244
1st Prize Rs.100000/- 188375
2nd Prize Rs.7000/- 34723
3rd Prize Rs.3500/-
11434 18701 30278 33581 35545
43402 46731 52508 60822 93009
4th Prize Rs.200/-
3055 5097 5701 6747 7195 7299 8770
8930 9006 9269
5th Prize Rs.100/-
0138 0838 2731 4125 4529 6672 7227
7779 7918 8964
6th Prize Rs.50/-
0246 1830 3481 4502 6392 7498 8824
0315 1898 3569 4637 6533 7647 8888
0580 2079 3647 4647 6622 7833 9054
0589 2084 3672 4657 6698 7943 9267
0724 2101 3803 4754 6782 8024 9341
1063 2178 3929 4761 6868 8034 9512
1175 2222 4060 4861 6917 8040 9518
1178 2337 4061 4974 6926 8116 9724
1353 2488 4097 5354 7080 8149 9741
1401 2624 4215 5418 7140 8183 9770
1426 2626 4223 5555 7278 8213
1536 2818 4240 6087 7283 8431
1642 2874 4311 6184 7292 8531
1652 2899 4421 6326 7477 8658
1793 3077 4447 6349 7489 8659

## ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:19/06/24

DAY - ROSA SERIES Dr No:244
1st Prize Rs.100000/- 527841
2nd Prize Rs.7000/- 27457
3rd Prize Rs.3500/-
09983 10843 25956 30230 60646
62584 69806 72506 77577 90003
4th Prize Rs.200/-
0023 0740 1650 1934 2304 3573 3754
5187 5364 8850
5th Prize Rs.100/-
0332 0609 2378 3113 4763 4867 5777
7680 9485 9629
6th Prize Rs.50/-
0073 1472 2535 4320 5095 6597 8667
0108 1487 2542 4375 5133 6745 8697
0250 1507 2619 4404 5139 6916 8733
0498 1551 2870 4504 5248 7203 8895
0500 1558 3045 4528 5255 7265 8977
0614 1611 3270 4546 5376 7372 9256
0623 1687 3442 4620 5531 7414 9460
0627 1730 3527 4675 5599 7479 9463
0770 1757 3535 4708 5632 7489 9702
0812 1954 3810 4760 5713 7611 9704
1004 2070 3905 4773 5768 7688
1271 2080 3969 4880 5967 7689
1389 2185 3988 4886 6218 7726
1390 2401 4158 5067 6299 8052
1394 2404 4241 5071 6507 8417

DAY - DEAR SERIES Dr No:244
1st Prize Rs.100000/- 354440
2nd Prize Rs.7000/- 32355
3rd Prize Rs.3500/-
15547 19211 25489 30173 33266
51502 52073 64424 83869 88296
4th Prize Rs.200/-
0270 0520 2778 3279 3408 3763 5514
5894 9136 9293
5th Prize Rs.100/-
2520 3165 3307 4456 5161 5416 6106
6373 7676 8273
6th Prize Rs.50/-
0153 1700 2672 4419 6349 7654 9307
0327 1716 2723 4677 6360 7667 9343
0416 1739 2834 4695 6404 7939 9431
0512 1846 2864 5281 6598 8253 9555
0645 1871 2918 5483 6633 8295 9568
0651 2027 2990 5586 6660 8320 9594
0665 2155 2995 5695 6935 8339 9663
0738 2162 3157 5704 7066 8722 9813
0828 2268 3174 5770 7248 8751 9877
0962 2300 3404 5838 7317 8831 9930
1098 2386 3470 5911 7340 8952
1129 2410 3524 5943 7365 9051
1418 2580 3761 6006 7367 9097
1549 2593 4204 6165 7369 9124
1626 2655 4330 6343 7541 9224

## THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:19/06/24

DAY - THANGAM SERIES Dr No:244
1st Prize Rs.100000/- 438266
2nd Prize Rs.7000/- 42659
3rd Prize Rs.3500/-
03199 03867 38596 44347 62149
65287 78331 80565 85954 91927
4th Prize Rs.200/-
0044 0461 0529 1047 1074 2923 7666
7770 7880 9625
5th Prize Rs.100/-
0527 2406 2545 2850 5123 5366 6240
6646 7279 8020
6th Prize Rs.50/-
0186 1323 3233 4697 5678 6987 8919
0315 1371 3295 4802 5876 7059 8935
0448 1474 3330 4879 5911 7074 9065
0481 1542 3352 5117 6031 7215 9137
0751 1791 3423 5182 6203 7536 9354
0862 1911 3543 5255 6234 7579 9360
0879 1929 3588 5258 6425 7635 9470
0922 2048 3609 5272 6457 7688 9490
0964 2345 3931 5361 6481 7852 9729
1084 2654 4030 5370 6544 8094 9737
1093 2663 4076 5501 6587 8119
1109 2782 4270 5554 6717 8254
1142 2866 4391 5617 6724 8291
1149 3016 4538 5660 6797 8422
1263 3226 4601 5662 6827 8716

DAY - VAIRAM SERIES Dr No:103
1st Prize Rs.50000/- 315749
2nd Prize Rs.7000/- 35561
3rd Prize Rs.3500/-
02523 09301 22034 38228 48555
59050 61214 72540 83698 97216
4th Prize Rs.200/-
0879 1484 1638 1822 5991 6204 7486
7575 8323 8387
5th Prize Rs.100/-
1344 2663 4783 6197 6732 7057 7724
7769 8026 8513
6th Prize Rs.50/-
0023 1490 2898 4903 5939 7645 8876
0028 1647 3130 4964 6303 7783 8904
0068 1653 3170 5028 6309 7844 9361
0110 1682 3206 5157 6413 7968 9367
0403 1719 3400 5161 6480 8003 9522
0433 1817 3450 5166 6951 8142 9640
0561 2197 3526 5186 7014 8239 9757
0590 2272 3604 5294 7021 8279 9766
0649 2273 3885 5322 7033 8310 9854
0688 2435 4031 5349 7371 8347 9944
0753 2690 4576 5351 7378 8591
0963 2705 4643 5557 7385 8599
0982 2762 4725 5607 7416 8688
1156 2837 4797 5754 7448 8696
1418 2848 4888 5775 7613 8775

## NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:19/06/24

DAY - NALLANERAM SERIES Dr No:244
1st Prize Rs.50000/- 138691
2nd Prize Rs.7000/- 50245
3rd Prize Rs.3500/-
10221 18794 24405 38791 46729
47533 63879 72740 85482 91372
4th Prize Rs.200/-
0619 1012 1459 1465 1702 2836 3488
3764 5633 6384
5th Prize Rs.100/-
3986 5141 5918 6175 6565 7821 8019
8061 8680 8808
6th Prize Rs.50/-
0115 1713 2762 4317 5457 6853 9182
0373 1737 2863 4375 5604 6906 9188
0387 1760 3000 4430 5606 6921 9239
0437 1771 3015 4476 5644 7044 9331
0778 1794 3017 4523 5664 7203 9445
0812 1805 3126 4543 5764 7570 9547
1016 1876 3181 4591 5824 7582 9612
1054 2085 3272 4734 5967 7720 9669
1181 2095 3364 5086 6225 8138 9683
1269 2273 3459 5107 6381 8203 9755
1273 2354 3501 5151 6392 8204
1369 2356 3512 5240 6432 8670
1543 2389 3656 5247 6484 8711
1550 2395 4234 5314 6615 8729
1623 2398 4274 5335 6814 9159

DAY - MANI SERIES Dr No:103
1st Prize Rs.50000/- 237268
2nd Prize Rs.7000/- 57658
3rd Prize Rs.3500/-
10616 11315 15556 18225 46976
49404 59668 62020 70907 92439
4th Prize Rs.200/-
0711 0864 1102 2244 2348 4303 6529
8421 8977 9939
5th Prize Rs.100/-
0046 1359 1892 2958 5193 5728 6536
6732 7596 8268
6th Prize Rs.50/-
0105 1576 2787 4286 5785 7552 9007
0161 1593 2985 4423 5816 7557 9026
0291 1688 3005 4523 5930 7824 9176
0316 1810 3370 4630 6216 7872 9257
0405 2078 3375 4635 6392 8110 9301
0571 2104 3542 4772 6398 8184 9357
0607 2216 3545 5003 6409 8215 9526
0697 2247 3673 5325 6671 8253 9621
0816 2276 3714 5348 6689 8494 9707
0853 2350 3816 5380 6777 8536 9867
0932 2405 3892 5469 6778 8560
1024 2458 4111 5485 6832 8636
1197 2569 4150 5548 6862 8705
1215 2631 4248 5595 7321 8753
1228 2784 4266 5716 7472 8833

## KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:19/06/24

DAY - KUMARAN SERIES Dr No:244
1st Prize Rs.50000/- 827923
2nd Prize Rs.7000/- 56656
3rd Prize Rs.3500/-
06459 30510 38231 38929 45173
49981 57545 65747 66214 98455
4th Prize Rs.200/-
1530 3055 3401 5089 6972 7163 7350
8475 9134 9462
5th Prize Rs.100/-
0206 2212 3445 3620 4234 5230 5332
6760 8078 9050
6th Prize Rs.50/-
0024 1052 3278 4917 6285 7555 8610
0036 1120 3361 5126 6462 7612 8767
0037 1156 3377 5202 6491 7649 8843
0069 1209 3597 5242 6501 7759 8945
0134 1485 3613 5426 6527 7778 9370
0233 1501 3677 5447 6644 7871 9383
0351 1691 3697 5572 6828 7947 9631
0428 1731 3707 5629 6846 7970 9726
0508 1862 3939 5647 7059 8025 9783
0516 1994 4023 5748 7088 8044 9967
0567 2570 4137 5790 7105 8266
0731 2661 4154 5851 7255 8267
0768 2768 4472 6062 7290 8294
0907 3001 4484 6068 7296 8350
1040 3226 4699 6189 7523 8596

DAY - VISHNU SERIES Dr No:244
1st Prize Rs.50000/- 847166
2nd Prize Rs.7000/- 63849
3rd Prize Rs.3500/-
00135 13539 27056 47404 59800
63254 77711 79673 80603 81499
4th Prize Rs.200/-
0016 0049 0513 1036 2427 5439 5879
5912 8655 9886
5th Prize Rs.100/-
0370 0605 0700 1756 1891 3802 4019
4716 5018 7962
6th Prize Rs.50/-
0115 0974 2096 3953 5866 7532 9068
0128 1161 2130 3960 6351 7541 9111
0140 1175 2151 4048 6418 7573 9340
0321 1212 2204 4079 6493 7595 9507
0382 1271 2309 4093 6496 7596 9512
0469 1308 2640 4210 6567 7987 9627
0503 1315 2873 4223 6804 8164 9628
0510 1380 2887 4502 6844 8220 9664
0525 1403 2942 4777 6959 8470 9682
0533 1571 2947 4827 7001 8581 9947
0666 1592 3091 4975 7050 8641
0683 1766 3487 5353 7164 8708
0706 1846 3547 5449 7384 8782
0754 1919 3814 5493 7386 8787
0951 1927 3815 5526 7410 9060

## SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:19/06/24

SWARNALAXMI SERIES Dr No:244
1st Prize Rs.50000/- 638895
2nd Prize Rs.7000/- 51965
3rd Prize Rs.3500/-
16418 16950 27842 38420 49320
51537 62739 73494 84495 95423
4th Prize Rs.200/-
0682 0899 3888 4774 6047 6516 7252
8021 8340 8773
5th Prize Rs.100/-
1124 2057 2530 3177 5327 5351 5779
7802 9177 9970
6th Prize Rs.50/-
0078 1322 2441 3779 5227 6376 9057
0177 1448 2520 3852 5286 6521 9123
0282 1721 2599 3859 5293 6738 9181
0357 1764 2769 3881 5354 6752 9294
0391 1888 2851 3886 5398 7077 9486
0403 1920 2982 4024 5426 7368 9496
0454 1932 3083 4053 5429 7395 9557
0614 2046 3111 4172 5560 7813 9682
0664 2083 3222 4221 5706 7988 9936
0702 2124 3224 4258 5774 8069 9976
0837 2165 3428 4583 6117 8202
0881 2213 3442 4788 6203 8690
0925 2235 3468 4797 6221 8903
0995 2331 3491 4903 6252 8948
1129 2404 3650 5038 6288 9045

DAY - LION SERIES Dr No:103
1st Prize Rs.50000/- 237813
2nd Prize Rs.7000/- 94899
3rd Prize Rs.3500/-
15163 15921 26627 37254 48676
59575 59924 61785 72429 83482
4th Prize Rs.200/-
0594 1058 2600 3396 4704 5152 5302
7145 8032 9824
5th Prize Rs.100/-
0098 1458 2266 3797 5441 6190 6340
9420 9833 9978
6th Prize Rs.50/-
0064 1518 2802 4350 6608 7500 9459
0079 1588 2862 4359 6634 7555 9500
0137 1613 2959 4579 6672 7572 9505
0246 1654 3062 4591 6790 7914 9534
0333 1688 3131 4776 6848 8017 9535
0473 1775 3340 5071 6872 8114 9755
0549 1843 3405 5262 6881 8406 9784
0650 2255 3508 5312 6956 8501 9793
0654 2296 3567 5432 7005 8644 9878
0733 2348 3576 5601 7076 8748 9879
0931 2417 3711 5732 7148 8942
1094 2431 3940 5974 7261 8945
1182 2449 4117 6268 7299 8999
1516 2495 4128 6451 7374 9182
1517 2560 4214 6536 7467 9255

# పోలీసు శాఖలో పేట్రేగి పోతున్న అపర దుశ్శాసనులు

## మహిళా పోలీసులపై లైంగిక దాడులకు పాల్పడుతున్న వైనం

## పోలీసు విభాగానికి మచ్చలా కాళేశ్వరం ఎస్ఐ భవానిసేన్ ఉదంతం

**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** తెలంగాణ పోలీసు విభాగంలో అపర అపర దుశ్శాసనులు, కీచకులు పెట్రేగి పోతున్నారు. పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసేం దుకు వచ్చే మహిళలతో పాటు స్టేషన్‌లో పనిచేసే మహిళా సిబ్బందిపై లైంగిక దౌర్జన్యాలకు, వేధింపులకు పాల్పడుతూ పోలీసు శాఖకు తీరని అప్రతిష్టను తెస్తున్నారు. మూడేళ్ల క్రితం హైదరాబాద్‌లోని మారెడ్‌పల్లి నాటి ఇన్‌స్పెక్టర్ నాగేశ్వరరావు ఉదంతం మొదలుకొని తాజాగా కాళేశ్వరం ఎస్ఐ భవానిసేన్ స్టేషన్‌లోని మహిళా హెడ్ కానిస్టేబుల్‌పై సర్వీస్ రివాల్వర్ బెదిరించి పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డ ఘటన వరకు అనేక ఉదంతాలు పోలీసు శాఖను కుదిపేయసాగాయి. ఈక్రమంలో లైంగిక దాడులు, దాడికి యత్నించిన కొందరు అధికారులు అరెస్ట వడం, ఉద్యోగాల నుంచి భర్తరఫ్ అవుతున్నా దారుణాలు మాత్రం కొనసాగుతూనే వుండడం శోచనీయం. గతంతో పోలిస్తే పోలీసు శాఖలో మహిళల కోసం 33 శాతం రిజర్వేషన్లు ఇస్తుం డడం వల్ల యువతులు ఈ విభాగంలో పనిచేసేం దుకు మక్కువ చూపుతున్నారు. ఇలా చేరిన వారి లో ఎందరో యువతులు చిన్న వయస్సు వారే కావడం విశేషం. అయితే ఇదంతా నాణానికి ఒకవైపు మాత్రమే అనాలి. రెండవ వైపు వున్న అంశం కీలక విభాగాల్లో వున్న పురుష ఎస్ఐలు, ఇన్‌స్పెక్టర్లు అత్యాచార కేసుల్లో నిందితులుగా వుంటూ జైళ్లకు వెళుతుండడం, ఇంకొన్ని సంద ర్భాలలో ఎస్ఐలు, ఇన్‌స్పెక్టర్లు తమ సహచర మహిళా ఉద్యోగులపై లైంగిక వేధింపులకు పాల్పడడం వంటి ఘటనలు పోలీసు శాఖ పరువు బజారు పాలు చేస్తోంది. నాలుగేళ్ల క్రితం లాలాగూడ పో లీసు స్టేషన్‌లో అప్పట్లో ఇన్‌స్పెక్టర్‌గా వున్న శ్రీనివాస్ రెడ్డి అదే స్టేషన్‌లో పనిచేసే మహిళా కానిస్టేబుల్‌కు సెల్‌ఫోన్‌లో అసభ్యకరమైన సందేశాలు పంపడం, వాట్సాప్ కాల్‌లో అశ్లీలంగా మాట్లాడడం చేయసాగాడు. వీటన్నింటిని ఆ యువతి మౌనంగా భరించినా చివరకు నైట్ డ్యూటీలో వున్న సమయంలో చేయిపట్టుకుని అసభ్యంగా ప్రవర్తించడంతో తీవ్రంగా ప్రతిఘటించడంతో పాటు తనపట్ల ఇన్‌స్పెక్టర్ వ్యవహారశైలిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి తనకు రక్షణ కల్పించాలని వేడుకుంది. దీనిపై విచారించిన ఉన్నతాధికారులు ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి కీచక పర్వంపై ఆధారాలు లభించడంతో ఉద్యోగం నుంచి తొలగించారు. ఈ అంశం పోలీసు శాఖలో సంచ లనం రేపింది. ఇక మూడేళ్ల క్రితం మారెడ్‌పల్లి పోలీసుస్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసిన నాగేశ్వ రరావు అనే అధికారి ఓ మహిళపై లైంగిక దాడికి పాల్పడడంతో పాటు ఆమె భర్తపైనా దాడిచేసి వారిని కిడ్నాప్ చేయడం అప్పట్లో సంచలనం రేపింది.

దీనిపై విచారించిన ఉన్నతాధికారులు సదరు ఇన్‌స్పెక్టర్‌ను అరెస్టు చేసి జైలుకు పంప డంతో పాటు ఉద్యోగం నుంచి భర్తరఫ్ చేశారు. అంతకు ముందు రాచకొండ సిసిఎస్‌లో ఎస్ఐగా పనిచేసిన ధరావత్ విజయ్‌పై మరో యువతి అత్యాచార ఆరోపణలు చేయడంతో అతనిపైనా మిర్యాలగూడ పోలీసు స్టేషన్‌లో కేసు నమో దయ్యింది. ఇక తాజాగా కాళేశ్వరం ఎస్ఐ భవాని సేన్ తన స్టేషన్‌లో పనిచేసే మహిళా హెడ్ కానిస్టేబుల్‌ను సర్వీస్ రివాల్వర్‌తో బెదిరించి పలు మార్లు అత్యాచారం చేయడం పోలీసు శాఖలో కీచకులు, దుశ్శాసనుల పర్వం మరింత పెరిగిం దనడానికి ఉదాహరణగా నిలిచింది.

**గతంలోనూ అనేక ఉదంతాలు...కేసుల నమోదుకే పరిమితం:** పోలీసు అధికారులపై అత్యాచారాలు, లైంగిక వేధింపుల ఆరోపణలు చాలా కాలం నుంచే వున్నాయి. ఇందులో మొదటగా చెప్పాల్సింది ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా లోని ఒక చిన్న జిల్లాలో కీలక డివిజన్‌కు డిఎస్‌పిగా వున్న ఓ అధికారి గురించి. సదరు అధికారి గతంలో దక్షిణ మండల పరిధిలోని ఓ పోలీసు స్టేషన్‌కు ఇన్‌స్పె క్టర్‌గా వున్న సమయంలో స్థానికంగా నివసించే ఓ మహిళతో అక్రమసంబంధం ఏర్పరచుకోవడం సంచలనం రేపగా ఆ తరువాత ఆమె కూతు రుపైనా అత్యాచారానికి పాల్పడి అరెస్టయి ఊచలు లెక్కపెట్టాడు. ఈ కేసులో ఆయన పారిపోతుం డగా నడిరోడ్డుపై స్థానిక పోలీసులు వెంటాడి పట్టుకున్నారు. ఈ ఘటన అప్పట్లో పోలీ సు శాఖలో తీవ్ర దుమారం రేపింది. అయితే తనకున్న పలుకుబడితో ఆయన అన్ని కేసుల నుంచి బయటపడడంతో పాటు ఏకంగా డిఎస్‌పి పదోన్నతి కూడా పొందడం గమనార్హం. దీని తరువాత రాజేంద్రనగర్ పోలీసు స్టేషన్‌లో డిఐగా పనిచేసిన ఓ అధికారి తన వద్ద ఫిర్యాదు చేసేందుకు వచ్చిన మహిళతో అక్రమ సంబంధం ఏర్పరచుకుని, తన స్నేహితులతోనూ గడపాలని బలవంతం చేయడంతో సదరు మహిళ ఓ టివి ఛానల్ సహాయంతో సదరు అధికారిని ఉన్నతాధికారులకు పట్టించింది. ఈ ఘటనలో సదరు అధికారిపై వేటు వేసినా ఆ తరువాత ఆయన కేసుల నుంచి బయటపడ్డాడు. మూడేళ్ల క్రితం సైబరాబాద్ పరిధిలోని నార్సింగి పోలీసు స్టేషన్‌లో ఓ యువ ఎస్ఐ కుటుంబ కలహాల కారణంగా ఓ యువతి భర్తపై ఫిర్యాదు చేసేందుకు రాగా ఆమెతో శారీరక సంబంధం పెట్టుకున్నాడు. ఆ తరువాత సదరు ఎస్ఐ యువతి తల్లితోనూ అక్రమ సంబంధం నెరపడంతో ఈ వ్యవహారం ఉన్నతాధికారులకు తెలిసిపోయి అతగాడిపై వేటు వేశారు.

ఇలాంటి ఘటనలు తరచూ వెలుగు చూస్తునే వున్నా వీటి నివారణకు శాఖాపరంగా చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వున్నాయి. అయితే కాళేశ్వరం ఎస్ఐ భవాని సేన్ విషయంలో పోలీసు శాఖ తీవ్రంగా స్పందించడం అభినంద నీయం. భవాని సేన్‌ను ఉద్యోగం నుంచి శాశ్వతంగా భర్తరఫ్ చేయడం విశేషం.

# నేటితో ముగియనున్న డీఎస్సీ దరఖాస్తు గడువు

## జులై 17 నుంచి 31 వరకు పరీక్షలు, రోజువారీ షెడ్యూల్‌ను ప్రకటించని విద్యా శాఖ

## 11,062 పోస్టులతో ఫిబ్రవరి 29న డీఎస్సీ నోటిఫికేషన్ జారీ

**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంబంధించి జారీ చేసిన డీఎస్సీ–2024కి దరఖాస్తు చేసుకోవడానికి నేడు(జూన్ 20 గురువారం) తుది గడువు. డీఎస్సీ–2024కి సంబంధించిన పరీక్ష ఫీజు చెల్లించడానికి మంగళవారం(జూన్ 19)తో గడువు ముగిసింది. ఇప్పటి వరకు సుమారు 2.55 లక్షల దరఖా స్తులు వచ్చినట్లు తెలుస్తోంది. డీఎస్సీ పరీక్షలను జులై 17 నుంచి 31 వరకు నిర్వహించనున్నట్లు ఇప్పటికే పాఠశాల విద్య శాఖ ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఇప్పటి వరకు రోజు వారీ షెడ్యూల్‌ను మాత్రం అధికారులు విడుదల చేయలేదు. పరీక్షలకి నెల రోజుల సమయం కూడా లేదు. పరీక్షల రోజు వారీ షెడ్యూల్ కోసం నిరుద్యోగ అభ్యర్థులు ఎదురు చూస్తున్నారు. డీఎస్సీ నోటిఫికేషన్‌ను ఫిబ్రవరిలో జారీ చేయగా.. అనంతరం మార్చిలో డీఎస్పీ పరీక్షలను జులై 17 నుంచి 31 వరకు నిర్వహించనున్నట్టు పాఠశాల విద్య శాఖ అధికారులు ప్రకటించారు. అధికారులు ప్రకటించిన పరీక్షల తేదిలకి నెల రోజుల సమయం కూడా లేదు. ఈ నేపథ్యంలో 15 రోజులపాటు నిర్వహించనున్న పరీక్షలకి సంబంధించి రోజువారీ పరీక్షల షెడ్యూల్‌ను జారీ చేయాలని నిరుద్యోగ అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు. పరీక్షలకి సిద్ధమవ్వడానికి నెల రోజుల సమయం కూడా లేకపోవడంతో అధికారులు ప్రకటించినట్టుగా అసలు జులై 17 నుంచి డీఎస్సీ పరీక్షలు జరుగుతాయా? లేదా? అనే సందేహాన్ని అభ్యర్థులు వ్యక్తం చేస్తున్నారు. జులై 17 నుంచి పరీక్షలను నిర్వహించేటట్టు అయితే వెంటనే పరీక్షల రోజు వారీ షెడ్యూల్‌ను జారీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అలా చేస్తే డీఎస్సీకి సిద్ధమయ్యే నిరుద్యోగులు టెన్షన్ లేకుండా తమ పరీక్షలకి సిద్ధమవుతారని అంటున్నారు. 11,062 పోస్టులకు మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో ఖాళీగా ఉన్న 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసండిస్ట్రిక్ట్‌సెలక్షన్ కమిటీ(డీఎస్సీ) నోటిఫికేషన్ నంబర్ 24/ఆర్‌సీ–1/టీఆర్‌టీ/డీఎస్సీ/2024 ని జారీ చేశారు. పరీక్షను కంప్యూటర్ బేస్డ్ రిక్రూట్‌మెంట్ టెస్ట్(సీబీఆర్‌టీ) విధానంలో నిర్వహించనున్నారు. పరీక్షను పాత 10 ఉమ్మడి జిల్లా కేంద్రాలైన హైదరాబాద్, నల్గొండ, వరంగల్, ఖమ్మం, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, కరీంనగర్‌తోపాటు సంగారెడ్డి కేంద్రాల్లో పరీక్షను నిర్వహించనున్నారు. 11,062 పోస్టుల్లో స్కూల్ అసిస్టెంట్ 2629 పోస్టులు ఉండగా.. 6508 సెకండరీ గ్రేడ్ టీచర్(ఎస్‌జీటీ) పోస్టులు, లాంగ్వేజన పండిట్ పోస్టులు 727, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్(పీఈటీ) 182 పోస్టులు ఉన్నాయి. స్పెషల్ ఎడ్యుకేటర్స్‌కి సంబంధించి స్కూల్ అసిస్టెంట్ పోస్టులు 220 ఉండగా.. ఎస్‌టీజీ పోస్టులు 796 ఉన్నాయి. మొత్తం 11,062 పోస్టులకు నోటిఫికేషన్‌ను జారీ చేశారు.

తెలంగాణ ప్రభుత్వం
పురపాలక సంఘ కార్యాలయము తాండూరు, వికారాబాద్ : జిల్లా
NIT NO.E1/Tenders/09/2024 ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు తేది: 19.06.2024
పనిపేరు: అభివృద్ధి పనులు (99) నెం.లు అంచనా మొత్తం రూ.400.00 లక్షలు, బిడ్ల స్వీకరణకు ప్రారంభ తేది & సమయం : 20.06.2024, ఉదయం 11.00 గంటలకు, బిడ్ల స్వీకరణకు చివరి తేది & సమయం : 04.07.2024 సాయంత్రం 4.00 గంటలకు. తదుపరి వివరాల కోసం అధికారి పేరు చిరునామా, తాండూరు పురపాలక సంఘం, శ్రీ విక్రంసింహా రెడ్డి, కమిషనర్, మొబైల్ నెం. 9849905909, శ్రీఖాజా హుస్సేన్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీయర్, మొబైల్ నెం. 8074300556 మరియు ఇ-ప్రొక్యూర్‌మెంట్ http://tender.telangana.gov.in లో చూడవచ్చును.
సం/-. కమిషనర్, పురపాలక సంఘం తాండూరు.
DIPR.No.838-PP/CL/Advt/1/2024-25 తేది: 19.06.2024

# తల్లీకూతుళ్లను చిదిమేసిన లారీ

## గాయాలతో బయటపడ్డ తండ్రి కొడుకులు

## తాండూర్ కాగ్నా వంతెన సమీపంలో ఘటన

**యాలాల, జూన్ 19, ప్రభాతవార్త:** యాలాల మండల పరిధిలోని కాగ్నా బిడ్జి వద్ద బుధవారం ఘోరరోడ్డు ప్రమాదం జరిగింది. ఎస్సై విఠల్‌రెడ్డి తెలిసిన కథనం ప్రకారం కోట్‌పల్లి మండలం సల్‌బత్తాపూర్ గ్రామానికి చెందిన కోసి నర్సి ములు తన భార్య అనిత (25) కూతురు చిట్టి (1) కుమారునితో కలిసి యాలాల మండల కేంద్రం లోని ఆధార్ కేంద్రానికి వెళ్లారు. సాయంత్రం తిరిగి తన స్వగ్రామానికి బయలు దేరారు. ఈ క్రమంలో మార్గ మధ్యలో కాగ్నా నది బ్రిడ్జి వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న లారీ బైక్‌ను ఢీకొట్టింది. బైక్‌పై ఉన్న తల్లి అనిత , కూతురు చిట్టి కిందపడిపోయ్యారు. అనిత తలకు తీవ్ర గాయాలు కాగా కూతురు చిట్టి తలపై నుంచి లారీ చక్రాలు దూసుకెళ్లడంతో చితికి పోయింది. ప్రమాదానికి కారణమైన లారీ అంతకు ముందే బాలరాజు లక్ష్మి అనే దంపతులు ప్రయాణిస్తున్న బైక్‌ను కూడఢీకొట్టగా వారు స్వప్ప గాయాలతో బయటపడ్డారు. లారీ ఢీకొట్టిన దుర్ఘటనలో నర్సి ములు బోరును విలపించారు. మృతి చెందిన తల్లీకూతుళ్ల మృతదేహాలను పోస్టుమార్ట నిమిత్తం తాండూరు ప్రభుత్త ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసిన దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విఠల్‌రెడ్డి తెలిపారు.

# గచ్చిబౌలిలో బోర్డు తిప్పేసిన సాఫ్ట్‌వేర్ సంస్థ

## 100మంది ఉద్యోగుల నుంచి 40లక్షల వసూళ్లు

**శేరిలింగంపల్లి, జూన్ 19 ప్రభాతవార్త:** మూడు నెలల క్రితం ప్రారంభించిన ఓ సాఫ్ట్‌వేర్‌సంస్థ బిచాణా ఎత్తేయటంతో వందమంది ఉద్యోగులు రోడ్డున పడ్డారు. డిపాజిట్ల పేరుతో వందమంది ఉద్యోగుల నుంచి 40లక్షల రూపాయలను వసూలు చేసిన సంస్థ బోర్డు తిప్పేయటంతో ఉద్యోగులు రాయదుర్గం పోలీసులను ఆశ్రయించారు. ఈ సంఘటనకు సంబందించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఐటీ కారిడార్ పరిధిలోని గచ్చిబౌలి రైల్ వరల్డ్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ సంస్థ గత మూడు నెలల క్రితం రాయదుర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఒక కార్యాలయాన్ని ప్రారంభించింది. ఈ సంస్థకు దేశ వ్యాప్తంగా ఐదు బ్రాంచ్‌లు ఉన్నాయి. దేశంలోని 5 బ్రాంచ్‌లలో ఉద్యోగాలు ఇస్తామంటూ 8వందల మంది వద్ద రైస్ వరల్డ్ సంస్థ సెక్యూరిటీ డిపాజిట్లు కింద భారీగా డబ్బులు వసూలు చేసింది. ఒక్కో ఉద్యోగి వద్ద దాదాపు 40 నుంచి 50 వేల రూపాయలను వసూలు చేసింది. మొత్తం 5బ్రాంచ్‌ల పరిధిలో దాదాపు 5కోట్ల రూపాయల వరకు వసూలు చేశారు. గచ్చిబౌలి కార్యాలయంలో దాదాపు 100మంది నిరుద్యోగుల నుంచి 40లక్షల రూపాయల నగదును సెక్యూరిటీ డిపాజిట్ రూపంలో వసూలు చేశారు. తాజాగా కంపెనీ క్లోజ్ చేశామంటూ ఉద్యోగులకు సంస్థ యాజమాన్యం షాక్ ఇచ్చింది. దీంతో తాము మోసపోయామని గుర్తించిన ఉద్యోగులు తమ డబ్బును తిరిగి తమకు ఇప్పించి, న్యాయం చేయాలనిరాయదుర్గం పోలీసులను ఆశ్రయిం చారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# బస్ స్టేషన్‌లో పుట్టిన చిన్నారికి జీవితకాలం ఉచిత ప్రయాణం


## ప్రకటించిన టీఎస్ఆర్టీసీ యాజమాన్యం

**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త :** కరీంనగర్ బస్ స్టేషన్‌లో పుట్టిన చిన్నారికి తమ బస్సుల్లో జీవితకాలం ఉచితంగా ప్రయాణించేలా బస్ పాస్‌ను అందిస్తున్నట్లు (టీజీఎస్ఆర్టీసీ) యాజమాన్యం ప్రకటించింది. ఆర్టీసీ బస్సులు బస్ స్టేషన్లలో పుట్టిన పిల్లలకు జీవిత కాలపు ఉచిత బస్ పాస్‌ను ఇవ్వాలని గతంలో యాజ మాన్యం తీసుకున్న నిర్ణయం మేరకు ఈ ఆడపిల్లకు బర్త్‌డే గిఫ్ట్‌గా లైఫ్ టైం ఫ్రీ బస్ పాస్‌ను మంజూరు చేస్తున్నట్లు పేర్కొంది. కరీంనగర్ బస్ స్టేషన్‌లో పురిటి నొప్పులతో బాధపడుతున్న గర్భిణికి చీరను అడ్డుకట్టి కాన్పు చేసి మానవత్వం చాటిన తమ సిబ్బందిని టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం హైదరాబాద్ బస్ భవన్‌లో బుధవారం అభినందించింది. సంస్థ ఉన్నతాధికారులతో కలసి టీజీఎస్ఆర్టీసీ ఎండి విసి సజ్జన్నార్ వారిని ఘనంగా సన్మానించారు. ఈనెల 16న కుమారి అనే గర్భిణి



బుధవారం బస్‌భవన్‌లో ఆర్టీసి సిబ్బందిని సన్మానిస్తున్న ఎండి సజ్జన్నార్

తన భర్తతో కలిసి భద్రాచలం వెళుతున్న సమయంలో నొప్పులు రావడంతో ఆర్టీసీ మహిళా సిబ్బంది చీరలను అడ్డుపెట్టి డెలివరి చేయగా ఆడపిల్ల పుట్టింది. సమయస్ఫూర్తితో వ్యవహరించి సకాలంలో కాన్పు చేసిన ఆర్టీసీ సిబ్బంది సైదమ్మ, లావణ్య, స్రవంతి, భవాని, రేణుక, రజనీ కృష్ణ, అంజయ్య సేవలను ఈ సంద ర్భంగా సజ్జన్నార్ ప్రశంసించారు. ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చడంతో పాటు ఆపద సమయంలో తాము ఉన్నామని భరోసా కల్పిస్తుండటం అభినందనీయమన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో సంస్థ సీవోవో డా.రవీందర్, జేడీ అపూర్వ రావు, ఈడీలు మునిశేఖర్, కృష్ణకాంత్, చీఫ్ పర్సనల్ ఆఫీసర్ ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

వార్త

నీవు కావాలనుకున్నది సాధించుకోవాలనుకుంటే నీలో ఉన్న శక్తిని నీవు విశ్వసించాలి.

-రాబర్ట్ ఆంథోనీ

# మాటలతో మత్తును మట్టుపెట్టలేం!

మాదకద్రవ్యాల వ్యసనం జాతి వినాశనానికి దారి తీస్తుందని, దాన్ని సమిష్టిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని ఎంతోకాలంగా ప్రపంచవ్యాప్తంగా దేశాధినేతలు చెబుతూనే ఉన్నారు. మన దేశానికి సంబంధించి కూడా ఈ మత్తును ఉక్కుపాదంతో అణచివేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర పెద్దలు పదేపదే ప్రకటిస్తున్నారు. రాష్ట్రాలకు సంబంధించిన నేతలు కూడా ఈ విషయంలో రాజీలేనిపోరాటం చేస్తున్నామని, ప్రజాస్వామ్యవాదులు కూడా సహకరించాలని విజ్ఞప్తులు చేస్తూనే ఉన్నారు. తెలుగు రాష్ట్రాల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దీనిపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు. ఈ రాక్షసిని రాష్ట్రం నుంచి పారద్రోలేందుకు అవసరమైన సిబ్బందిని, నిధులను, మౌలిక వసతులను పెంచి దాదాపు యుద్ధమే ప్రకటించారు. ఏ పరిస్థితుల్లోనూ డ్రగ్స్ ఉనికి రాష్ట్రంలో ఉండకూడదని అధికారులను హెచ్చరించారు. ఇక ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో నూతనంగా ఏర్పడిన తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి నేతలు కూడా ఈమత్తును కూకటివేళ్లతో పెకిలించేందుకూ సాయశక్తులుగా కృషి చేస్తున్నారు. ప్రత్యేకంగా ఆ రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత మొన్న విశాఖపట్నంలో మాట్లాడుతూ ఏ పరిస్థితుల్లోనైనా గంజాయి ఉనికిని తుడిచిపెట్టివేయా లని అధికారులను ఆదేశించారు. రాబోయే మూడునెలల్లో మత్తుపదార్థాలు రాష్ట్రంలో ఎక్కడా వినియోగంకానీ, సరఫరా కానీ ఉండకూడదని స్పష్టంచేశారు. పొరుగునున్న కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో కూడా ఈ మత్తుపై పోరాటం చేస్తూనే ఉన్నారు. అధికారగణం కూడా శక్తివంచన లేకుండాప్రయత్నం చేస్తున్నది. కోట్లాది రూపాయల విలువైన ఈ మాదకద్రవ్యాలను పట్టుకుంటూనేఉన్నారు. ఎందరినో జైలుకు పంపుతున్నారు. అయినా ఈ మత్తు వ్యాపారం, వినియోగం ఏమాత్రం ఆగడంలేదు. మరోవైపు నేరాలసంఖ్య అదుపులేకుండా పెరిగిపోతున్నది. మాదక ద్రవ్యాలమత్తులో వారు ఏంచేస్తున్నారో వారికే తెలియని పరిస్థితుల్లో చేయరాని, చేయకూడని పనులకు పాల్పడుతూ అవి కప్పిపుచ్చుకోవడానికి హత్యలు చేయడానికి కూడా వెనుకాడడం లేదు. ప్రపంచవ్యాప్తంగా డార్క్ నెట్ ద్వారా జరిగిన మత్తుమందుల కొనుగోళ్లలో ఆసియా ఖండంవాటా పద్నాలుగు శాతానికిపైగా పెరిగిపోయింది. అందులో చైనా తర్వాత భారత్‌దే అగ్రస్థానం. 2004లో భారతదేశంలో కోటిడెబ్బైలక్షల మందికిపైగా వాడకందార్లు ఉండగా ప్రస్తుతం పదికోట్లకుపైగా చేరుకున్నట్లు అనధికార లెక్కలు వెల్లడిస్తున్నాయి. మత్తుమందుల వాడకంలో పంజాబ్ అగ్రస్థానంలో ఉన్నట్లు అనేక సర్వేలు వెల్లడిస్తున్నాయి. ఆ రాష్ట్రంలో యేటా పదివేలకోట్ల రూపాయలకుపైగా మత్తుమందులపై ఖర్చుపెడుతున్నట్లు అంచనా. తెలుగురాష్ట్రాల్లో కూడా పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. నిత్యం ఎక్కడో ఒకచోట పట్టుబడుతూనే ఉన్నాయి. దీనికి తోడు గంజాయి సాగు ఊహించని రీతిలో పెరిగిపోతున్నది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖ ఏజెన్సీలోనూ, ఇటు ఖమ్మం, వరంగల్ తదితర జిల్లాల అటవీ ప్రాంతంలో బాగావిస్తరించినట్లు వార్తలు అందుతున్నాయి. మూడేళ్ల క్రితం ఆంధ్రప్రదేశ్, ఒడిశా సరిహద్దుల్లో నల్గొండ జిల్లా పోలీసులు చేపట్టిన 'ఆపరేషన్ గంజా' తనిఖీల్లో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. అప్పట్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ అధికార ప్రతిపక్షాలమధ్య మాటలయుద్ధానికి దారితీసింది. ఈ అక్రమదారులను ప్రోత్సహిస్తున్నది మీరంటే మీరని పరస్పరఆరోపణలు చేసుకున్నారు. దీంతోపాటు తెలుగురాష్ట్రాలకు విదేశాల నుండి భారీఎత్తు డ్రగ్స్ చేరుకుంటున్నట్లు పట్టుబడుతున్న సంఘటనలు రుజువు చేస్తున్నాయి. గతంలో గుజరాత్ ముంద్రాపోర్టులో ఇరవై ఒక్క వేల కోట్లరూపాయల విలు వైన మూడువేల కిలోల హెరాయిన్ పట్టుబడినప్పుడు విజయవాడ లింకులు వెలుగులోకి వచ్చాయి. మత్తుమందు సరఫరా కోట్ల డాలర్ల వ్యవహారంలో అగ్రభాగం ఉగ్రవాదసంస్థలకే చేరుతుందని దర్యాప్తు సంస్థల సమాచారం. పాకిస్థాన్, అఫ్ఘానిస్థాన్, ఉజ్బికిస్థాన్‌తోపాటు మరికొన్ని ఆఫ్రికాదేశాలు ఇందులో పాల్గొంటున్నట్లు గతంలో పోలీసులకు పట్టుబడిన కేసుల్లో బయటపడింది. కాశ్మీర్ ఉగ్రవాదులకు పంజాబ్‌లోని మత్తు మందు సరఫరాదారులకు సంబంధాలున్నట్లు కూడా వెలుగు చూసింది. అయితే పట్టుబడుతున్నది పదోవంతు కూడా లేదని చెప్పొచ్చు. అన్నింటికంటే ప్రధానంగా అత్యం త లాభదాయకం కావడంవల్ల ప్రపంచవ్యాప్తంగా పెద్ద పెద్ద నేర ముఠాలు ఈమాదకద్రవ్యాల ఉత్పత్తి రవాణాను వ్యాపారంగా మలుచుకుంటున్నాయి. మత్తుముఠాలు సొంతంగా ఒక్క పెద్ద నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకున్నాయి. మారుమూల ప్రాంతాలకు సైతం రవాణా చేయగలిగిన రకరకాలమార్గాలను ఏర్పర్చుకుంటున్నారు. ఇప్పుడు అటు ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంతోపాటు ఇటు తెలంగాణలో హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో పరిస్థితి ఆందోళన కలిగిస్తున్నది. పట్టుబడిన కేసుల్లోకూడా పటిష్టంగా వ్యవహరించకపోవడం వల్లనో, లేక చట్టంలో ఉన్న లొసుగులు ఏమోకానీ అధికశాతం కేసులు న్యాయస్థానాల్లో వీగిపోతున్నాయి. అందుకే జైలునుంచి బయటకు వచ్చిన వారు మళ్లీ అదే వ్యాపారంలో కొనసా గుతున్నారు. ఏది ఏమైనా మానవ జీవనంతో ఆటలాడు కుంటున్న ఈ మాదక ద్రవ్యాలను నిరోధించే విషయంలో మాటలకే పరిమితం కాకూడదు. అలాగే ఏదో ఒకరాష్ట్రం చర్యలు తీసుకుంటే ఆగే అవకాశాలు లేవు. అటు కేంద్రం, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడి కార్యాచరణ రూపొందించి అమలు చేయగలిగితే కొంతమేరకైనా నియంత్రించవచ్చు. అంతేకాదు ఈ విషయంలో బాధ్యతంతా పాలకులపై వదిలిపెట్టకుండా స్వచ్ఛంద సంస్థలు, ప్రజాస్వామ్య వాదులు అందరూ కలిసికట్టుగా పోరాటం చేయాల్సిన తరుణమిది.

# జీవిస్తూ మరణిస్తున్నవారే శరణార్థులు!

***అన్ని దేశాలు, ఐక్యరాజ్యసమితి ఆలోచనలు చేసి పరిస్థితి అదుపులోకి తేవాలి. స్వచ్ఛంద సంస్థలు మరింత సేవలు అందివ్వాలి. మీడియా వీరి సమస్యలను వెలుగులోకి తేవాలి. మత సామరస్యంతో అన్ని దేశాలు మెలగాలి. నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలి. శాంతిచర్చల ద్వారానే సమస్యలు పరిష్కారం చేసుకోవాలి. రక్షణకోసం ఒక దేశపుపౌరులు, తప్పని పరిస్థితుల్లో ఇంకో దేశాల్లోకి వలసవెళ్లడం, వారి ప్రాథమిక హక్కుగా భావించాలి అని అంతర్జాతీయ న్యాయస్థానం పేర్కొంది. ఆ రకంగావచ్చిన శరణార్థులను మానవతాదృక్పథంతో ఆదరించాలి. రక్షణ చర్యలు చేపట్టాలి. ఈ 2024 సంవత్సరంలో 'రైజ అవేర్నెస్' థీమ్‌తో జరుపుతున్నారు. కనీస హక్కులు కల్పించి, సాటి మానవులుగా ఆదరించుటయే మన జీవిత పరమార్థం.***



ఐ.ప్రసాదరావు

గత రెండు సంవత్సరాలుగా రష్యా, ఉక్రెయిన్ యుద్ధంవలన గత పదినెలలుగా పాలస్తీనా, గాజా ప్రాంతాల్లో ఇజ్రాయెల్ చేస్తున్న దమనకాండతో అనేకమంది మరణించడం తోపాటు, లక్షల సంఖ్యలో పెద్దలు, బాలలు శరణార్థులుగా మారుతూ ప్రపంచంలోనే అతిపెద్ద సమస్యగా ఉంటుంది. ఇరుగుపొరుగు దేశాలకు పెనుభారంగా ఉంటుంది. అనేక అంతరాలకు, వివక్షతలకు, అనేక రాజకీయ ఆర్థిక సామాజిక సమస్యలకు కారణం అవుతున్న శరణార్థుల గురించి ప్రపంచ శరణార్థుల దినోత్సవం సందర్భంగా మరి కొన్ని విషయాలు తెలుసుకోవడం సముచితంగా ఉంటుంది. ఈ సమస్య పరిష్కారానికి అన్ని దేశాలు ఉమ్మడి కృషి చేయాలి. ప్రస్తుతం 110 మిలియన్ల శరణార్థులుగా ఉన్నట్లు సమాచారం. ఆపదలో ఉన్నశత్రువుకి కూడా ఆశ్రయం ఇవ్వాలనేది పెద్దలమాట. అనగా 'అతిథి దేవోభవ' అనే ఆర్యోక్తిని మానవత్వం ఉన్న మనం అందరం పాటించే సామాజిక న్యాయసూత్రం. అయితే రెండవ ప్రపంచ యుద్ధానంతరం ప్రపంచవ్యాప్తంగా ముందుకువచ్చి, నేటికీ మనదేశంతోపాటు అనేక దేశాలు ఎదుర్కొంటున్న సామాజిక సంకటం 'శరణార్థుల సమస్య'. వీరి సమస్యల పరిష్కారం కోసం ఐక్యరాజ్య సమితి 1950 డిసెంబర్ 14వ తేదీన 'శరణార్థుల ఉన్నత స్థాయి కమిషన్' (యన్.హెచ్.సి.ఆర్) ఏర్పాటు చేసి పెద్ద దిక్కుగా నిలబడి, రక్షణగా ఉంటూ వారి బాగోగులు చూస్తున్నది. కరవు పరిస్థితులు తదితర కారణాల వల్ల పొట్టకూటి కోసం పొట్టచేతపట్టుకుని పక్కదేశాలకు, ఇతర ప్రాంతాలకు పోయే ప్రజలు శరణార్థులు. తమ ఆస్తులేకాదు, అస్తిత్వాన్ని కోల్పోయే బతుకులు వీరివి. మహిళలు, చిన్నారులు అధికంగా ఉంటూ, వీరు పడుతున్న బాధలు, హింసలు చూసి మనసు తర్కుపోతుంది. 1960 దశకంలో ఆఫ్రికా దేశాల వలస విముక్తి కారణంగా పెద్దఎత్తున ఈ సమస్య ముందుకు వచ్చింది. 2001 నాటికి శరణార్థుల సంఖ్య పన్నెండు (12) మిలియన్లకు చేరిన క్రమంలో ఐక్యరాజ్యసమితి సమావేశమై వీరి సమస్యలు పరిష్కారం కోసం ప్రతీ సంవత్సరం జూన్ 20వ తేదీన ప్రపంచ శరణార్థుల దినోత్సవం జరపాలని నిర్ణయించారు. 1951నుంచి డెన్మార్క్ దేశం ఈ సమస్య పట్ల చొరవ, సహకారం అందిస్తే నేటికీ 146 దేశాలు భాగస్వామ్యం అయ్యాయి. ఐక్యరాజ్యసమితి 2011 వరకూ ఈ సమస్యను ఆయా దేశాల వ్యక్తిగత సమస్యగా చూసింది. అయితే అంతవరకూ ఆశ్రయం ఇస్తున్న దేశాలకు సహాయ సహకారాలు అందిస్తూ ఉండేది. రెడ్‌క్రాస్, రెడ్‌క్రిసెంట్, ఇతర స్వచ్ఛంద సంస్థలు సహకారం అందించినివి. అయితే 2011 'సిరియా' యుద్ధబాధితులతో ఈ సమస్య రెండింతలై ప్రపంచ దేశాలు అన్ని ఆలోచన చేయవలసి వచ్చింది. శరణార్థులకు గుర్తింపు, ప్రయాణపత్రాలు అందించుట, భద్రత, ఉపాధి కల్పించడం, వారి పిల్లలకు చదువు తదితర సౌకర్యాలు కల్పించాలని 1967లో రాసుకున్న 'ప్రోటోకాల్' అమలు చేయాలని నిర్ణయించారు. 2016 సెప్టెంబర్‌లో న్యూయార్క్‌లో సమావేశంలో శరణార్థుల మానవ హక్కులు కాపాడాలని చిన్నారులకు చదువు అందించుట, లింగ, లైంగికపరమైన దాడులు నివారించాలని, ఆశ్రయం కల్పించే దేశాలకు సహాయసహకారాలు అందించాలని నిర్ణయించారు. 'జెన్ ఫోబియా' జాతి వర్ణ వివక్షతో ఎవరినీ తిరస్కరించకుండా, పునరావాసం కల్పించాలి. 2018 నుంచి మరింత స్పష్టమైన అవగాహనతో ముందుకు సాగుతున్నారు. అఫ్ఘానిస్థాన్, ఇరాక్, సోమాలియా, సూడాన్, కాంగో దేశాల నుంచి ఎక్కువగా శరణార్థులు ఇతరదేశాలకు వలస వెళుతున్నారు. ప్రస్తుతం పాలస్తీనా, గాజా, ఉక్రెయిన్ దేశాల నుంచి భారీఎత్తున



శరణార్థులుగా మారుతున్నారు. 'సిరియా' ప్రపంచశరణార్థుల ఉత్పత్తి కేంద్రంగా మారింది. కఠిన దారిద్ర్యమే అసలు కారణంగా ఆసియా, ఆఫ్రికాదేశాల నుండి వలసలు పెరుగుతున్నాయి. అదే సమయంలో టర్కీ, బంగ్లాదేశ్, ఉగాండా ఎక్కువ మందికి ఆశ్రయం ఇస్తున్నారు. దక్షిణ ఆసియాలో లక్షల మంది శరణార్థులకు ఆశ్రయం ఇచ్చేదేశంగా భారత్ నిలబడింది. దేశ విభజన సమయంలో, బంగ్లాదేశ్ విముక్తి యుద్ధ సమయంలో శ్రీలంక ఎల్‌టిటిఈ ఈ యుద్ధం సమయంలో భారత్‌ఎంతో మందికి ఆశ్రయం ఇచ్చింది. గొప్పగా చెప్పుకునే అమెరికా, జర్మనీ, ఇటలీ తక్కువగా ఆశ్రయం కల్పిస్తున్నారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 68.5కోట్ల మంది శరణార్థులుగా ఉన్నారని, వీరిలో అధికంగా మహిళలు, పిల్లలు కాగా, 18 సంవత్సరాలలోపు వారు 22.5 కోట్ల మంది ఉన్నారు. ప్రతీ రెండు సెకండ్లకు ఒక శరణార్థిగా, ప్రతీరోజూ 44,500 శరణార్థులుగా మారుతున్నారు అని నివేదికలు చెబుతున్నాయి. 1991లో సోమాలియాలో అంతర్యుద్ధం కారణంగా 10 లక్షల మంది శరణార్థులుగా మారి కెన్యా, ఇథియోపియా దేశాలకు, 2011లో సిరియా నుండి 56 లక్షల మంది శరణార్థులుగా మారి టర్కీ, లెబనాన్, జోర్డాన్, జర్మనీ దేశాలకు, అఫ్ఘానిస్థాన్‌లో తరచూ యుద్ధం, తాలిబన్ల వలన సుమారు 26 లక్షల మంది శరణార్థులుగా మారి, పాకిస్థాన్, ఇరాన్‌కు, దుర్భిక్ష కారణాలచే దక్షిణ సూడాన్ నుంచి 14 లక్షల మంది శరణార్థులు, ఉగాండా, ఇథియోపియా దేశాలకు వలస వెళ్లినట్లు గణాంకాలు చెబుతున్నాయి. 2017లో మయన్మార్ నుంచి 12 లక్షల రోహింగ్యాలు బంగ్లాదేశ్‌కు, మరోమూడు లక్షల మంది ఇతర ప్రాంతాలకు, భారతదేశంలోకి నలభైవేల మంది శరణార్థులుగా తరలివెళ్లారు. యుద్ధోన్మాదం, జాతి, మత, కుల ప్రాంతీయ తత్వాలు, పాలకులు పరిపాలన, అణచివేతలు ప్రధాన కారణాలుగా శతాబ్దాల తరబడి ఈ వలసలు కాందిశీకులు, శరణార్థుల పంథా కొనసాగుతున్నది. ప్రాచీన రోమన్ కవి 'ఓవిడ్' ఆగస్టన్ పాలనలో ప్రసిద్ధి ఫ్రెంచ్ కవి, రచయిత తత్వవేత్త 'వోల్టేయర్' ప్రఖ్యాత శాస్త్రవేత్త ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ కూడా జర్మనీ దేశంవదిలి అమెరికాలో స్థిరపడ్డారు. ఆనాటి పాలకుల చేతిలో చర్యలు వలన విదేశాలకు, ఇతర ప్రాంతాలకు వెళ్లవలసి వచ్చింది. 2015 సెప్టెంబర్‌లో టర్కీ సముద్ర ఒడ్డున శవంగా తేలిన 'అలన్‌కుర్దీ' మూడేళ్ల బాలుడు ఉందంతం చూసి ప్రపంచం చలించిపోయింది. ప్రపంచ శరణార్థులలో 62శాతం పిల్లలే. మహిళల శరణార్థ శిబిరాల్లో ఆహారం కోసం తమ శీలాన్ని తాకట్టుపెట్టే దుస్థితిలో ఉన్నారని ముఖ్యంగా సిరియా శిబిరాల్లో అధికారులను తాత్కాలిక వివాహం చేసుకుని, 'సెక్సువల్ సర్వీసు'అందిస్తూ బతుకుతున్నారు అని 'వాయిస్ ఫ్రం సిరియా' తెలియచేస్తుంది. సొంత ఇల్లు, దేశం వదిలి ప్రతీ నిమిషానికి సగటున 20 మంది వలసబాటపడుతున్నారు అంటే ఆదేశ పరిస్థితులు ఎంత దారుణంగా ఉన్నాయో గ్రహించాలి. పది లక్షల మందికి ఏ దేశ పౌరసత్వం లేదు. మనదేశంలో తమిళనాడులో కడలూరు సమీపంలో ఉన్న సుమారు ముప్పైవేల శ్రీలంక తమిళులకు ఏరకమైన పౌరసత్వం లేకపోవుట గమనార్హం. అలాగే అసోంలో పౌరసత్వం సమస్యలున్నాయి. యన్.ఆర్.సి, సి.ఎ.ఎ అమలు జరిగితే ఇంకా ఎంత మందికి పౌరసత్వం సమస్యలు వస్తాయో వేచి చూడాలి. అందుచేతనే ఇటీవల మనదేశం శరణార్థుల విషయంలో కఠిన వైఖరి అవలంబిస్తుంది. శరణార్థుల మూలంగా ఆయా ప్రాంతాల్లో స్థానిక సమస్యలు ఉత్పన్నమై, జాతి, మతఘర్షణలకు దారితీస్తున్నాయి. వీరికి విద్య, వైద్య, ఉపాధి ఏకరకమైన సేవలు అందుటలేదు. సీరియస్‌గా అన్ని దేశాలు, ఐక్యరాజ్యసమితి ఆలోచనలు చేసి పరిస్థితి అదుపులోకి తేవాలి. స్వచ్ఛంద సంస్థలు మరింత సేవలు అందివ్వాలి. మీడియా వీరి సమస్యలను వెలుగులోకి తేవాలి. మత సామరస్యంతో అన్ని దేశాలు మెలగాలి. నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలి. శాంతి చర్చల ద్వారానే సమస్యలు పరిష్కారం చేసుకోవాలి. రక్షణ కోసం ఒక దేశపు పౌరులు, తప్పని పరిస్థితుల్లో ఇంకో దేశాల్లోకి వలసవెళ్లడం, వారి ప్రాథమిక హక్కుగా భావించాలి అని అంతర్జాతీయ న్యాయస్థానం పేర్కొంది. ఆ రకంగావచ్చిన శరణార్థులను మానవతాదృక్పథంతో ఆదరించాలి. రక్షణ చర్యలు చేపట్టాలి. ఈ 2024 సంవత్సరంలో 'రైజ అవేర్నెస్' థీమ్‌తో జరుపుతున్నారు. కనీస హక్కులు కల్పించి, సాటి మానవులుగా ఆదరించుటయే మన జీవిత పరమార్థం. ●

చెడును సహించి ఊరుకుంటే అది మొత్తం వ్యవస్థనే విషపూరితం చేస్తుంది.



నెహ్రూ

జీవితం అంటే ఒక సమస్య నుంచి మరొక సమస్యకు ప్రయాణం మాత్రమే. ఏ సమస్యలూ లేని జీవితం ఉండదు.



జార్జిమూల్

# పిల్లలు పనుల్లోకాదు.. బడుల్లో ఉండాలి

ఎక్కులూరి నాగార్జున్ రెడ్డి

సాంకేతికపరంగా ప్రపంచం ఎంత అభివృద్ధి చెందుతున్నా బాలకార్మిక వ్యవస్థ మాత్రం సమాజాన్ని వదిలిపోవడం లేదు. పేదరికం, నిరక్షరాస్యత, అక్రమ రవాణా తదితరాల వల్ల ఎంతో మంది పిల్లలు బాలకార్మికులుగా మగ్గిపోతున్నారు. వారు తీవ్రమైన దోపిడీకి, దౌర్జన్యాలకు గురవుతున్నారు. ఐక్యరాజ్యసమితి బాలల నిధి లెక్కల ప్రకారం 2020 నాటికి ప్రపంచవ్యాప్తంగా సుమారు 16 కోట్ల మంది బాలకార్మికులు ఉన్నారు. కొవిడ్ మూలంగా వారి సంఖ్య మరో 90 లక్షల దాకా ఎగబాకింది. వారిలో సగం మంది ఆరోగ్యానికి హాని కలిగించే ప్రమాదకరమైన పనుల్లో కొనసాగుతున్నారు. బాలకార్మిక వ్యవస్థవల్ల విద్య, ఆరోగ్యం వంటి ప్రాథమిక హక్కులు మంటగలుస్తున్నాయి. బాలకార్మికులు లైంగిక, ఆర్థిక దోపిడులకు గురవుతున్నారు. వలస, శరణార్థి బాలల విషయంలో తీవ్రమైన మానవ హక్కుల ఉల్లంఘనలు చోటుచేసుకుంటున్నాయి. పిల్లల జీవితాలను, గౌరవాన్ని సర్వనాశనం చేసే సామాజిక రుగ్మతగా బాలకార్మిక సమస్య పరిణమించడం ప్రపంచ దేశాలను కలవరపరుస్తోంది. 2011 లెక్కల ప్రకారం దేశీయంగా దాదాపు కోటి మంది బాలకార్మికులు ఉన్నట్లు తేలింది. అయితే వాస్తవానికి వారిసంఖ్య మరింత అధికంగా ఉంటుందని స్వచ్ఛంద సంస్థలు చెబుతున్నాయి. దేశీయంగా బాలకార్మికుల్లో అత్యధికులు ఏదో ఒకరూపంలో భౌతికంగా వేధింపులకు గురవుతున్నారు. తల్లిదండ్రులు అనాథలు కావడం, కుటుంబ పేదరికం, నిరక్షరాస్యత, తదితర కారణాల వల్ల బాలలు కార్మికులుగా మారుతున్నారు. కర్మాగారాల్లో, హోటళ్లలో, రైల్వే, బస్‌స్టేషన్లలో వీధులలో, బాలకార్మికులు కనిపిస్తున్నారు. చాలీచాలని వేతనాలతో పనులుచేస్తూ బతుకు బండిని లాగుతున్నారు. పట్టణాలు, నగరాలలో బాలకార్మికులు రోడ్ల వెంబడి వెళ్లే పాదచారులు వాహనాలపై వెళ్లేవారి దగ్గర డబ్బుల కోసం చూస్తున్నారు. కొంతమంది చెడువ్యసనాలకు బానిసలై దొంగతనాలు చేయడం, హత్యలు చేయడం లాంటివి చేస్తున్నారు. దేవాలయాలు, మసీదులు, చర్చిల ముందు కూడా బాలకార్మికులు భిక్షాటన చేస్తున్నారు. బాలకార్మికుల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నిచర్యలు చేపడుతున్నాఫలితాలుశూన్యం అని చెప్పవచ్చు. సరైన సమయానికి తిండి దొరకక పస్తులుంటూ రోగాల పాలవుతున్నారు బాలకార్మికులు. కొంతమంది తల్లిదండ్రులు అధికసంఖ్యలో పిల్లలను కని వారిని బాలకార్మికులుగా మార్చుతున్నారు. వీధుల్లో తిరుగుతూ వాడిపారేసిన వాటర్ బాటిళ్లు, చిత్తుకాగితాలు, కవర్లు ఏరుకుంటూ జీవితం గడుపుతున్నారు. దొంగతనాలు, నేరాలసంఖ్యను చూస్తే బాలకార్మికులు కూడా దోషులుగా ఉన్నట్టు పోలీసుల రికార్డులు తేటతెల్లం చేస్తున్నాయి. ఇలాంటి వారినందరినీ గుర్తించి వారు బడిబాట పట్టేలా ప్రభుత్వాలు పకడ్బందీ చర్యలు తీసుకోవాలి. మానవ అక్రమ రవాణా ముఠాలపై ఉక్కుపాదంమోపాలి. పేద, మధ్య తరగతి వారి ఆర్థిక పరిస్థితులు మెరుగుపడితేనే బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడం సాధ్యమవుతుంది. ఇందుకోసం సమాజంలోని ప్రతి ఒక్కరం తమవంతు ప్రయత్నం చేయాలి. ●

# ప్రజావాక్కు



### ఇవియంలపై నిందలా?

**ఎన్నికలలో** గెలుపోటములు సహజం. ప్రజాతీర్పు అంతిమం. ఇటీవల పార్లమెంటులో ఎన్నికలో ఓడిన కాంగ్రెస్ పార్టీ ఇంకా ఓటమిని జీర్ణించుకోలేకపోతుంది. తమ ఓటమికి కారణం ఇవియంలని నింద వేస్తుంది. టాంపరింగ్ జరగడం వల్ల తమ పార్టీ ఓడినట్లు ఆ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ పదేపదే అనడం హాస్యాస్పదం. ఇలా ఓడిన పార్టీలన్నీ ఓటమికి ఇవియంలని సాకుగా చూపించడం సమంజసంకాదు. బ్యాలెట్ పేపర్ విధానంలో రిగ్గింగ్ అవకాశాలు ఎక్కువశాతం ఉంటాయి. అందుకే భారత ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా ఇవిఎంలను తయారు చేయించి ప్రజలకు అవగాహనకల్పించింది. దేశంలో అత్యంత నైపుణ్యం కలిగిన కంపెనీల నాణ్యతా ప్రమాణాలతో తయారు చేయబడింది. కావున ఇకనైనాఇలాంటి తప్పుడు ఆరోపణలు మానుకోవాలి. ప్రజల నిర్ణయాన్ని శిరసావహించాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

### తప్పటడుగులు..

**తమకు** ఎదురేలేదని తమపై పోటీ చేసి గెలిచే సత్తా ప్రతిపక్షాలకు లేదని లోక్‌సభ ఎన్నికల్లో 370 స్థానాల్లో సొంతంగా గెలిచి తమ పార్టీ అధికారంలోకి వస్తుందని ఎన్నికల సభల్లో గొప్పగా చెప్పుకున్నా బిజెపి నాయకులు. అయితే బిజెపి 370కాదుకనీసం 300స్థానాలనైనా గెలుచుకోలేకపోయింది. బొటాబొటి మెజార్టీనైనా సాధించలేక ప్రభుత్వ ఏర్పాటుకు మిత్రపక్షాలపై ఆధారపడవలసిన పరిస్థితి ఏర్పడింది. ప్రతిపక్ష పార్టీలను తక్కువ అంచనా వేశారు. తమ పదేళ్ల పాలనలో ఎన్నో తప్పటడుగులు వేశారు. అందుకే ప్రజలు వారికి లోక్‌సభ సీట్లలో కోత విధించారు.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

### సరిపడా ఆర్టీసీ బస్సులు నడపాలి

**తెలంగాణ** రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు వివిధ పనుల మీద స్కూళ్లకు, కాలేజీలకు పిల్లలు సరైన సమయానికి బస్సులురాక అనేకఇబ్బందులు పడుతున్నారు. వారు చేరాల్సిన సమయానికి చేరడం లేదు. సిటీలో కూడా అదే పరిస్థితినెలకొంది. మహిళలకు ఉచిత ప్రయాణం పెట్టిన నాటి నుండి ఆర్టీసీ పరిమితంగా బస్సులు నడుపుతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజావసరాలను దృష్టిలో పెట్టుకుని బస్సులు నడపాలి.

-మిద్దె సురేష్, నాగర్ కర్నూల్‌జిల్లా

### సెబీ విచారణ!

**లోక్‌సభ** ఎన్నికల ఎగ్జిట్ పోల్స్ వెలువడిన అనంతరం స్టాక్ మార్కెట్‌పైకెగసి, వాస్తవ ఫలితాలొచ్చాక అమాంతం పడిపోవడంతో భారతీయ మదుపరులు దాదాపు 21 లక్షల కోట్ల రూపాయలు కోల్పోవడం మరో భారీ స్టాక్ కుంభకోణంగా ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఈ మొత్తం వ్యవహారంలో చిన్నపాటి మదుపరులు, మధ్యతరతగతి ప్రజానీకం గణనీయంగా తమ పొదుపు సొమ్మును పోగొట్టుకొని వీధినపడ్డారు. కాబట్టి ఈ మొత్తం వ్యవహారంపై సంయుక్త పార్లమెంటరీ కమిటీతో దర్యాప్తు జరిపించాలన్న విపక్షాల డిమాండ్ సమర్థనీయమే. ఎగ్జిట్‌పోల్స్‌కు ఒకరోజు ముందు పెట్టుబడులుపెట్టి, ఐదు కోట్ల మంది భారత రిటైల్ ఇన్వెస్టర్లను పణంగా పెట్టి పెద్ద మొత్తంలో లాభాలు ఆర్జించిన విదేశీ ఇన్వెస్టర్లకు మధ్యగల సంబంధం ఏమిటన్నది సదరుదర్యాప్తులో తేలాల్సి ఉంది. అక్రమ పద్ధతిలో స్టాక్ మార్కెట్లను ప్రభావితం చేసేలా వచ్చిన ఎగ్జిట్ పోల్స్‌పై మార్కెట్ రెగ్యులేటర్ సెబీతో విచారణ జరిపించాలి.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### ఖాళీలను భర్తీ చేయాలి

**ఆదర్శపాఠశాలలో** ఖాళీలు త్వరగా నింపి అధ్యాపకుల సమస్య రాకుండా చూడాలి. కేజీటూ పిజి ఉచితవిద్య ఉద్యమం పురుడుపోసుకున్న నేలమీద ఖాళీలు లేకుండా చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉన్నది. విద్యాకమిషన్ ఏర్పాటు అనే హామీని త్వరిత గతిన పూర్తి చేయాలి. కొఠారి కమిషన్ చెప్పినట్టు ఈ యేడు బడ్జెట్‌లో ఆరు శాతం నిధులు కేటాయింపు జరిపి చిత్తశుద్ధినిచాటుకోవాలి. ఇటీవల గురుకుల పాఠశాలలు పెద్దఎత్తున మంచి ఫలితాలు సాధిస్తున్న విషయం గుర్తుపెట్టుకోవాలి. అదే పునాదిగా చేసుకొని ప్రభుత్వ విద్యాసౌకర్యాల గురించి విస్తృతంగా వినూత్నంగా ప్రచారం చేయాలి. అన్నింటిని మించి ప్రభుత్వంతమ ప్రాధాన్య అంశంగా విద్యను గుర్తించాలి.

-భారత అవినాష్, జనగామ

### ప్రజాపాలన చేయాలి

**మనదేశంలో** పార్లమెంట్ ఎలక్షన్లు కొన్నిరాష్ట్రాలలో అసెంబ్లీ ఎలక్షన్లు ముగిశాయి. ప్రభుత్వాలు ఏర్పడినాయి. ప్రభుత్వాలు కేవలం ప్రజాపాలన మీదనే దృష్టి పెట్టాలి. ప్రతిపక్షాలు పాలకపక్షాలకు సహకరించాలి. కేవలం విమర్శలు, ప్రతి విమర్శలకే కాలం వృధా చేయకుండా ప్రజాపాలన మీదే దృష్టి పెట్టాలి. లేకపోతే అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి విలువ లేకుండాపోతుంది.


-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేట జిల్లా

# పరిణతితో కొలువుతీరిన కూటమి నేతలు



అన్నవరపు బ్రహ్మయ్య

నూతన ప్రభుత్వం, మంత్రుల శాఖల ఏర్పాటు సందర్భంగా మూడు పార్టీల కూటమికి చెందిన నేతలు ఎవరికివారే ఎంతో పరిణితితో వ్యవహరించారు. గత అనుభవాల రీత్యా సంకీర్ణ ప్రభుత్వాలు కొత్త కాకపోయినా ప్రస్తుతం కొలువు తీరిన కూటమి నేతల తీరు ఎంతో ఉన్నతంగాఉంది. మంత్రి మండలి కూర్పు నుంచి శాఖల కేటాయింపువరకు పార్టీ నేతలందరూ ఎంతో పరిణితితో వ్యవహరించారు. కాపురం చేసేకళ కాళ్లగోళ్ల నాడే తెలుస్తుందన్నట్లుగా ఎన్నికలవేళ పార్టీల మధ్య కుదిరిన సీట్ల ఒప్పందం సమయంలోనే కూటమికి చెందిన నేతల గొప్పతనాన్ని ప్రజలు గుర్తించారు. నిజానికి సీట్లసర్దుబాట్ల సందర్భంగా నేతలు ఎవరికి వారు పట్టుదలకుపోయి ఘర్షణకు దిగివున్నట్లయితే ప్రజలలో ఇంత పెద్దఎత్తున విశ్వాసం లభించి ఉండేదికాదు. కూటమి సభ్యపార్టీల మద్దతు అవసరం లేకుండానే తెలుగు దేశం పార్టీకి ప్రభుత్వం ఏర్పాటు చేయగలిగిన బలం ఉంది. ఇక కూటమి ఏర్పాటు దగ్గర నుంచి సీట్ల సర్దుబాటు వరకు ఎంతో పరిణితితో వ్యవహరించడమే కాకుండా పోటీ చేసిన అన్నిశాసన సభ, లోక్‌సభ స్థానాల్లో నూరుశాతం విజయం సాధించిన ఘనత పవన్ కళ్యాణ్‌ది. దేశీయంగా, అంతర్జాతీయంగా ఎంతో గుర్తింపు తెచ్చుకోవ డమే కాకుండా దేశంలో మూడోసారి అధికారంచేపట్టిన నేత నరేంద్రమోడీది. అయినప్పటికీ ఎవరికి వారు ప్రమాణ స్వీకారసభలోఎంతో ఉన్నతంగా వ్యవహరించారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, తెలుగుదేశంపార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు మధ్య రాజకీయ సఖ్యత లేదనిఎంతో కాలంగా ప్రచారం ఉంది. కానీ ఆ ప్రచారానికి విరుద్ధంగా ప్రమాణ స్వీకార వేదికపై ప్రధానమంత్రి మోడీ, చంద్రబాబు నాయుడులు ఎంతో ప్రేమపూర్వకంగా, అప్యాయతగా పలుకరించుకోవడం, అభినందించుకోవడం సభకు ప్రత్యక్షంగా హాజరైన ప్రజలే కాకుండా టెలివిజన్ల ఎదురుగా కూర్చున్న కోట్లాది మంది ప్రజలు గమనించారు. నేను ముఖ్యమంత్రి అయినా, పవన్ కళ్యాణ్ ఉపముఖ్యమంత్రి అయినా తమకు పదవులు ముఖ్యంకాదు, ప్రజల ఆశలను అమలు పర్చడమే మాకు ప్రధానం అని చంద్రబాబునాయుడు వ్యాఖ్యా నించినట్టుగానే నేతలు వ్యవహరించడమే కాకుండా జనసేన పార్టీ కార్యకర్తలు, పవన్‌కళ్యాణ్ అభిమానులు వ్యవహరించడం గొప్పగా అనిపించింది. ఒక్కమాటలో చెప్పాలంటే ఈ నేతల వ్యక్తిత్వంముందు పదవులు చిన్నబోయాయని చెప్పొచ్చు. సహజంగా మంత్రిపదవుల వివరాలు ప్రకటించిన తర్వాత పదవులు దక్కని సీనియర్ నేతలు అసంతృప్తికి గురవుతుంటారు. ఈఎన్నికలలో తెలుగుదేశం పార్టీలో ఏడు పర్యాయాలు విజయం సాధించిన గోరంట్ల బుచ్చయ్య చౌదరి, నాలుగు పర్యాయాలు విజయం సాధించిన చింత కాయల అయ్యన్నపాత్రుడు వంటి ఎంతో మంది నేతలకు మంత్రి పదవులు



లభించలేదు. అయినా సీనియర్ నేతలెవ్వరూ తమకు పదవులు లభించకపోయినా అసంతృప్తి వెల్లడించలేదు. ప్రమాణస్వీకార కార్యక్రమమే కాదు, 13వతేదీ సాయంత్రం ముఖ్యమంత్రి చంద్రబాబు సచివాలయ ప్రవేశ కార్యక్రమం కూడా గతంలో ఎన్నడూ లేనివిధంగా జరిగింది. సీడ్ యాక్సెస్ రోడ్డు పొడవునా అమరావతి రైతులు, రాజధాని ప్రాంత ప్రజలు ఘనస్వాగతంపలికారు. సహజంగా ప్రభుత్వ ఉద్యోగులు, పాలకులు కలిసి పనిచేయాల్సి ఉన్నావారి మధ్య సన్నని అసంతృప్తిపొర ఉంటుంది. కాని చంద్రబాబు సచివాలయ ప్రవేశంసందర్భంగా సచివాలయ ఉద్యోగులుస్వాగతం పలికిన తీరుచూస్తే వారి మధ్యఉన్న పొర పటాపంచలైనట్టుగా కనిపించింది. సచివాలయంలో ప్రవేశించిన ముఖ్యమంత్రి చంద్రబాబును చూసిన ఉద్యోగులలో ఎంతో కాలంగా నిగూఢమై ఉన్న ఉత్సాహం ఉరకలు వేసింది. పదేపదే స్మశానం అంటూ వేల కోట్ల రూపాయలతో నిర్మించిన భవనాలను గత పాలకులు పాడుపెట్టారు. చంద్రబాబు సచివాలయ ప్రవేశానికి ముందే కంపచెట్లను తొలగించడం, రహదారులను శుభ్రపర్చడం, వెలగని వీధిలైట్లను వెలిగించడంతో రాజధాని ప్రాంతమంతా కళాకాంతులతో సుందరంగా మారింది. గత పాలకులు, సచివాలయం ప్రాంతంలో నేటి పరిస్థితులను చూస్తే సిగ్గుతో తలవంచుకోవాల్సిందే. ముందుగా చెప్పినట్టుగా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి హోదాలో తొలి సంతకం యువతకు మేలు చేసేవిధంగా మెగాడిఎస్సీ, రెండో సంతకం ల్యాండ్ టైటిలింగ్ చట్టం వెనక్కి తీసుకోవడం, మూడో సంతకం సామాజికపెన్షన్లను నాలుగువేల రూపాయలకు పెంచడం, నాలుగో సంతకం అన్న క్యాంటీన్ల పునఃప్రారంభానికి అనుమతించడం, అయిదో సంతకం స్కిల్ సెన్సెస్ సేకరణకు సంబంధించిన ఉత్తర్వులపై చేశారు. ప్రధానంగా పెన్షన్ నాలుగువేల రూపాయలకు పెంపు, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ ఉత్తర్వులు విడుదల కావడం పట్ల పేద ప్రజలలో ఆనందం కలిగింది. గతానికి వస్తే 1982, మార్చి నెలలో విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారక రామారావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించింది. ఆనాడు లారీ ట్రాన్స్‌పోర్టు రంగానికి విజయవాడ కేంద్రంగా ఉండేది. విజయవాడ కృష్ణలంక ప్రాంతంలో కాపు సామాజిక వర్గం ఎక్కువగా ఉండటమే కాకుండా ఇంచుమించు ప్రతికుటుంబానికి ఒకటో, రెండో లారీలుండేవి. ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ ఏర్పాటు ప్రకటించిన సమయంలో కమ్మ, కాపుఅనే భేదంలేకుండా వారందరూ తమ లారీలపై తెలుగు దేశం జెండా కట్టుకొని ఊరూర తిరిగారు. ఇదే పరిస్థితి ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అంతటా కనిపించింది. కానీ కాలక్రమంలో విజయవాడ నగరంలో ఇరువురు నేతలమధ్య జరిగిన ఆధిపత్య పోరులో రెండు సామాజికవర్గాల మధ్య అగాధం ఏర్పడింది. దానిని ఇరుసామాజిక వర్గాల ప్రజలు ఆమోదించారు. ఆ కారణంగానే పోలింగ్‌లో ఎటువంటి పొరపొచ్చులకు తావులేకుండా నూటికి నూరుశాతం కూటమి అభ్యర్థులకు ఓటువేయడంతో సునామీలాంటి విజయం లభించింది. ఎన్నికల అనంతరం జరిగిన కూటమి లెజిస్లేచర్ పార్టీ నాయకునిగా చంద్రబాబును ఎన్నుకొన్న సమయంలో ఆ తర్వాత పదవిప్రమాణ స్వీకారోత్సవంలో చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌లు ఒకరిపట్లమరొకరు చూపించుకొన్న గౌరవ మర్యాదలు, అప్యాయతలను ఇరుసామాజికవర్గ ప్రజలు గమనించారు. ప్రధానంగా తెలుగుదేశంపార్టీకి జాతీయ ప్రధాన కార్యదర్శిగా నారా లోకేష్ ప్రమాణస్వీకార ఉత్సహ సభలోనే పవన్‌కళ్యాణ్‌కు పాదాభివందనం చేయడం ఇరువురి మధ్య ఉన్న బంధాన్ని ప్రజలు ప్రత్యక్షంగా చూశారు. కులాలకు అతీతంగా ప్రజలందరికీ మేలు జరిగే విధంగా రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించాలని ప్రజలు మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు. ●

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# ఢిల్లీలో భారీగా వడగాడ్పులు

## మండుటెండలకు 15 మంది బలి

### బీహార్, యుపి, రాజస్థాన్‌లోను అధిక ఉష్ణోగ్రతలు



**న్యూఢిల్లీ, జూన్ 19:** ఉత్తర భారతదేశంలో భానుడు నిప్పులు కురిపిస్తున్నాడు. దేశ రాజధాని ఢిల్లీ సహా ఉత్తరప్రదేశ్, హర్యానా, పంజాబ్, ఉత్తరాఖండ్, జమ్మూకశ్మీర్, ఝార్ఖండ్, బీహార్ రాష్ట్రాల్లో వాతావరణం నిప్పుల కుంపటిలా మారింది. 51 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదు అవుతుండడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. పలు రాష్ట్రాల్లో రోజుకు పదుల సంఖ్యలో ప్రాణాలు పోతున్నాయి. దీంతో ఆయా రాష్ట్రాలకు భారత వాతావరణ విభాగం ఇప్పటికే రెడ్ అలర్ట్ ప్రకటించింది. ఢిల్లీలో గరిష్టంగా 51 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. జూన్ నెల సగటుతో పోలిస్తే ఇది 6 డిగ్రీల అధికం. దీంతో ఎండ వేడిమి, వేడిగాలుల ధాటికి ప్రజలు పిట్టల్లా రాలిపోతున్నారు. ఢిల్లీ ఎన్సీఆర్ పరిధిలో గడిచిన 72 గంటల్లో వడదెబ్బతో 15 మంది మృతి చెందారు. వీరిలో ఢిల్లీ ఆర్ఎంఎల్, సఫ్దర్‌జంగ్, ఎల్ఎన్‌జెపి ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ అయిదుగురు మృత్యువాత పడ్డారు. నోయిడాలో 10 మంది ప్రాణాలు కోల్పోయారు. ఢిల్లీ ఆర్ఎంఎల్ ఆసుపత్రిలో ఇప్పటికే వడదెబ్బతో 36 మంది చికిత్స పొందుతుండగా వారిలో లైఫ్ సపోర్ట్‌పై 12 మంది రోగులు ఉన్నారు.

ఇలాగే వేడిగాలులుకొనసాగితే పరిస్థితులు మరింత దిగజారే అవకాశం ఉండడంతో ఉత్తరాది రాష్ట్రాల ప్రజలు భయంతో వణికిపోతున్నారు. వడదెబ్బ కారణంగా ఢిల్లీలో మరణాల రేటు 60 నుంచి 70 శాతంగా ఉంది. నెల రోజులుగా ఢిల్లీ వాసులు అధిక ఉష్ణోగ్రతలు ఎండవేడితో అల్లాడిపోతున్నారు. ఢిల్లీలో బుధవారం వరకు వేడిగాలులు వీచే అవకాశముందని, రేపు, ఎల్లుండి కాస్త ఉపశమనం ఉండవచ్చునని వాతావరణ శాఖ వెల్లడించింది. రుతుపవనాలు రావడానికి మరో రెండు వారాల సమయం ఉందని, ఈ నేపథ్యంలో అప్పుడే ఎండల నుంచి ఉపశమనం ఉండకపోవచ్చునని తెలిపింది. ఢిల్లీతో పాటు ఇతర నగరాల్లో ఎండవేడి తట్టుకోలేక ఇబ్బందులు పడుతున్న వారికి ప్రభుత్వం ఆసుపత్రుల్లో ప్రత్యేక యూనిట్లు ఏర్పాటు చేసి మెరుగైన చికిత్స అందించాలని కేంద్ర ఆరోగ్య మంత్రి జెపి నడ్డా అధికారులకు సూచించారు.



# ఢిల్లీలో ముదిరిన నీటి సంక్షోభం

### రెండు రోజుల్లో పరిష్కరించకపోతే ఆమరణ దీక్ష: అతిశి

**న్యూఢిల్లీ, జూన్ 19:** ఢిల్లీలో నెలకొన్న నీటి సంక్షోభాన్ని రెండు రోజుల్లోగా పరిష్కరించకుంటే తాను నిరవధిక దీక్ష చేపడతానంటూ ఆప్ నేత అతిశి ప్రధానికి మోడీకి రాసిన లేఖలో డిమాండ్ చేశారు. ఒకవైపు భానుడి ప్రతాపం .. మరో వైపు నీటి సంక్షోభం ఢిల్లీ ప్రజలను పీడిస్తున్నాయి. నీటి కొరతతో నగరవాసులు నిత్యం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని కేంద్రాన్ని ఢిల్లీ ప్రభుత్వం కోరింది. నగరంలో నెలకొన్న నీటి ఎద్దడికి రెండు రోజుల్లో ముగింపు పలికే చర్యలు తీసుకోవాలని ప్రధానమంత్రి మోడీకి లేఖ రాసింది. తమ నీటి వాటాను హరియాణా ప్రభుత్వం సరైన సమయానికి విడుదల చేయకపోవడంతో ఢిల్లీలో నీటి సంక్షోభం మరింత తీవ్రమవుతోంది. 'వాటా ప్రకారం.. హరియాణా నుంచి ఢిల్లీకి 613 ఎమ్‌జిడి రావాల్సి ఉంది. కానీ, నిన్న 513 ఎమ్‌జిడిలను మాత్రమే విడుదల చేశారు. ఒక ఎమ్‌జిడి నీరు 28,500 మంది అవసరాలకు వినియోగించవచ్చు. అంటూ 28 లక్షల మందికి పైగా నీటి కొరతతో నరకం చూస్తున్నారు. అక్కడి ప్రభుత్వానికి లేఖ రాశాను' అని ఆప్ మంత్రి అతిశీ తెలిపారు.

ప్రస్తుతం హీట్‌వేవ్ కారణంగా ఇబ్బంది పడుతున్న నగరవాసులకు నీటి సంక్షోభం కూడా తోడైందని ఢిల్లీ మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. 'ఈ సమస్యను పరిష్కరించాలని ప్రధాని మోడీకి లేఖ రాశా. ఒక వేళ జూన్ 21లోగా వారు స్పందించపోతే.. నిరవధిక దీక్ష చేపడతా' అని అతిశీ స్పష్టం చేశారు. కాగా యమునాది నదీ ప్రవాహం తగ్గడంతో ఢిల్లీ నీటి అవసరాలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ సమస్యను కొంతైనా తగ్గించేందుకు నీటి సరఫరా వ్యవస్థ దెబ్బతినకుండా అధికారిక బృందాలు గస్తీ కాస్తున్నాయి.



## హజ్ యాత్రలో 600 మంది మృతి

### వారిలో 68 మంది భారతీయులే

**న్యూఢిల్లీ, జూన్ 19:** హజ్ యాత్రకు వచ్చి ఈ సంవత్సరం 600 మందికి పైగా మృతి చెందారని, అందులో 68 మంది భారతీయులు ఉన్నారని సౌదీ అరేబియా దౌత్యవేత్త ఒకరు బుధవారం వెల్లడించారు. భారత్ నుంచి వచ్చిన వారిలో 68 మంది మృతి చెందినట్లు గుర్తించామన్నారు. ఇందులో కొందరు సహజంగా, మరికొందరు వృద్ధాప్యం కారణంగా మృతి చెందిన వారు ఉన్నట్లు వెల్లడించారు. ఇంకొంత మంది వాతావరణ పరిస్థితుల కారణంగా మృతి చెందినట్లు అరబ్ ప్రతినిధులు తెలిపారు. మక్కాలో ఉష్ణోగ్రలు దాదాపు 52 డిగ్రీలుగా నమోదైంది. మృతి చెందిన వారిలో ఈజిప్ట్, సౌదీ అరేబియాకు చెందిన వారే ఎక్కువగా ఉన్నారు. ఎండవేడికి తట్టుకోలేక మరో 2,000 మంది ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.

# రాహుల్ త్వరలో దేశప్రధాని

## ఎన్డీఏ సర్కార్ ఏక్షణంలోనైనా కూలవచ్చు

### నితీశ్, చంద్రబాబు దయాదాక్షిణ్యాలపై మోడీ సర్కార్

### లోక్‌సభ ఎంపి మల్లురవి, రాజ్యసభ ఎంపి అనిల్ కుమార్



**హైదరాబాద్, జూన్19,ప్రభాతవార్త:** ఎన్‌డిఏ ప్రభుత్వం ఏక్షణంలోనైనా కూలవచ్చు దేశానికి రాహుల్ ప్రధానమంత్రి కావొచ్చని లోక్‌సభ ఎంపి మల్లురవి జోస్యం చెప్పారు. గాంధీ భవన్‌లో బుధవారం రాహుల్‌గాంధీ పుట్టిరోజు సందర్భంగా ముఖ్యఅథితిగా నాగర్‌కర్నూల్ ఎంపి మల్లురవి హాజరై కేక్ కట్‌చేశారు. మూడు వందల మంది కాంగ్రెస్ కార్యకర్తల చేత రక్తదానం చేయించారు. డర్‌మత్‌కరో అనే నినాదం రాహుల్‌గాంధీ ఇవ్వడమే కాదు వారికి బాసటగా కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు పాదయాత్ర చేసి అణగారిని వర్గాల ప్రజలకు బాసటగా నిలిచారు. బలహీనవర్గాలు బాగుండా లంటే రాజ్యంగాన్ని కాపాడుకోవాలని దానికోసం ప్రాణాలను కూడా లెక్కచేయననే సంకేతం రాహుల్ ఇచ్చారని అన్నారు. మాట్లాడుతూ దేశంలోని మైనార్టీ అణగారిన వర్గాలు భయపడకండి రాహుల్ దేవుడి రూపంలో కిందికి వచ్చిన మనిషి అని ఆయన అభయం ఇచ్చారు. పేదల సమస్యలు తెలుసుకోవడానికి రాహుల్ గాంధీ పాదయాత్ర చేశారు. మోడీ పాలనలో జనాలు ఇబ్బంది పడుతూనే ఉన్నారు. మోడీ 400 సీట్ల వస్తాయని చెప్పి ఇపుడు కేవలం 240సీట్లు మాత్రమే వచ్చాయని తెలిపారు. నితీష్‌కుమార్ చంద్రబాబు దయాదాక్షిణ్యాలపై మోడీ ప్రభుత్వం మనగలుగుతుందని వారికి కోపం వస్తే అది కూలిపోవడం ఖాయమని మల్లు రవి అన్నారు.

రాష్ట్రంలో బిజెపి ఎంపి గెలిచిన చోట బిఆర్ ఎస్‌కు కనీసం డిపాజిట్‌కూడా రాలేదని రవి ఎద్దేవా చేశారు. మెదక్‌లో బిజెపి అభ్యర్థికి ఓటు వేయాలని హరీష్‌రావు చెప్పాడు అందుకే అక్కడ బిజెపి గెలిచిందని ఆయన అన్నారు. నాగర్ కర్నూల్‌లో 40వేల ఓట్లుకూడా పడవని కానీ బిఆర్ఎస్ వాళ్ల చెప్పడంతో బిజెపికి ఓట్లు వేశారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ నైతికంగా 14సీట్లు గెలిచినట్లే బిఆర్ఎస్ బిజెపితో కలిసి ఉండకపోతే 14సీట్లు వచ్చి ఉండేవని ఆయన భాష్యం చెప్పారు. రేవంత్‌రెడ్డి 21గంటలు పని చేస్తు రాష్ట్రంను అభివృద్ధిపథంవైపు నడుపుతున్నారని రవి కితాబు ఇచ్చారు.

రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ రాహుల్‌గాంధీ ప్రజలకోసం పోరాటంచేసే నాయకుడు మహాత్మాగాంధీ వారసుడిగా ఆయన తరువాత దేశంలో పాదయాత్ర చేసిన కాంగ్రెస్ నాయకుడు రాహుల్‌గాంధీ మాత్రమే అని ఆయన గుర్తుచేశారు. బిజెపి పేద ప్రజల నమ్మకంను కోల్పోయింది అందుకే సీట్లు తగ్గాయి అని అన్నారు,



# సునాక్ నోట 'స్వదేశీ' మాట..

### ఎన్నికల వేళ ట్రోల్స్!

**లండన్, జూన్ 19:** యుకెలో ఎన్నికల సమయం దగ్గరపడుతోన్న వేళ ప్రచారం ఊపందుకొంది. ఈ క్రమంలో బ్రిటన్ ప్రధాని రిషి సునాక్‌పై విమర్శలు ఎక్కువవుతున్నాయి. తాజాగా స్వదేశీ ఆహారానికే ప్రాధాన్యం ఇవ్వాలని వ్యాఖ్యానించడం చర్చనీయాంశంగా మారింది. విదేశీ కూరగాయలు, పండ్లపై ఆధారపడటాన్ని ఎలా తగ్గించుకోవాలో సూచించిన ఆయన స్థానిక ఉత్పత్తులకు అండగా నిలవాలన్నారు. దేశ ప్రజలు బ్రిటిష్ ఆహార పదార్థాలు కొనుగోలు చేయాలని సునాక్ పిలుపునివ్వడంపై సామాజిక మాధ్యమాల్లో ట్రోల్స్ మొదలయ్యాయి. 'మనం విదేశీ ఆహారం మీద ఆధారపడకూడదు. బ్రిటిష్‌వి కొనండి' అని ఎక్స్ ఖాతాలో రిషి సునాక్ పేర్కొన్నారు. ఈ పోస్టుపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. కొందరు ఆయన వ్యాఖ్యలకు మద్దతు తెలుపుతుండగా మరికొందరు మాత్రం అది అసాధ్యమంటూ కొట్టిపారేశారు. దేశం వ్యవసాయం సంక్షోభం ఎదుర్కొంటున్నవేళ స్థానిక వస్తువులను కొనుగోలు చేయడం ఎంతో కష్టమని చెబు తున్నారు. బ్రిటిష్ వ్యవసాయం సంక్షోభంలో ఉందని మీ ప్రభుత్వమే పేర్కొంది. దిగుమ తులను అనుమతించి స్థానిక ఆహార పదార్థాలను పాడు చేశారంటూ ఓ మహిళా యూజర్ మండిపడ్డారు. బ్రెగ్జిట్ వల్ల ఇటువంటి సమస్యలు పరిష్కారమవుతాయని అప్పట్లో చెప్పారని, ప్రస్తుత పరిస్థితి మాత్రం భిన్నంగా ఉందని విమర్శలు గుప్పించారు. ఈ క్రమంలో భారత స్వాతంత్ర సంగ్రామ సమయంలో 'స్వదేశీ' విధానాన్ని గుర్తు చేసిన కొందరు సునాక్ కూడా అదే బాటలో వెళుతున్నట్లు కనిపిస్తుందని కామెంట్లు విసురుతున్నారు. జులై 4న అక్కడ సార్వత్రిక ఎన్నికలు జరగనున్న వేళ సొంత పార్టీతోపాటు విపక్షం నుంచి కూడా విమర్శలు ఎదుర్కొంటున్నారు.



## ఎఐసిసి కార్యాలయంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

### హాజరైన కాంగ్రెస్ అగ్రనేతలు

**న్యూఢిల్లీ, జూన్ 19:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఢిల్లీలోని ఎఐసిసి ప్రధాన కార్యాలయంలో బుధవారం ఘనంగా జరిగాయి. కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, ప్రియాంకగాంధీ, పార్టీ ప్రధాన కార్యదర్శి కెసివేణుగోపాల్ సహా పలువురు సీనియర్ నేతలు పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు. వారి సమక్షంలో రాహుల్ కేక్ కోసి తినిపించారు. ఇందులో పెద్ద సంఖ్యలో పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. వారంతా అగ్రనేతకు శుభాకాంక్షలు తెలిపారు. రాహుల్ మీ నిబద్ధత, నిజాయతీ ప్రజలకు మేలు చేయాలన్న మీ తపన ఎంతో మెచ్చుకోదగ్గది. బాధలో ఉన్న ప్రతి ఒక్కరి కన్నీరు తుడవడానికి మీరెప్పుడూ ముందుంటారు. ఈ మిషన్ ఇలాగే కొనసాగాలి. భిన్నత్వం, సామరస్యం, కరుణ అనేది కాంగ్రెస్ పార్టీ తత్వం. ఇవన్నీ మీ పనుల్లో కనిపిస్తాయి. సడలని పట్టుదలతో రాజ్యాంగ పరిరక్షణ కోసం మీరు పోరాడారు. సుదీర్ఘమైన, ఆరోగ్యకరమైన, సంతోషకరమైన జీవితాన్ని గడపాలని కోరుకుంటున్నా అని ఖర్గే తన ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. 'ప్రియమైన సోదరుడా మీకు పుట్టిన రోజు శుభాకాంక్షలు. మనదేశ ప్రజల పట్ల మీకున్న అంకితభావం మిమ్మల్ని ఉన్నత శిఖరాలకు తీసుకెళుతుంది. మీరు నిరంతరం పురోగతి సాధిస్తూ విజయం మీ కేరాఫ్ కావాలని కోరుకుంటున్నా అని తమిళనాడు సిఎం ఎంకె స్టాలిన్ తన పోస్టులో రాసుకొచ్చారు. 'నా ప్రియమైన సోదరుడికి పుట్టినరోజు శుభాకాంక్షలు. రాహుల్ నా స్నేహితుడు. నా తోటి యాత్రికుడు, మార్గదర్శి, తత్వవేత్త, గొప్ప నాయకుడు' అని ప్రియాంక గాంధీ ప్రశంసించారు.

# జులై 3దాకా కేజ్రీవాల్ రిమాండ్ పొడిగింపు



**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టయిన ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ జుడిషియల్ రిమాండును జులై మూడవ తేదీ వరకు పొడిగించారు. ఈ మేరకు సిబిఐ ప్రత్యేక కోర్టు (రౌస్ అవెన్యూ కోర్టు) బుధవారం ఆదేశాలు జారీ చేసింది. కేజ్రీవాల్‌ను గత మార్చి నెల 21వ తేదీన ఇడి అధికారులు అరెస్టు చేయడం తెలిసిందే. అప్పటి నుంలచి ఆయన తీహార్ జైల్లో రిమాండులో వున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఆప్ తరపున ప్రచారం చేసు కునేందుకు వీలుగా కేజ్రీవాల్‌కు సుప్రీం కోర్టు 17 రోజుల మధ్యంతర బెయిల్ మంజూరు చేసిన సమయంలో గత మే నెలలో ఆయన తీహాడ్ జైలు నుంచి విడదలయ్యారు. దీని తరువాత ఈ నెల రెండవ తేదీన తిరిగి తీహాడ్ జైలు అధికారుల ఎదుట లొంగిపోయారు. కాగా కేజ్రీవాల్ రిమాండు గడువు ముగియడంతో ఈడీ అధికా రులు వర్చువల్ ద్వారా సిబిఐ ప్రత్యేక కోర్టులో హాజరు పరిచారు. కాగా ఇదే సమయంలో ఆయన రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌పైనా కోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా ఈడీ తరపు న్యాయవాదులు, కేజ్రీవాల్ తరపు న్యాయవాదుల మధ్య హోరాహోరీగా వాదనలు జరిగాయి.

కేజ్రీవాల్‌ను ఎలాంటి ఆధారం లేకుండా ఈడీ అరెస్టు చేసిందని ఆయన తరపున వాదించిన న్యాయవాదులు వాదించగా వీటిని ఈడీ తరపు న్యాయవాదులు ఖండించారు. లిక్కర్ స్కాంలో కేజ్రీవాల్ వందకోట్ల రూపాయ లను డిమాండ్ చేసినట్లు తమ వద్ద వాదనలు వున్నాయని ఈడీ తరపు న్యాయవాదులు వాదించారు. ఇరువర్గాల వాదనలు విన్న తరువాత న్యాయమూర్తి కావేరి బవేజ కేజ్రీవాల్ రిమాండును పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేశారు. కేజ్రీవాల్‌ను జులై రెండవ తేదీన కేజ్రీవాల్‌ను కోర్టులో హాజరు పరచాలని న్యాయమూర్తి ఆదేశించారు.



ఇస్రో ఛైర్మన్ సోమనాథ్‌ను కలిసిన కేంద్రమంత్రి సురేష్‌గోపి

## అంతరిక్ష పరిశోధనల ద్వారా విలువైన సమాచారం

### ఇస్రో ఛైర్మన్‌ను కలిసిన కేంద్రమంత్రి సురేష్ గోపి

**శ్రీహరికోట (తడ), జూన్ 19 ప్రభాతవార్త:** అంతరిక్ష పరిశోధనల ద్వారా దేశాభివృద్ధికి ఎంతో విలువైన సమాచారం అందుతోందని, ప్రకృతి విపత్తులను ముందుగానే పసిగట్టగలుగుతున్నామని కేంద్రమంత్రి సురేష్‌గోపి అన్నారు. ఇస్రో ప్రధాన కార్యాలయం బెంగళూరులో బుధవారం ఆయన ఛైర్మన్ ఎస్.సోమనాథ్‌ను కలుసుకున్నారు. కేరళలోని ముల్లాపెరియార్, ఇడుక్కి ఆనకట్టలు, వాటి మీద తుపాను ప్రభావాల గురించి అంతరిక్ష పరిశోధనల ద్వారా ఇంకా విలువైన ముందస్తు సమాచారం అందించాలని కోరారు. కేరళకు చెందిన సురేష్‌గోపి సముద్ర తీరంలోని పలు ప్రాంతాల సమగ్ర అభివృద్ధి మీద ఇస్రో కూడా దృష్టి పెట్టాలన్నారు. ప్రకృతి వైపరీత్యాలను ముందుగానే కనుక్కోవడం వల్ల తీరప్రాంతాలకు ఎంతో మేలవుతుందని, వీటి వల్ల కలిగే కష్టనష్టాలను నివారించడానికి పరిశోధనలు అవసరమని చర్చించారు. ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ మాట్లాడుతూ అంతరిక్ష పరిశోధనలతో తాము ఇవ్వగలిగిన సమాచారం గురించి. ఇప్పటిదాకా చేపట్టిన వివిధ పరిశోధనల గురించి కేంద్రమంత్రికి వివరించారు.

# అప్రమత్తత తోనే రైలు ప్రమాదాల నివారణ

### రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్..



రైలు ప్రమాదాల నివారణకు కృషి చేసిన భద్రతా విభాగాల సిబ్బందికి మ్యాన్‌ఆఫ్‌ది మంత్ అవార్డును అందజేస్తున్న జిఎం జైన్

**గుంతకల్లు రైల్వే, జూన్ 19 ప్రభాతవార్త :** రైల్వే భద్రతా విభాగంలో పని చేస్తున్న సిబ ్బంది నిత్యం అప్రమత్తంగా ఉండటం ద్వారా రైలు ప్రమాదాలను నివారించగలమని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ ఉద్ఘా టించారు. రైళ్ల నిర్వహణ, భద్రత అంశాలపై దక్షిణ మధ్య రైల్వే జోన్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించింది. జనరల్ మే నేజర్ అరుణ్‌కుమార్ జైన్ జోన్ పరిధిలో ప్రమాదాలను నివారించేందుకు కృషి చేసిన భద్రతా విభాగాల సిబ్బందికి మ్యాన్ ఆఫ్‌ది మంత్ అవార్డులను ప్రధానం చేశారు. రైల్వే జోన్ పరిధిలోని వివిధ డివిజన్‌లకు చెందిన సిబ్బంది, తమ విధుల నిర్వహణ అప్రమత్తంగా ఉంటూ అంకిత భావంతో విధులు నిర్వహించిన 12 మంది ఉద్యోగులకు మ్యాన్ ఆఫ్ ది మంత్ భద్రతా అవార్డులను జోనల్ ప్రధాన కేంద్రమైన రైల్ నిలయంలో జరిగిన భద్రతా సమీక్ష సమావేశాన్ని దక్షిణ మధ్య రైల్వే భద్రతా విభాగం నిర్వహించింది.

ఈ సందర్భంగా అదనపు జనరల్ మేనేజర్ ధనుంజయులతో పాటు ప్రిన్సిపల్ చీఫ్ సేఫ్టీ ఆఫీసర్ కె.వెంకటరమణా రెడ్డి వివిధ విభాగాలకు చెందిన ప్రదానాధికా రులు, సికింద్రాబాద్, హైదరాబాద్, విజయ వాడ, గుంతకల్లు, గుంటూరు, నాందేడ్ డివిజన్లకు చెందిన డీఆర్ఎంలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీఎం జైన్ జోన్ పరిధిలోని వివిధ డివిజన్‌లకు చెందిన 12 మంది ఉద్యోగులు విధి నిర్వహణలో అప్ర మత్తంగా ఉంటూ ప్రమాదాల నివారణకు అసురక్షిత పరిస్థితులను నివారించడానికి సకాలంలో చర్యలు చేపట్టినందుకుగాను మ్యాన్ ఆఫ్‌ది మంత్ అవార్డులను ప్రధానం చేశారు. సికింద్రాబాద్ డివిజన్ 03, హైదరాబాద్ డివిజన్01, విజయవాడ డివిజన్02, గుంతకల్లు డివిజన్ 03, నాందేడ్ డివిజన్01, గుంటూరు డివిజన్02 మ్యాన్ ఆఫ్‌ది మంత్ భద్రతా అవార్డులను అందజేశారు. ఈ అవార్డు గ్రహీతలలో లోకో పైలట్లు, స్టేషన్ మాస్టర్లు, టెక్నీషియన్లు, పాయింట్స్ మ్యాన్, కీ/గేట్ మ్యాన్, ట్రాక్ మెయింటెయినర్లు, మొదలైన వివిధవర్గాలకు చెందినవారు ఉన్నారు. ఈ అవార్డులు ఇతర రైల్వే ఉద్యోగులను సంకల్ప దీక్షతో విధులను నిర్వహించేందుకు ఎంతగానో ప్రేరేపిస్తాయని, అలాగే రైళ్లను సురక్షితంగా నడిపేందుకు రైల్వేలకు కూడా ఎంతో సహాయపడతాయని ఆయన పేర్కొన్నారు. అనంతరం జైన్ జోన్‌లోని రైలు కార్యకలాపాల భద్రతపై సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. జోన్ పరిధిలో సేఫ్టీ డ్రైవ్‌లను కొనసాగించాలని, అప్రమత్తంగా ఉండేందుకు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆకస్మిక తనిఖీలు చేయాలని ఆయన ఆదేశించారు. ముఖ్యంగా లోకో పైలట్లు, షంటర్స్, గ్యాంగిమెన్, గార్డులు తదితర క్షేత్రస్థాయి సిబ్బందికి ఎప్పటికప్పుడు భద్రతపై నిత్యం కౌన్సిలింగ్ నిర్వహించాలని అధికారులకు సూచించారు.

## అయోధ్య రామమందిరం వద్ద భద్రతా సిబ్బంది కాల్పుల్లో ఒకరు మృతి!



**లక్నో, జూన్ 19:** అయోధ్య రామ మందిరం వద్ద విధుల్లో ఉన్న భద్రతా సిబ్బంది తుపాకీ కాల్పుల్లో మరణించాడు. అతడిపై ఎవరైనా కాల్పులు జరిపారా? ప్రమాదవశాత్తు గన్ పేలిందా? లేదా తనను తాను కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడా? అన్నది స్పష్టం కాలేదు. ఫోరెన్సిక్ బృందాన్ని రప్పించి ఆధారాలు సేకరించారు. యూపీ స్పెషల్ సెక్యూరిటీ ఫోర్స్‌కు చెందిన 25 ఏళ్ల శత్రుఘ్న విశ్వకర్మ నూతన రామాలయానికి 150 మీటర్ల దూరంలోని కోటేశ్వరాలయం విఐపి గేట్ వద్ద సెక్యూరిటీ విధుల్లో ఉన్నాడు. బుధవారం తుపాకీ కాల్పుల వల్ల అతడు మరణించినట్లు సీనియర్ అధికారి తెలిపారు. మృతుడి నుదిటిపై తుపాకీ గాయం ఉందని చెప్పారు.



బుధవారం మాసబ్ట్యాంక్‌లోని తెలంగాణ ఉన్నతవిద్యామండలి కార్యాలయంలో పిఇసెట్‌ఫలితాలను విడుదల చేస్తున్న అధికారులు

# పిఇసెట్ టెస్ట్‌లో 96 శాతం అర్హత

## 1705 మంది పరీక్షకు హాజరు.. 1645 మంది ఉత్తీర్ణత

### ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ లింబాద్రి, శాతవాహన వర్సిటీ ఇన్‌ఛార్జ్ విసి సురేంద్ర మోహన్

**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ఫిజికల్ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్(పీఈసెట్)- 2024లో 96.48 శాతం మంది విద్యార్థులు అర్హత సాధించారు. పరీక్షకు 1705 మంది హాజరు కాగా.. వారిలో 1645 మంది ఉత్తీర్ణత సాధించారని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, శాతవాహన యూనివర్సిటీ ఇన్‌ఛార్జ్ వీసీ ఐఏఎస్ అధికారి సురేంద్ర మోహన్ తెలిపారు. బుధవారం మాసబ్ట్యాంక్‌లోని తెలంగాణ ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో ఫలితాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉన్నత విద్యా మండలి వైస్ ఛైర్మన్ ప్రొఫెసర్ మహమూద్, ఇన్‌ఛార్జ్ కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్, పీఈసెట్-2024 కన్వీనర్ ప్రొఫెసర్ రాజేశం పాల్గొన్నారు. బీపీడీ, డీపీడీ కోర్సుల్లో ప్రవేశాల కోసం పీఈసెట్-2024ని శాతవాహన విశ్వవిద్యాలయం నిర్వహించిన సంగతి తెలిసిందే. దరఖాస్తు చేసుకున్న వారికి జూన్ 10 నుంచి 13 వరకు ఫిజికల్ టెస్టులను నిర్వహించారు. బీపీఈడీకి 1650 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 1198 మంది పరీక్షకు హాజరయ్యారు. పరీక్షకి హాజరైన వారిలో 1156 మంది అర్హత సాధించారు. ఇక డీపీఈడీలో 742 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 507 మంది పరీక్షకు హాజరయ్యారు. పరీక్ష రాసిన వారిలో 489 మంది అర్హత సాధించారు. బీపీఈడీలో 96.49 శాతం.. డీపీఈడీలో 96.45 శాతం మంది అర్హత సాధించారు. రాష్ట్రంలో 17 బీపీఈడీ కాలేజీలు ఉండగా వాటిలో 1760 సీట్లు అందుబాటులో ఉన్నాయి. అయితే ఉన్న సీట్ల కంటే తక్కువ మంది (1760 సీట్లు, 1645 మంది అర్హత) ఉత్తీర్ణత సాధించారు. అలాగే 4 డీపీఈడీ కాలేజీలు ఉండగా వాటిలో 350 సీట్లు అందు బాటులో ఉన్నాయి. డీపీఈడీలో 489 మంది అర్హత సాధించారు. త్వరలోనే కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను జారీ చేస్తామని ప్రొఫెసర్ లింబాద్రి తెలిపారు.

# నేటి నుంచి పాలీసెట్-2024 కౌన్సెలింగ్

### 24 వరకు దరఖాస్తుకి అవకాశం

### 22 నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్

### 22 నుంచి 25 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం

### 30న సీట్ల కేటాయింపు

### అడ్మిషన్స్ కన్వీనర్ బుర్రా వెంకటేశం

**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కాలేజీల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన పాలిటెక్నిక్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్(పాలీసెట్)-2024 కౌన్సెలింగ్ నేటి(జూన్ 20 గురువారం) నుంచి ప్రారంభం కానుంది. ఈ నెల 24 వరకు ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి స్లాట్ బుక్ చేసుకోవాలని అడ్మిషన్స్ కన్వీనర్, సాంకేతిక విద్య శాఖ కమిషనర్ బుర్రా వెంకటేశం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను ఈ నెల 22 నుంచి 25 వరకు నిర్వహించ నున్నారు. వెబ్ ఆప్షన్లను ఈ నెల 22 నుంచి 27 వరకు చేపట్టడానికి అవకాశం కల్పించారు. ఇక మొదటి విడత సీట్ల కేటాయింపు ఈ నెల 30న చేపట్టనున్నట్టు ప్రకటనలో పేర్కొన్నారు. పాలీసెట్-2024 పరీక్షలో 84.20 శాతం అర్హత సాధించారు. పాలీసెట్‌కి రాష్ట్ర వ్యాప్తంగా 92,808 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో బాలురు 51,618 మంది ఉన్నారు. వారిలో 46,313 మంది పరీక్షకి హాజరు కాగా అందులో 37,269 మంది అర్హత సాధించారు. పరీక్షకి హాజరైన బాలురులో 80.47శాతం మంది అర్హత సాధించారు. బాలికలు 41,190 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 36,496 మంది పరీక్షకి హాజరయ్యారు. వారిలో 32,459 మంది అర్హత సాధించారు. పరీక్షకి హాజరైన వారిలో 88.94 శాతం మంది అర్హత సాధించారు.

# వంద రోజుల్లో హామీల అమలెక్కడ?

## కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసగిస్తోంది: సుభాష్

**హైదరాబాద్, జూన్ 19 ప్రభాతవార్త:** రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం అయిందని బిజెపి అధికార ప్రతినిధి ఎన్వీ సుభాష్ అన్నారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ పార్టీవి ఎప్పుడు కుట్ర రాజకీయాలు అన్నారు. ఎన్‌డిఏ ప్రభుత్వం కూలిపోవడం ఖాయం అని ఇండీ కూటమి అధికారంలోకి వస్తుందని కాంగ్రెస్ ఎంపి మల్లు చేసిన వ్యాఖ్యలు చూస్తుంటే అధికార పైత్యం ఎంత పట్టుకుందో అర్థమవుతుందన్నారు. ఎన్‌డిఏ ప్రభుత్వాన్ని కూల్చేందుకు కుట్రలు పన్నడం చూస్తుంటే కాంగ్రెస్ పార్టీవి నీచ రాజకీయాలు అని మరోసారి రుజువైందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని తెలంగాణాలో ఆరు గ్యారెంటీల పేరుతో గారడీ చేసి 400 పైగా హామీలతో 420 వేషాలకు తెరదీశారన్నారు. వంద రోజుల్లో హామీలు అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేశారన్నారు. వికసిత్ భారత్ లక్ష్యంగా మోడి ప్రభుత్వం కృషి చేస్తుంటే విభజన భారత్ కోసం కాంగ్రెస్ కుట్రలు చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ కంచికి చేరిందని మొన్నటి లోకసభ ఎన్నికల ద్వారా మరోసారి రుజువైందన్నారు. 2024 ఎన్నికల్లో దారుణ ఓటమిని చవి చూసిన బుద్ధిరాని ఇండీ కూటమీ బిజెపి, ఎన్‌డిఏ సంఖ్యాబలాన్ని తగ్గిచేందుకు, తద్వారా తమ ఉనికిని కాపాడుకునేందుకు కుట్రలు మొదలు పెట్టడం నీచ రాజకీయానికి పరాకాష్టే అన్నారు.


అవార్డు అందుకుంటున్న శాస్త్రవేత్తలు డా.రామ్ ప్రకాష్,డా.పద్మజ

## కలుపు యాజమాన్య విభాగానికి పరిశోధన కేంద్రం అవార్డు

**అత్తాపూర్ జూన్19,ప్రభాతవార్త :** రాజేంద్రనగర్ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని కలుపు యాజమాన్య విభాగం దేశంలోనే అత్యుత్తమ పరిశోధన కేంద్రం అవార్డును దక్కించుకొంది. ఒరిస్సాలోని భువనేశ్వర్‌లో జరుగుతున్న అఖిల భారత కలుపు యాజమాన్య సంస్థ మూడు రోజుల పాటు నిర్వహించే ఈ వార్షిక సమావేశాల్లో 2023-24 సంవత్సరానికి గాను హైదరాబాద్ కేంద్ర శాస్త్రవేత్తలు డాక్టర్ టి.రామ్ ప్రకాష్ ,డాక్టర్ టి. పద్మజలు ఒడిస్సా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ పి.కె రౌల్,డైరెక్టర్ ఆఫ్ వీడ్ రిసెర్చ్ డాక్టర్ జె.ఎస్ మిశ్రా కటక్‌లోని సిఆర్ఆర్ఐ సంచాలకులు డాక్టర్ ఎ.కె నాయక్ చేతుల మీదుగా బుధవారం అందుకున్నారు. జబల్పూర్ కేంద్రంగా పనిచేస్తున్న అఖిల భారత కలుపు యాజమాన్య మరియు పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో దేశంలోని వివిధ రాష్ట్రాలలో 24 కేంద్రాలు పని చేస్తున్నాయి. వీటిలో దేశంలోనే అత్యుత్తమ పరిశోధనలు నిర్వహించినందుకు ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని కలుపు యాజమాన్య పరిశోధన విభాగం మొదటి స్థానంలో నిలిచి ఈ అవార్డును దక్కించుకుంది. ఈ ప్రతిష్టాత్మకమైన అవార్డును దక్కించుకోవడం పట్ల విశ్వవిద్యాలయ పరిశోధనా సంచాలకు డాక్టర్ రఘురామిరెడ్డి, పాలెం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్ర సహసంచాలకులు డాక్టర్.మల్లారెడ్డి, శాస్త్రవేత్తలను అభినందించారు.

## రెవెన్యూ లక్ష్యాన్ని చేరుకోవాలి: జలమండలి ఎండి సుదర్శన్‌రెడ్డి

**హైదరాబాద్, జూన్ 19 ప్రభాతవార్త:** జలమండలి అధికారులు రెవెన్యూ లక్ష్యాలను ఈ నెలాఖరు లోపు చేరుకోవాలని జలమండలి ఎండి సుదర్శన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఖైరతాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో రెవెన్యూ ఎండి సమీక్షా సమావేశం నిర్వహించారు. జలమండలి పరిధిలోని డివిజన్ల వారీగా రెవెన్యూ కలెక్షన్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్దేశిత లక్ష్యాన్ని ఈనెలాఖరులోపు చేరుకోవాలని సూచించారు. ప్రధానంగా మొండి బకాయిలు, కమర్షియల్ వినియోగదారుల బకాయిలపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. బిల్లులు కలెక్షన్ చేసేలా మీటర్ రీడర్లను ప్రోత్సాహించాలని సూచించారు. వచ్చే 10రోజుల్లో టార్గెట్ చేరుకునేలా పనిచేయాలన్నారు. ఈ సమీక్షలో రెవెన్యూ డైరెక్టర్ వివిఎల్ ప్రవీణ్‌కుమార్, ఆపరేషన్ డైరెక్టర్-1 అజ్మీర కృష్ణ, ఆపరేషన్ డైరెక్టర్ 2 స్వామి, అన్ని సర్కిళ్ల సిజిఎంలు, జిఎంలు, డిజిఎంలు పాల్గొన్నారు.

# రాహుల్‌గాంధీ మాటలకు విలువ లేదా?

### కులగణన చేసి బిసి రిజర్వేషన్లు పెంచకపోతే తిరుగుబాటు తప్పదు

### బిసి మేధావుల సదస్సులో అఖిలపక్ష బిసి సంఘాల హెచ్చరిక


బుధవారం హైదరాబాద్‌లో జరిగిన సదస్సులో అభివాదం చేస్తున్న రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు, బిఎస్.రాములు, జాజుల శ్రీనివాస్‌గౌడ్, జస్టిస్ ఈశ్వరయ్య, రిటైర్డ్ ఎస్పీ సత్యనారాయణ తదితరులు

**హైదరాబాద్,జూన్ 19,ప్రభాతవార్త:** అటుదేశంలోనూ ఇటు రాష్ట్రంలోనూ సమగ్ర కులగణన చేపట్టి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచుతామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పదేపదే చెబుతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తుందని ..రాష్ట్రంలో రాహుల్‌గాంధీ మాటకు విలువల లేదా అని బిసిసంఘాల నేతలు రాష్ట్ర ప్రభుత్వంపై ఫైరయ్యారు. ఎన్నికల కోడ్ ముగియగానే స్వతంత్ర కమిషన్ ఏర్పాటు చేసి సమగ్ర కులగణన చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం కోడ్ ముగిసి పక్షం రోజులు దాటినా నేటివరకు మౌనం దాల్చడం అర్థం ఏంటని ప్రశ్నిం చారు. ప్రభుత్వ వైఖరి ఇలాగే ఉంటే వచ్చేవారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల్లో సభలు, సమావేశాలు ఏర్పాటు చేసి బిసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని జులై మొదటివారం నుంచి అలంపూర్ నుంచి అదిలాబాద్ వరకు బాసర నుంచి భాగ్యనగరం వరకు బిసిల బస్సుయాత్ర చేపట్టి ఆగస్టు మొదటిఆవరంలో లక్షలాదిమందితో హైదరాబాద్‌ను దిగ్భందిస్తామని హెచ్చరించారు. ఈమేరకు బుధవారం హైదరాబాద్ లక్డీకపూల్‌లోని ఓహోటల్‌లో బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస గౌడ్ ఆధ్వర్యంలో సమగ్ర కులగణనకు సవాళ్ల -డెడికేషన్ కమిషన్ ఏర్పాటు -స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్ల పెంపు అనే అంశంపై మేధావులతో సమావేశం నిర్వహించారు. దీనికి జాతీయ బిసి కమిషన్ మాజీ చైర్మన్ జస్టిస్ వం గాల ఈశ్వరయ్య, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి. చిరంజీవులు, తెలంగాణ బిసి కమిషన్ మాజీ చైర్మన్ బిఎస్.రాములు, ప్రొఫెసర్ సింహాద్రి, ప్రొఫెసర్ తిరుమలి , వివిధ యూనివర్సిటీలకు చెందిన విద్యార్థినాయకులు పాల్గొన్నారు. ఈసందర్బంగా సమావేశంలో మొదటల్లో బిసిలకు జరుగుతున్న అన్యాయాలపై రిజర్వేషన్ల వాటాలపై రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ చేశారు. ఈసందర్బంగా జస్టిస్ ఈశ్వరయ్య మాట్లాడుతూ రాహుల్‌గాంధీ కులగణనను చేసి బిసి రిజర్వేషన్లు జనాభా దామాషా ప్రకారం కల్పిస్తామని చెప్పిందుకే దేశవ్యాప్తంగా ఓబిసిలు కాంగ్రెస్‌కు అండడగా నిలబడా ్డరన్నారు. కానీ రాహుల్ మాటకు విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహారిం చడం బాధాకరమన్నారు. జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ బిసికులగణనపై రాష్ట్ర ప్రభుత్వం తక్షనమే బిసి మేధావులను చర్చలకు ఆహ్వానించి బిసి రిజర్వే షన్లపెంపుపై మార్గదర్శ కాలను విడుదల చేయాలన్నారు. ఈసమా వేశంలో కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్‌చారి, బిసిఫెడరేషన్ అధ్యక్షులు డాక్టర్‌విజయ్ భాస్కర్, బిసి మేధావుల ఫోరం సుంకర సత్యనారా యణ, ప్రొఫెసర్ వినయ్‌బాబు, ప్రొఫెసర్ వెంకటరాజయ్య, సమ్మయ్య విక్రంగౌడ్, శ్యాంకురుమ, కుల్కచర్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నీట్‌పరీక్షను రద్దుచేసి..సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జ్‌తో విచారణ చేయాలి: కృష్ణయ్య



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య, రామకృష్ణ, నీలం వెంకటేష్ తదితరులు

**హైదరాబాద్,జూన్ 19,ప్రభాతవార్త:** కేంద్రప్రభుత్వం నీట్‌పరీక్షను రద్దుచేసి పేపర్ లీకేజీపై సుప్రీం కోర్టు జడ్జ్‌తో విచారణ చేయించాలని బిసిసంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం విద్యానగర్‌లో బిసివిద్యార్థి సంఘం అధ్యక్షులు వేముల రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి కృష్ణయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నీట్‌పరీక్షల్లో జరిగిన అవకతవకలతో 24లక్షల మంది విద్యార్థులు భవిష్యత్ అంధకారంలో పడిందన్నారు. దీనికి కారణమైన ఎన్‌టిఏ (నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ)పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే నీట్‌పరీక్ష నిర్వాహణను ఏరాష్ట్రానాకి ఆరాష్ట్రంలో నిర్వహించుకునే విధంగా బాధ్యతలు అప్పగించాలని డిమాండ్ చేశారు. ఇంతటి వివాదానికి కారణమైన వ్యక్తులు ఎవరున్నా వారిని వదిలిపెట్టొద్దని లేకుంటే డబ్బుతో ఏదైనా చేయొచ్చనే భావన అందరిలో కలిగి ఆవ్యవస్థలపై పూర్తిగా నమ్మకం పోతుందన్నారు. కావున ఈవిషయంపై ప్రధాని నరేంద్రమోదీ స్పందించి బాధిత విద్యార్థులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. లేకుంటే దేశవ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహించి నీట్ విద్యార్థు లకు న్యాయం జరిగేవరకు పోరాడు తామని తెలిపారు. ఈసమావేశంలో నాయకులు అనంతయ్య, నందగోపాల్, రామ్‌దేవ్, బలరామ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**పోలీసుల అదుపులో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ .**
బిసి సంక్షేమసంఘం జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ ఆధ్వర్యంలో నీట్‌పరీక్షకు వ్యతిరేకంగా బర్కత్ పురలో మహార్యాలీని తలపెట్టగా పోలీసులు అయన్ను అదుపులోకి తీసుకున్నారు. బుధవారం ఉదయమే మలక్‌పేట్‌లోని గుజ్జకృష్ణ నివాసానికి చేరుకున్న చాదర్‌ఘాట్ పోలీసులు ర్యాలీకి అనుమతిలేదంటూ ఆయన్ను అరెస్ట్ చేసి కాచిగూడ స్టేషన్‌కు తరలించారు. ఈసంద ర్భంగా పలువురు బిసి నాయకులు కాచిగూడ పిఎస్‌కు చేరుకుని గుజ్జకృష్ణకు మద్దతు తెలిపారు. అలాగే విద్యానగర్‌లోనిబిసి భవన్ వద్ద ఎలాంటి ర్యాలీలు నిర్వహించకుండా పెద్దఎత్తున పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో కీలకంగా వ్యవహరించిన అధికారులు, సిబ్బందికి కొత్వాల్ సన్మానం


పార్లమెంట్ ఎన్నికల్లో కీలకంగా వ్యవహరించిన పోలీసులను సన్మానించిన కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి. చిత్రంలో అదనపు సిపి విక్రం సింగ్ మాన్ తదితరులున్నారు

**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** జంట నగరాలలో ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికలతో పాటు కంటోన్మెంట్ శాసనసభ ఉప ఎన్నికల సమయంలో కీలక వి భాగాలలో వుంటూ కీలకంగా వ్యవహరించి ఎన్నికలు సాఫీగా సాగేలా చూసిన 250 మంది పోలీసు అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బందిని కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి బుధవారం నాడు ఘనంగా సన్మానించారు. బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ రూంలోని ఆడిటోరియంలో జరిగిన ఓ కార్యక్రమంలో వీరిని కమిషనర్ సన్మానిం చడంతో పాటు అందరికి మెమెంటోలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలతో పాటు కంటోన్మెంట్ ఉప ఎన్నిక కూడా సాఫీగా ముగియడంలో అందరు పోలీసుల సమిష్టి కృషి వుందని అన్నారు. ఈ సందర్భంగా ఎలక్షన్ సెల్, పోస్టల్ బ్యాలెట్ వింగ్, సిటీ సాయుధ బలగం, ఐటి విభాగం, ఆ యుధాల విభాగం, ప్రధాన కంట్రోల్ రూం, కమ్యూనికేషన్ విభాగం, కమాండ్ కంట్రోల్ వంటి కీలక విభాగాల్లో పనిచేసిన 250 మంది అధికారులు, సిబ్బంది కృషి మరింత ఎక్కువగా వుందని ఆయన అన్నారు. భవిష్యత్తులో ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొనేందుకు ఈ అనుభవం ఉపయోగపడుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు సిపి (శాంతి భద్రతలు) విక్రం సింగ్ మాన్, సాయుధ బలగం జాయింట్ సిపి సత్యనారాయణ, పరిపాలనా విభాగం జాయింట్ సిపి పరిమళా హన్నా నూతన్ సహా పలువురు డిసిపిలు పాల్గొన్నారు.

# జూలై 29 నుంచి ఆగస్టు 3 వరకు సుప్రీం కోర్టు ప్రత్యేక లోక్ అదాలత్



సుప్రీం కోర్టు ప్రత్యేక లోక్ అదాలత్ బ్రోచర్‌ను విడుదల చేస్తున్న సి.హెచ్ పంచాక్షరి, జి.కళార్చన

**హైదరాబాద్ (చార్మినార్), జూన్ 19 ప్రభాతవార్త :** సుప్రీం కోర్టులో పెం డింగ్‌లో ఉన్న కేసులను సామరస్య పరిష్కారానికి,సత్వర న్యాయం అందించటానికి జూలై నెల 29వ తేదీ నుంచి ఆగష్టు నెల 3వ తేదీ వరకు ప్రత్యేక లోక్ ఆదాలత్ నిర్వహించాలని సుప్రీం కోర్టు నిర్ణయించిందని మెంబర్ సెక్రటరీ (జిల్లా సెషన్స్ జడ్జి) తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సి.హెచ్.పంచాక్షరి,తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ అడ్మినిస్ట్రేటివ్ అధికారి జి.కళార్చనలు తెలిపారు.రాష్ట్ర హైకోర్టు ఆవరణలో ఉన్న తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ,న్యాయ సేవా సదన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు పాల్గొన్నారు. సుప్రీం కోర్టు ప్రత్యేక లోక్ అదాలత్‌కు సంబంధించిన బ్రోచర్‌ను వారు విడుదల చేశారు. సుప్రీం కోర్టులో తెలంగాణ రాష్ట్రానికి చెందిన సివిల్,సర్వీస్ మేటర్,రిక్రూట్‌మెంట్‌తో పాటు అన్ని రకాల కేసులు 295 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని వారు తెలియజేశారు.కాగా కేసులకు సంబంధించిన వారు సుప్రీం కోర్టు లోక్ అదాలత్‌కు వెళ్ల వలసిన అవసరం లేదని తెలంగాణ రాష్ట్రంలోని స్థానిక లీగల్ సర్వీసెస్ ఆధారిటీ,జిల్లా, మండల, నగర,రాష్ట్ర స్థాయి న్యాయస్థానాల జడ్జీల ముందు ఇరు పార్టీలకు చెందిన వారు నిబంధనల ప్రకారం రాజీకీ సంబంధించిన ఫారంను నింపి అందజేయాలని వారు తెలిపారు.ఆ ఫారాలను సుప్రీం కోర్టుకు పంపిస్తామని,ఈ అవకాశాన్ని అన్ని విధాల సద్వినియోగం చేసు కోవాలని వారు తెలియజేశారు.ఇతర వివరాలకు 040 23446723 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలి.

## విదేశాలకు పంపిస్తామని రూ. 70 లక్షలు వసూలు చేసి బిచాణ ఎత్తివేసిన నిర్వాహకులు

### పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులు

**హైదరాబాద్(మలక్‌పేట), జూన్ 19 ప్రభాతవార్త:** విదేశాలకు పంపిస్తామని పలువురి వద్ద నుండి లక్షలాది రూపాయలు వసూలు చేసి బిచాణ ఎత్తివేసిన సంఘటన మలక్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం మలక్‌పేటలో దేగా డెస్టినేషన్ పేరుతో కిరణ్‌కుమార్ గండి కన్సల్టెన్సీ నిర్వహిస్తున్నాడు. విదేశాలకు పంపిస్తామని ఒక్కొక్కరి వద్ద నుండి రూ. లక్షల నుండి రూ. 9 లక్షల వరకు ఇవ్వడం జరిగింది. సుమారు 16 మంది నుండి దాదాపు రూ. 70 లక్షలకు వసూలు చేసారు. రోజులు గడుస్తున్నప్పటికీ విదేశాలకు పంపిం చకపోవడంతో కార్యాలయానికి వెళ్లి చూడగా తాళం వేసి ఉండడంతో బాధితులు ఆందోళన నిర్వహించారు. అనంతరం మలక్‌పేట పోలీస్ స్టేషన్‌లో బాధితులు ఫిర్యాదు చేసారు. ఈ మేరకు ఎస్ఐ జయంత్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.


# ప్రైవేట్ క్లినిక్‌లపై విస్తృతంగా దాడులు

### నిబంధనలు పాటించని ఆసుపత్రులు సీజ్

### మేడ్చల్ మల్కాజ్‌గిరి డీఎంహెచ్‌వో డా.రఘునాథస్వామి

**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర వైద్య మండలి ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రైవేట్ క్లినిక్‌లపై విస్తృతంగా దాడులు నిర్వహిస్తున్నట్లు మేడ్చల్ మల్కాజ్‌గిరి డీఎంహెచ్‌వో డా.టి.రఘునాథస్వామి స్పష్టం చేశారు. నిబంధనలు పాటించని ప్రైవేట్ ఆసుపత్రులు, క్లినిక్‌లను సీజ్ చేయడంతో పాటు భారీ మొత్తంలో జరిమానా కూడా విధిస్తున్నట్లు వెల్లడించారు. ఈమేరకు రాష్ట్రంలో పేట్రేగిపోతున్న నకిలి వైద్యులు అనే శీర్షికన ప్రచురితమైన కథనంపై బుధవారం వివరణ ఇచ్చారు. అలాగే జిల్లాలో ప్రైవేట్ క్లినిక్‌లు, ఆసుపత్రులపై ప్రజలు, రోగుల నుంచి ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా మీడియాలో సంబంధిత వార్తలు ప్రచురితమైనా వెంటనే వాటిని తనిఖీ చేసి కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. సి సెక్షన్ గణాంకాలు సైతం పరిశీలిస్తున్నామనీ, దయాగ్నస్టిక్స్ సెంటర్లపై సైతం నిఘా ఉంచి వాటి పనితీరును పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు. జిల్లా కలెక్టర్ నేతృత్వంలో జిల్లా స్థాయి సలహా కమిటీ సమావేశాలు తరచూ నిర్వహిస్తూ ప్రైవేట్ దయాగ్నస్టిక్స్‌లో లింగ కేంద్రాలలో లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించకుండా కఠినచర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అలాగే, ప్రైవేట్ హాస్పిటల్స్ అసోసియేషన్ నుంచి జిల్లా వైద్య శాఖాధికారి కార్యాలయంలో పనిచేసే కొందరు ఉద్యోగులకు ముడుపులుఅందుతున్నట్లు వచ్చిన వార్తలో ఎలాంటివాస్తవంలేదని స్పష్టంచేశారు. అలాగే, ప్రీ కన్సెప్షన్, ప్రీ నాటల్ దయాగ్నస్టిక్ టెక్నిక్స్ అంశంలో సైతం కఠినంగా వ్యవహరిస్తున్నామన్నారు.

ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన తనిఖీలలో వైద్య,ఆరోగ్యశాఖ నిబంధనలు పాటిం చని పలుప్రైవేట్ ఆసుపత్రు లు,క్లినిక్‌లు, దయాగ్నస్టిక్స్‌కు భారీ జరిమానా విధించడం, షోకాజ్ నోటీసులు జారీ చేయడంతో పాటు కొన్నింటిని సీజ్‌చేశామని ఈ సందర్భంగా డా.రఘునాథస్వామి స్పష్టం చేశారు.


బుధవారం సచివాలయంలో సిఎం రేవంత్ రెడ్డిని కలిసిన సిపిఐ నాయకులు

# గుడిసె వాసులకు న్యాయం చేయాలి

## సిఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేసిన సిపిఐ నాయకులు

**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** తెలంగాణ రంగారెడ్డి జిల్లా అబ్దుల్లా పూర్‌మెట్ మండలం పరిధిలోని రావి నారాయణరెడ్డి కాలనీలో సీపీఐ అధ్వర్యంలో భూదాన భూమిలో 8వేల గుడిసెలు వేసుకున్న వారికి న్యాయం చేయాలని రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి సీపీఐ నాయకులు విజ్ఞప్తి చేశారు. సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతోపాటు రంగారెడ్డిజిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్రచారి, పానుగంటి పర్వతాలు, ముత్యాల యాదిరెడ్డి తదితరులు బుధవారం సచివాలయంలో కలిసి విజ్ఞప్తి చేశారు. ఏడాదిన్నర నుంచి ఎండనక, వాననక చిన్న పిల్లలతో నిరుపేద ప్రజలు అక్కడే జీవిస్తున్నారని నాయకులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. గుడిసెల్లో నివశిస్తున్న వారందరూ బడుగు, బలహీన వర్గాలకి చెందిన వారని చెప్పారు.

దాదాపు 400 మంది విద్యార్థులు అక్కడి నుంచే స్కూల్‌కి వెళు తున్నారని తెలిపారు. భూదాన భూమి పేదలకే చెందేవిధంగా చూడాలని, అక్కడ మౌలిక సదు పాయాలైన కరెంటు, మంచినీటి సౌకర్యం కల్పించాలని, ప్రైవేటు రియల్ ఎస్టేట్ వ్యాపారు లతో రెవిన్యూ పోలీస్ అధికారులు కుమ్మక్కై ఈ నెల 13న గుడిసెలను తొలగించే ప్రయత్నం చేశారని రేవంత్ రెడ్డికి కూనంనేని సాంబశివరావు వివరించారు. గుడిసె వాసులకి న్యాయం చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని సీపీఐ నాయకులు తెలిపారు.


బుధవారం ఒయులో పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రొ.లింబాద్రి తదితరులు

## ఒయులో విజయవంతమైన జాతీయ సదస్సు

**హైదరాబాద్ (తార్నాక), జూన్ 19ప్రభాతవార్త :** ప్రభుత్వ డిగ్రీకళాశాల మల్కాజిగిరి హిందీ విభాగం, ఉస్మానియా వర్సిటీ ఆర్ట్స్‌కాలేజ్ హిందీ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో డా. మోహన్ సింగ్ వ్యక్తిత్వం, రచనలు అనే అం శంపై ఒక రోజు జాతీయ సదస్సును బుధవారం ఒయు ఆర్ట్స్‌కాలేజ్‌లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ.లింబాద్రి పాల్గొని ప్రొ.మోహన్ సింగ్ బహుముఖ ప్రజ్ఞాశాలి అని కొనియాడారు. ఆయన హిందీ, తెలుగు సాహిత్యాలకు చేసిన సేవలు గొప్పవన్నారు. విశిష్టఅతిథి కాకతీయ యూనివర్సిటీ పూర్వ వైస్ చాన్స్‌లర్ ప్రొ.సాయన్న పేద విద్యార్థులకు మార్గదర్శిగా ఆచార్య మోహన్ సింగ్‌ను గుర్తు చేశారు. అనంతరం ఆర్ట్స్‌కాలేజ్ ప్రిన్సిపల్ అర్జున్‌రావు మాట్లాడుతూ పరిపాలనాదక్షులుగా ఆయన ఆర్ట్స్‌కాలేజ్‌కి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ సమావేశంలో సదస్సు కన్వీనర్ డా. జగన్ సదస్సు లక్ష్యాలను వివరించారు. కార్యక్రమంలో ఉన్నత విద్యా మండలి జాయింట్ డైరెక్టర్ రాజేందర్ సింగ్,హయ్యర్ ఎడ్యూకేషన్ చైర్మన్ మహమూద్, ప్రొ. మాణిక్యాంబ, ప్రొ.వేణు గోపాల్ రెడ్డి, బాలీజీ సింగ్, డా. దత్త, డా.శ్యాం సుందర్, డా.సంగీత, డా. అజయ్, డా. బ్రిజేష్, డా. స్వప్న, డా. సీతారాం, డా. బండి రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆచార్య మోహన్ సింగ్ సాహితీ సృజనపై వచ్చిన పుస్తకాలను ఆవిష్కరించారు.

# కన్నతండ్రే కాలయముడు

## కూతురును కామకోరిక తీర్చమని వేధించిన మూర్ఖుడు

## ఒప్పుకోకపోవడంతో హత్యచేసిన కసాయి

## నిందితుని అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించిన పోలీసులు



తండ్రి నరేశ్ (ఫైల్)

**శేరిలింగంపల్లి, జూన్ 19 ప్రభాతవార్త:** కన్నతండ్రే కూతురి పాలిట కాలయముడయ్యాడు. సెల్‌ఫోన్‌లో నీలిచిత్రాలను తిలకిస్తూ కామోద్రేకానికి గురై కన్నుమిన్ను కానకుండా కన్నకూతురిపైనే పశువులా ప్రవర్తించాడు. తన కామకోరికను తీర్చాలని కూతురిని వేధించటంతో ఆమె నిరాకరించటంతో రాక్షసుడైన ఆ తండ్రి కూతురిని బండరాయితో తలపై మోది కిరాతకంగా హతమార్చాడు. ఈ ఘటన మియాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని నడిగడ్డ తాండలో జరిగింది. సంఘటనకు సంబందించి మియాపూర్ ఏసీపీ నర్సింహారావు వివరాలను వెల్లడించారు. మహబూబాబాద్ జిల్లా మఱ్ఱి పెడా మండలం లక్ష్మాతండాకు చెందిన బానోతు నరేశ్, శారద దంపతులకు ఒక కుమారుడు, కూతురు వసంత (13) ఉన్నారు. ఈనెల 1వ తేదిన స్వగ్రామం నుంచి నగరానికి వచ్చి మియాపూర్ నడిగడ్డ తాండాలో ఉంటూ జిప్టోలో నరేశ్ పనిచేస్తున్నాడు. భార్య శారద ఇళ్లలో పనిచేస్తుంది. వసంత 7వ తరగతి చదువుతుంది. ఇదిలా వుండగా ఈనెల 7వ తేదిన ఉదయం తండ్రి నరేశ్, తల్లి శారద పనులకు వెళ్లారు. నడిగడ్డ తాండలో ఇంట్లో ఉండేందుకు బాలిక వసంతకి ఇష్టం లేకపో వడం, ఇంటి దగ్గర అన్నతో గొడవపడి ఇంటి నుంచి బయటకు వెళ్లిపోయింది. కొంత సమయం తరువాత ఇంటి పక్కన ఉన్న వారు నరేశ్‌కు ఫోన్ చేసి కూతురు వసంత ఇంటి నుంచి బయటకు వెళ్లిందని సమాచారం ఇచ్చారు. తండ్రి ఇంటికి వచ్చి కూతరు కోసం గాలించగా నడిగడ్డ తాండా సమీపంలోని మార్గమధ్యలో కనిపించటంతో వసంతను తన ద్విచక్ర వాహనం ఎక్కించుకుని తన తల్లి శారద వద్దకు వెళదామని బయలుదేరారు. హెచ్‌డిఎఫ్‌సి రోడ్డు వెంబడి వసంతను తీసుకెళ్లిన నరేశ్ మార్గమధ్యలో కాళిమాత దేవాలయం వద్ద యూటర్న్ తీసుకుని నడగడ్డ తాండ ఎదురుగా ఉన్న రోడ్డుపై ద్విచక్రవాహనం నిలిపాడు. అక్రమంలో వంట చేయటానికి కట్టెలు తీసుకుందామని కూతురితో చెప్పి అక్కడే ఉన్న నిర్జన ప్రదేశంలోని చెట్ల పొదల్లోకి వసంతను తీసుకెళ్లాడు. కొంత దూరం వెళ్లాక చెట్ల పొదల్లో తన కామకోరికలను తీర్చాలని నరేశ్ కూతురిని ఒత్తిడి చేయగా అమె నిరాకరించింది. అమ్మకు చెబుతానని గట్టిగా అరవటంతో వసంత తల వెంట్రుకలను పట్టుకుని కొట్టగా ఆమె కిందపడి ముక్కులో నుంచి రక్తం వచ్చింది. బాలిక బతికి ఉంటే ఇంట్లో చెబుతుందనే ఉద్దేశంతో అక్కడే ఉన్న బండరాయితో బాలిక తలపై కొట్టి అతి కిరాతకంగా హత్యచేసి ద్విచక్రవాహనంపై అక్కడి నుంచి ఉడాయించాడు. అయితే మరికొద్ది సేపటి తరువాత వచ్చి బాలిక చనిపోయిందో లేదోనని మళ్లీ వచ్చి చూసి వెళ్లాడు. కూతురుని తీసుకుని వెళ్లడం తిరిగి ఒక్కడే రావడం అన్ని సీసీ కెమారాల్లో రికార్డయ్యాయి. నరేశ్ ఇంటికి వెళ్లి షర్టు మార్చుకుని భార్య దగ్గరకు వెళ్లి కూతురు వసంత ఇంటి నుంచి వెళ్లిపోయిందని, కనిపించటం లేదని చెప్పి కొత్తనాటకమాడాడు. మియాపూర్ పోలీస్‌స్టేషన్‌లో తన కూతురు అదృశ్యమైందని కేసు నమోదు చేశారు. ఈ మేరకు పోలీసులు ఈనెల 7వ తేదిన బాలిక కిడ్నాప్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ నేపథ్యంలోనే ఈనెల 13వ తేది రాత్రి సమీపంలో నడిగడ్డ తాండ సమీపంలోని చెట్ల పొదల్లో దుర్వాసన వస్తుందని స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న మియాపూర్ పోలీసులు హుటాహుటిన సంఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించగా మృతదేహం పూర్తిగా కుళ్లిపోయి దుర్వాసనతో గుర్తుపట్టని స్థితిలో ఉంది. కాగా మృతదేహంపై ఉన్న దుస్తులు, వస్తువుల ఆధారంగా బాలిక వసంత మృత దేహంగా పోలీసులు గుర్తించి వారి తల్లిదండ్రులకు సమాచారం అందించారు. కేసు దర్యాప్తులో భాగంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ రోడ్డులో ఉన్న సీసీ కెమారాలను పరిశీలించగా నరేశ్ తన కూతురు వసంతను ద్విచక్ర వాహనంపై తీసుకెళ్లినట్లు రికార్డయ్యాయి. చెట్ల పొదల్లోకి తీసుకెళ్లటం తిరిగి కూతురుని తీసుకురాకపోవడం కెమారాల్లో సదరు దృశ్యాలు రికార్డవటంతో అది గమనించిన పోలీసులు నరేశ్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా తన కూతురిని తానే హత్య చేసినట్లు పోలీసుల ముందు లొంగిపోయాడు. దీంతో పోలీసులు అతనిని అరెస్ట్‌చేశారు.

# నాణ్యమైన వైద్యులను అందించడమే ప్రభుత్వ లక్ష్యం

## వైద్య విద్యకు తెలంగాణ బెస్ట్ డెస్టినేషన్‌గా గుర్తింపు తెస్తాం

## వైద్యరంగంలో ప్రక్షాళనకు శ్రీకారం చుట్టాం

## ప్రైవేట్ వైద్య కళాశాలల యాజమాన్యాలతో సమావేశంలో మంత్రి దామోదర



బుధవారం సచివాలయంలో ప్రైవేట్ వైద్యకళాశాలల యాజమాన్యంతో మంత్రి రాజనరసింహ

**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త :** తెలంగాణలో నాణ్యమైన వైద్యులను అందించడమే ప్రభుత్వ లక్ష్యమనీ, రాష్ట్రాన్ని వైద్య విద్యకు బెస్ట్ డెస్టినేషన్‌గా తీర్చిదిద్దుతామని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మ అన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ వైద్య విద్య కళాశాలలతో పాటు డెంటల్ కాలేజిలలో మెరుగైన వైద్య విద్యను అందించేందుకు చర్యలు చేపట్టామని వెల్లడించారు. బుధవారం తెలంగాణ సచివాలయంలో రాష్ట్రంలోని ప్రైవేట్ వైద్య విద్య కళాశాలల యాజమాన్యాలు, డీన్‌లు, ప్రిన్సిపాల్‌లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వైద్య విద్య డైరెక్టర్ డా.వాణి, స్పెషల్ ఆఫీసర్ డా.విమల థామస్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర మాట్లాడుతూ రాష్ట్రంలో నాణ్యమైన వైద్యులను అందించడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో శ్రీకారం చుట్టామన్నారు. వైద్య రంగంలో ప్రక్షాళన చేయడంతో పాటు పూర్వ వైభవం తీసుకొస్తామన్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వ, ప్రైవేట్ వైద్య విద్య కళాశాలలతో పాటు డెంటల్ కాలేజ్‌లలో మెరుగైన వైద్య విద్యను అందించేందుకు చర్యలు చేపట్టామనీ, ప్రభుత్వం మెరుగైన వైద్య విద్య అందించేందుకు అధిక ప్రాధాన్యం ఇస్తుందనీ, అలాగే,, ప్రజా ఆరోగ్య భద్రతకు పెద్దపీటను వేస్తుందని స్పష్టం చేశారు. ప్రైవేట్ వైద్య విద్య, డెంటల్ కళాశాలల యజమానులు చేసిన పలు విజ్ఞప్తులపై సానుకూలంగా స్పందించడంతో పాటు ఆయా కళాశాలల్లో మెరుగైన బోధన అందించేలా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. గతంలో ఉస్మానియా, గాంధీ, కాకతీయ మెడికల్ కళాశాలల్లో వైద్య విద్య పూర్తి చేసుకున్న వైద్యులకు ఎంతో గౌరవం ఉండేదన్నారు. అదే విధంగా రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో మెరుగైన వైద్య విద్యను అందిస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 28 ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో 3690 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులో ఉన్నాయనీ, అలాగే, ప్రైవేట్ యాజమాన్యంలో 28 మెడికల్ కళాశాలల్లో 4600 ఎంబీబీఎస్ సీట్లు ఉన్నాయన్నారు. పాదర్శకంగా నిరంతర పర్యవేక్షణలో వైద్య విద్య బోధన జరిగేలా కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు.

ఏఐబిఎస్ విధానం అమలులో కొన్ని కళాశాలల్లో అవకతవకలు జరుగుతున్నట్లు తన దృష్టికి వచ్చిందనీ, అలాంటి చర్యలను ఉపేక్షించేది లేదని మంత్రి దామోదర స్పష్టం చేశారు.

# సంపద సృష్టించి సంక్షేమం అమలుచేస్తాం

## మహిళలకు లక్షకోట్లు వడ్డీలేని రుణాలు

## రాహుల్‌గాంధీ జన్మదినం సందర్భంగా కోమటిరెడ్డి రక్తదానంకు హాజరైన ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క

**హైదరాబాద్, జూన్ 19,ప్రభాతవార్త:** అప్పులచేసి సంపద సృష్టిస్తాం, ఆ సంపద ద్వారా సంక్షేమం పథకాలు అమలు చేస్తాం అని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. గాంధీభవన్‌లో బుధవారం రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా రోడ్లు భవనాలు శాఖమంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి రక్తదానం చేసే కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగాహాజరైనారు. కాంగ్రెస్ యూత్ అద్యక్షుడు శివసేనారెడ్డి ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని లాంఛనంగా ఉపముఖ్యమంత్రి లాంఛనంగా ప్రారంభించి అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ మహిళా సంఘాలకు ఐదు సంవత్సరాలలో లక్ష కోట్ల వడ్డీలేని రుణం మహిళలకు అందిస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీబలోపేతం కోసం పనిచేశారని వారి జాబితా హైకమాండ్ వద్ద ఉందని వారికి త్వరలోనే గుర్తింపు లభించి మంచి పదవులు కూడా వస్తాయని భట్టి ఆశాభావం వ్యక్తం చేశారు. రైతులకు రుణమాఫి చేయాలనే ఎన్నికల హామికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎవరికి ఎలాంటి అనుమానం ఉండకూడదని అన్నారు. దేశంలో కులగణన బిజెపి చేపట్టాలని అనంతరం వనరులు పంపిణీ చేయాలని ఆయన కోరారు. పాలనలో అణగారిన వర్గాలను భాగస్వాములు చేయాలని భట్టి కోరారు. మేడిగడ్డలో ఇసుక మేటను తొలగించాక మరమ్మతులు ప్రారంభం అవుతాయని ఉపముఖ్యమంత్రి తెలిపారు. కేంద్ర బడ్జెట్ ఆధారంగా రాష్ట్ర బడ్జెట్ రూపొందిస్తామని తెలిపారు. జగదీష్ రెడ్డి అసెంబ్లీలోనే విద్యుత్ కొనుగోళ్ళపై న్యాయ విచారణ జరుపాలని కోరారు అని ఎందుకు ఆందోళన చెందుతున్నారని ఆరోపించారు. రాహుల్‌గాంధీ దేశ సంపద జనాభా దామాషాగాపంచాలని ఎన్నికల ముందు పాదయాత్ర చేశారని తెలిపారు. రాహుల్‌గాంధీ జన్మదినం పురస్కరించుకొని మనం భారత్‌జోడో, భారత్‌న్యాయ్‌యాత్ర ఉద్దేశాలను ఆచరణ కోసం పునరంకితం కావాలని కార్యకర్తలను కోరారు.

**రాహుల్‌పై 140 కోట్ల భారతీయుల ఆశిస్సులు : మహేష్ కుమార్‌గౌడ్** రాహుల్‌గాంధీ పై 140 కోట్ల భారతీయు ఆశిస్సులు ఉన్నాయని దేశంలో విచ్ఛిన్నకర శక్తుల ఆటలకు కొనసాగకుండా ఆయన నాయకత్వం బలోపేతం చేయాలని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. గాంధీ కుటుంబం ప్రాణత్యాగం వల్లే దేశం అభివృద్ధి చెందినదని ఆయన అన్నారు. ప్రధానమంత్రి అవడానికి అర్హత ఉండి పదవిని త్యాగం చేసిన గొప్పవ్యక్తి సోనియాగాంధీ అనిఆయన అన్నారు. ప్రజలను రెచ్చగొట్టి విద్వేషాలు సృష్టించి మోడీ అధికారంలోకి వచ్చారని ప్రేమను పంచాలని త్యాగాల పునాదులపై రాహుల్ గాంధీ దేశం కోసం పోరాడుతున్నారని ఆయన అన్నారు. రాహుల్‌పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన ఆశయాల సాధన కోసం కార్యకర్తలు పునరంకితం కావాలని ఆయన పిలుపు నిచ్చారు. దేశం అఖండంగా ఉండాలని తపించిన రాజీవ్ గాంధీ ఇందిరాగాంధీ విచ్ఛిన్నకశక్తులకుబలైనారని దేశంలో హింస పాదోలడానికి రాహుల్ కృషిచేస్తున్నారని అన్నారు.

**రాహుల్‌కు శుభాకాంక్షలు తెలిపిన మధుయాష్కీ** టిపిసిసి క్యాంపెయిన్ కమిటి చైర్మన్ మధుయాష్కీ ఢిల్లీలో రాహుల్‌గాంధీని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్ఛం ఇచ్చారు. రాహుల్‌గాంధీ దేశంకు దిక్సూచి అని మధుయాష్కీ కొనియాడారు. దేశానికి రాహుల్ సార్థ్యం వహించే రోజు వస్తదని ఆశాభావం వ్యక్తంచేశారు.

# సుమారు 10వేల మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు

## పదోన్నతులపై కోర్టుకెళ్లిన కొందరు ఉపాధ్యాయులు

## ఎన్‌సీటీఈ నిబంధనలు అమలు చేయాలని కోర్టు సూచన

## నిబంధనల మేరకే పదోన్నతులు ఇస్తున్నామని కోర్టుకి చెప్పిన ప్రభుత్వం

**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో గత కొద్దిరోజులుగా ప్రభుత్వ, స్థానిక సంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకి పదోన్నతులను ఇస్తున్నారు. రాష్ట్రంలో రెండు మల్టీజోన్లు ఉన్న నేపథ్యంలో మల్టీజోన్-1లో షెడ్యూల్ ఒకరకంగా.. మల్టీజోన్-2లో మరో రకంగా జారీ చేశారు. ఈ నేపథ్యంలో మల్టీజోన్-1లో ఉన్న మొత్తం 19 జిల్లాల్లో ఇప్పటి వరకు సుమారు 10వేల మందికి పదోన్నతులను కల్పించినట్టు తెలుస్తోంది. అయితే పదోన్నతుల్లో భాగంగా ఎస్‌జీటీ నుంచి స్కూల్ అసిస్టెంట్స్(ఎస్‌ఏ)గా పదోన్నతి పొందడంపై కొందరు కోర్టును ఆశ్రయించారు. ఎస్‌జీటీలకి టెట్ అర్హత లేకున్నా ఎస్‌ఏలుగా పదోన్నతులు ఇస్తున్నారని ఇది ఎన్‌సీటీఈ నిబంధనలకు విరుద్ధమని కోర్టును ఆశ్రయించారు. అందుకు ప్రభుత్వం ఎన్‌సీటీఈ నిబంధనలు 2011 తరువాత నుంచి అమలులోకి వస్తాయని.. అంతకంటే ముందు 1995 నుంచి 1998 మంది ఎస్‌జీటీలుగా చేరిన వారికి పదోన్నతులకి టెట్ అవసరం లేదని.. ఉన్నందున నిబంధనల మేరకే పదోన్నతులను కల్పిస్తున్నట్టు ప్రభుత్వం కోర్టుకి తెలిపింది. ఈ నేపథ్యంలో ఎస్‌జీటీ నుంచి ఎస్‌ఏలుగా సుమారు 8 వేల మంది మంది పదోన్నతులు పొందారు. ఎస్‌టీజీల నుంచి ఎస్‌ఏలుగా పదోన్నతులు పొందిన వారిలో పండిట్స్, పీఈటీలు కూడా ఉన్నారు. అయితే రాష్ట్రంలోని మల్టీజోన్-2లో ఉన్న 14 జిల్లాలకి సంబంధించిన పదోన్నతుల ప్రక్రియను కూడా అధికారులు కొనసాగిస్తున్నారు. మల్టీజోన్-2లోని ఉపాధ్యాయులకి కూడా రెండు, మూడు రోజుల్లో పదోన్నతుల ప్రక్రియ పూర్తయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## అంగన్వాడీ పాఠశాలలుగా కేంద్రాలు

**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** అంగన్వాడీ కేంద్రాలను పూర్వ ప్రాథమిక పాఠశాలలు (ప్రీ స్కూల్స్)గా బలోపేతం చేసేందుకు మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ కార్యాచరణ రూపొందించింది. ఈ విద్యా సంవత్సరం నుండే అమలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఈ మేరకు సూపర్‌వైజర్లకు అధికారులు శిక్షణ ఇస్తున్నారు. పిల్లల్లో క్రమశిక్షణతో పాటు, తారతమ్యం లేకుండా ఉండేలా యని ఫాం అమల చేయనుంది. దీనికి సంబంధించి జిల్లాల్లో ప్రభుత్వపాఠశాలల ప్రాంగణంలో నిర్వహిస్తున్న అంగన్వాడీ కేంద్రాలను పూర్వ ప్రాథమిక పాఠశాలలుగాఎంపిక చేశారు. వీటిల్లో నిబంధనల ప్రకారం మర్పులు చేస్తున్నారు.

## నాణ్యమైన 8 వంగడాల విడుదల

**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** రైతులకు అనువుగా ఉండేలా వివిధ పంటలకు చెందిన 8 కొత్త వంగడాలు అందుబాటులోకి వచ్చాయి. తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం సృష్టించిన ఈ నాణ్యమైన వంగడాల్లో వరి, మొక్కజొన్న, రాగి, జొన్న రకాలకు చెందిన నాణ్యమైన వంగడాలు ఉన్నాయి.

## పాత అప్పుల కోసం రూ.38 వేల కోట్లు ఖర్చు

**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన అప్పుల భారం ఇప్పుడు కాంగ్రెస్ సర్కార్‌కు భరించాల్సి వస్తోంది. ఈ ఆరున్నర నెల కాలంలో పాత అప్పులు, వడ్డీల చెల్లింపు కోసం 38,040 కోట్ల రూపాయలను ప్రస్తుత ప్రభుత్వం చెల్లించింది. ఇదే సమయంలో కొత్తగా తీసుకున్న అప్పు 25,118 కోట్ల రూపాయలుగా తేలింది.

# ఎపిలో పంచాయతీరాజ్ వ్యవస్థ ఇక బలోపేతం

## మంత్రిగా అధికార బాధ్యతలు స్వీకరించిన పవన్ కల్యాణ్



బుధవారం ఎపి డిప్యూటీ సిఎంగా బాధ్యతలు స్వీకరించిన పవన్ కల్యాణ్

**విజయవాడ,జూన్19,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామీణ స్థానికసంస్థలను ,పంచాయతీరాజ్ శాఖను అత్యంత శక్తివంతంగా తీర్చిదిద్దుతామని ఎపి ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు. పంచాయతీ రాజ్ శాఖలో వినూత్నమైన మార్పులు తీసుకుని వస్తామన్నారు. అడవుల విస్తరణ, పర్యావరణ పరిరక్షణ, శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాష్ట్రాన్ని సమర్దవంతంగా ముందుకు నడిపిస్తామన్నారు. ఉప ముఖ్యమంత్రి హోదాలో పవన్ కల్యాణ్ తన నిర్దేశిత శాఖలమంత్రిగా బాధ్య తలు స్వీకరించారు. అనంతరం పలు దస్త్రాలపై ఆయన సంతకాలు చేసారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకానికి ఉద్యానవన పనులను అనుసంధానించే నిధులు మంజూరు దస్త్రంపై, గిరిజన గ్రామాల్లో పంచాయతీ భవనాల నిర్మాణ డాక్యుమెంట్లుపై ఆయన సంతకాలు చేసారు. ఈ సందర్భంగా తమ మంత్రిత్వశాఖలో పనులు అమలులో జాప్యం జరుగకూడదన్నారు. ప్రతి అంశం విషయంలోను అధికారులు పూర్తి నిబద్ధ తతో వ్యవహరించాలన్నారు. గ్రామీణాభివృద్ధికి మనం ప్రాధాన్యతను ఇస్తున్నామంటే, ఎక్కడెక్క ఏ అవసరత ఉందో ముందుగానే మనకు కచ్చితమైన సమాచారం ఉండాలన్నారు. అవినీతి లేని రీతిలో పారదర్శకతతో మనం పనిచేయాలన్నారు. గ్రామీణ ప్రజలకు ఉపాధి లేదనే మాట రాకూడదన్నారు. ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని ఉపాధి హామీ పథ కంతో అనుసంధానం చేయాలన్నారు. పనిదినాల హెచ్చింపు, గ్రామీణ ప్రాంతాల్లో మంచినీటి సమస్య తలెతకుండా సవాల్‌గా స్వీకరించి పరిష్కరించాలన్నారు. పట్ల పూర్తి సంతృప్తితో ఉన్నా నన్నారు. తనకు కేటాయించేశాఖలపైఅధ్యయనం చేసి ప్రజలకుమెరుగైన సేవలకు కృషి చేస్తానన్నారు.

## దావ్లో రచనకు కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కారం

## తెలంగాణ రాష్ట్రానికి దక్కిన గౌరవం: సిఎం రేవంత్ ట్వీట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్19:** కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కారం 2024ను యువకవి,రచయిత రమేష్ కార్తీక్ నాయక్‌కు అందించినట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ట్విట్టర్ వేదికగా ప్రత్యేక ట్వీట్ చేశారు. పిన్న వయసులో 'ధావ్లో' రచనకు కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కారం పొందిన నిజామాబాదన జిల్లాకు చెందిన రమేశ్ కార్తీక్ నాయక్‌కు అభినందనలు. ఈ అవార్డు గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలకు మాత్రమే కాదు, తెలంగాణ రాష్ట్రానికి ఇది గొప్ప గౌరవమని అన్నారు. కార్తీక్ భవిష్యత్తులో మరిన్ని మంచి రచనలు చేసి సాహిత్య రంగంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సిఎం ఆకాంక్షించారు. రమేశ్ కార్తీక్ నాయక్ సాధారణ వ్యవసాయ కుటుంబానికి చెందినవాడు, మోజిరామ్, సెవంతబాయి దంపతులకు రమేశ్ నాయక్ మొదటి సందానం. డిసెంబర్ 14,1997లో జన్మించిన ఆయన కథలు, వచన కవిత్వం, తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో అనువాద రంగాల్లో చిన్నతనంలోనే సాహితీ వేత్తగా గుర్తింపు పొందారు. రమేష్ కార్తీక్ నాయక్ రచనలు ఒక్కొక్కటి ప్రజాదరణ పొందాయి. 2014లో తొలి కవితా సంపుటిని ప్రారంభించిన రమేశ్ తాను సేకరించిన సంఘటనలు, వ్యక్తులు, ఎన్నో విషయాలు తెలుసుకుని తొలి రచన పూర్తి చేశారు. అంతేగాక గిరిజన బతుకులు, వెతలనే కవితలు, కథలుగా చెప్పాలనుకున్నాడు. కాగా, రమేశ్ రాసిన బల్దేర్ బండి కవితా సంపుటి 2018లో ప్రచురితం కాగా, 2019 జనవరిలో రవీంద్రభారతిలో పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని తెలంగాణ భాషా, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇక ఈ వచన కవితా సంపుటి సాహితీ ప్రియులను ఎంతగానో ఆకట్టుకున్నది. దీంతో ఇంగ్లీష్, హిందీ, కన్నడ, మలయాళం, బంగ్లా భాషల్లోకి అనువావదమైంది.

## దుబాయ్, థాయ్‌లాండ్, కాంబోడియా దేశాల్లో

# సైబర్ నేరగాళ్లకు భారత్ సిమ్ కార్డులు

## ముగ్గురు అరెస్టు చేసిన సైబర్ సెక్యూరిటీ బ్యూరో

## 113 సిమ్ కార్డులు, మూడు సెల్‌ఫోన్లు జప్తు

**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** దుబాయ్‌తో పాటు థాయ్‌లాండ్, కాంబోడియా దేశాలలో స్థావరాలు ఏర్పాటు చేసుకుని భారత్‌లోని ప్రజలను లక్ష్యంగా చేసు కుంటూ సైబర్ నేరాలకు పాల్పడుతున్న నేరగాళ్లకు భారత్‌కు చెందిన పలు కంపెనీల సిం కార్డులను వేల సంఖ్యలో అందజేస్తున్న ముగ్గురు స్థానిక నేరస్తులను తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా నిందితుల వద్ద నుంచి 113 సిం కార్డులతో పాటు మూడు సెల్ ఫోన్‌లను జప్తు చేశారు. దీ నికి సంబంధించిన వివరాలను సైబర్ సెక్యూరిటీ బ్యూరో చీఫ్ శిఖా గోయల్ బుధవారం మీడియాకు వెల్లడించారు. నగరంలోని జగద్గిరిగుట్టకు చెందిన షేక్ సుభాని (26), జీడిమెట్లలోని నవీన్ (22), ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌కు చెందిన ప్రేం కుమార్ అలియాస్ మైఖెల్ ఊరఫ్ మైక్ టైసన్ (24) కొంత కాలంగా జంట నగరాలతో పాటు శి వార్లలో తమకు తెలిసిన వ్యక్తులు ముఖ్యంగా మురికివాడల్లో వుండే వారి వ్యక్తుల పేరిట సిం కార్డులు, బ్యాంకు ఖాతాలు, పాస్ బుక్కులు తీసుకుని వాటిని భారత్‌లో వుండే సైబర్ నేరగాళ్లకు చేరవేసి అక్కడి నుంచి దుబాయ్‌లో వుండేసైబర్ నేరగాళ్లకు పంపుతున్నారు. వీరి అనుచరులు కొందరు దేశ వ్యాప్తంగా అనేక ప్రాంతాలలో వు ండే బస్తీలలో ఇదే తరహాలో అమాయకులు ఆశచూపి వారి పేరిట సిం కార్డులు, బ్యాంకు ఖాతాలు, పాస్ పుస్తకాలు తీసుకుని వాటిని కూడా సైబర్ నేరగాళ్లకు అంద జేస్తున్నారు. ఈ రాకెట్‌కు సూత్రధారి దుబాయ్‌లో వుండే విజయ్ అనే మరో నేరగాడు. ఇతగాడు ఉత్తరప్రదేశ్ నుంచి భారీగా సిం కార్డులను సేకరిస్తున్నాడని తేలింది. విజయ్ చైనాకు చెందిన గోల్‌మాల్ కంపెనీల తరపున పనిచేస్తూ భారత్‌లోని అమాయకులను ముంచుతున్నాడు. ఒక్కో సిం కార్డును ఈ ముఠా 500 రూపాయలకు కొంటూ 1500రూపాయల నుంచి మూడు వేల రూపాయల వరకు అమ్ముతోంది. అనంతరం ఈ సింకార్డులను థాయ్‌లాండ్, కాంబోడియాలలో వుంటూ సైబర్ నేరాలకు పాల్పడే వారి వద్దకు చేరుతున్నాయి. ఈ గోల్‌మాల్ రాకెట్‌పై భిన్నకోణాల్లో విచారించిన సైబర్ సెక్యూరిటీ బ్యూరో పోలీసులు బుధవారం నాడు సుభాని, నవీ న్, మైఖెల్‌లను అరెస్టుచేసి వారి వద్ద నుంచి 113 సిం కార్డులు, మూడు సెల్‌ఫోన్లు జప్తు చేశారు. ఈ కేసులో పరారీలో వున్న ఇతర నిందితుల కోసం గాలింపు జరుగుతోంది.

## నేషనల్ స్పేస్ సొసైటీ-యుఎస్‌ఏ డిబేట్స్-2024లో శ్రీచైతన్య స్కూల్ విన్నర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్19:** నేషనల్ స్పేస్ సొసైటీ-యుఎస్‌ఏ వారు నిర్వహించిన స్పన్(ఎస్‌పియుఎన్) డిబేట్స్-2024లో శ్రీచైతన్య స్కూల్ విన్నర్‌గా నిలిచి కొత్త రికార్డు నెలకొల్పింది. ప్రపంచ వ్యాప్తంగా 9 దేశాల నుంచి 100 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీలో నలుగురు విద్యార్థులు ఫైనల్‌కు క్వాలిఫై కాగా అందులో విద్యార్థులు గెలుపొందారు. వారిలో ఒకరు శ్రీచైతన్య విద్యార్థి, ఫైనల్‌కు చేరుకున్న నలుగురిలో ఒక్కరు మాత్రమే ఇండియా నుంచి వెళ్లగా ఆ ఒక్కరూ శ్రీచైతన్య విద్యార్థే. ప్రపంచంలో శ్రీచైతన్య స్కూల్ మాత్రమే ఈ పోటీలో నాలుగుసార్లు విజయం సాధించింది. ప్రపంచంలో మరే ఇతర స్కూల్ ఈ ఘనతను సాధించలేకపోయింది (2018లో రన్నర్స్, 2019లో విన్నర్స్, రన్నర్స్, 2020లో రన్నర్స్, 2024లో విన్నర్స్) ఈ పోటీలను గత ఏడు సంవత్సరాలుగా నిర్వహిస్తుండగా శ్రీచైతన్య స్కూల్ నాలుగుసార్లు విజయాన్ని సాధించి ఒక కొత్త ప్రపంచ రికార్డు నెలకొల్పింది. అంతరిక్షంలో మానవ ఆవాసాల స్థాపనకు కృషి చేస్తున్న అమెరికా వారి నేషనల్ స్పేస్ సొసైటీ ఎస్‌పి యుఎన్ డిబేట్స్-2024 స్పేస్ పాలసీ, యునివర్సిలైజేషన్ అనే విషయంపై డిబేట్ పోటీలను స్కూల్ విద్యార్థులకు నిర్వహించింది. ఈ పోటీలకు ప్రపంచంలోని 9 దేశాల నుంచి 100 మందికి పైగా విద్యార్థులు పాల్గొనగా వారిలో శ్రీచైతన్యకు చెందిన విద్యార్థులు 12 మంది ఎంపికయ్యారు. బెలారస్, ఇండియా, మెక్సికో, పెరూ, రొమేనియా, సిరియా, సౌత్ కొరియా, టర్కీ, యుఎస్‌ఏల నుంచి ఇద్దరు విద్యార్థులతో కూడిన 10 టీములు ఫైనల్‌కు ఎంపిక అయ్యారు. ఈ 10 టీములలో 2 టీములు ఇండియా నుంచి పాల్గొనగా ఈ రెండు టీములు శ్రీచైతన్య స్కూలుకు చెందినవే. ఎస్‌పి యుఎన్ డిబేట్స్ 2024లో శ్రీచైతన్య స్కూల్ విజేతగా నిలవడం ఇది నాలుగవ సారి. మే 10 నుంచి 26 వరకు 16 సెషన్లతో కూడిన డబుల్ ఎలిమినేషనన డిబేట్లు జరిగాయి. మే 26, 2024న జరిగిన, ఫైనల్ డిబేట్‌లో శ్రీచైతన్య స్కూలుకు చెందిన విద్యార్థి మాత్రమే ఇండియా నుంచి పాల్గొని విజేతగా నిలిచాడు. ఈ సందర్భంగా శ్రీచైతన్య స్కూల్ డైరెక్టర్ సీమ విజేతగా నిలిచిన శ్రీచైతన్య స్కూల్ విద్యార్థిని, శ్యామాశ్రీని, ఆమె తల్లిదండ్రులను, టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్‌ను అభినందించారు. ఈ చారిత్రాత్మకమైన విజయంతో నేషనల్, ఇంటర్నేషనల్ స్థాయి ఒలింపియాడ్‌లలో శ్రీచైతన్యకు తిరుగులేదని మరొకసారి నిరూపితమైందని ఆమె అన్నారు.

## ఢిల్లీలో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, జయంత్‌తో పొన్నం భేటీ

## తెలంగాణ అభివృద్ధికి సహకరించాలని వినతి

**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త :** రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, జయంత్ చౌధరితో బుధవారం భేటీ అయ్యారు. బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డితో ఆయన కార్యాలయంలో సమావేశమై తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం నుండి అన్ని రకాలుగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, కేంద్ర మంత్రి జయంత్ సింగ్ చౌదరితో పొన్నం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. 15వ లోక్‌సభలో పొన్నంకు సహచర ఎంపీగా ఉన్న జయంత్ తెలంగాణ ఉద్యమం సమయంలో సహకరించారని గుర్తు చేశారు. ప్రస్తుతం కేంద్ర స్కిల్ డెవలప్‌మెంట్, ఎంటర్‌ప్రెన్యూర్ మంత్రిగా ఉన్న జయంత్‌ను తెలంగాణ యువత అభివృద్ధికి సహకరించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రానికి నిరుద్యోగ యువతకు స్కిల్ డెవలప్‌మెంట్ కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని ఈ సందర్భంగా పొన్నం ఆయనకు విజ్ఞప్తి చేశారు.

కాగా, ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మంత్రి పొన్నంకాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు, సంపత్ కుమార్‌తో కలసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

# నేడు రాష్ట్రానికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, జూన్ 19 ప్రభాతవార్త:** కేంద్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత కిషన్‌రెడ్డి మొదటి సారిగా హైదరాబాద్ నగరానికి వస్తున్నారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేశారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డితో పాటు హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్ సైతం పార్టీ కార్యాల యానికి వస్తున్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సాయంత్రం 4గంటలకు బేగంపేట విమానశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి ర్యాలీగా బయలు దేరి సాయంత్రం 5.30గంటలకు పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. పార్టీ కార్యాలయంలో కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌తో పాటు కొత్తగా ఎంపిక అయిన ఎంపిలకు ఘనస్వాగతం పలికేందుకు పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు.

## తెలంగాణ ఉద్యోగులను వెంటనే రిలీవ్ చేయండి

## ఏపీ ప్రభుత్వానికి టీఎన్‌జీవో విజ్ఞప్తి

**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** తెలంగాణ ఆంధ్రప్రదేశ్‌లో పనిచేస్తున్న తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఉద్యోగులు కమల్‌నాథన్ కమిటీ ద్వారా ఏపీకి కేటాయించిన 144 మంది ఉద్యోగులను తిరిగి తమ రాష్ట్రానికి పంపవలసిందిగా ఏపీ ప్రభుత్వానికి టీఎన్‌జీవో బుధవారం విజ్ఞప్తి చేసింది. ఇప్పటికే ఏపీ ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత శుక్రవారం లేఖ రాసిన నేపథ్యంలో గురువారం టీఎన్‌జీవో నేతలు ఏపీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్టు సంఘం రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీబ్ తెలిపారు. టీఎన్‌జీవో అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, ఎం సత్యనారాయణగౌడ్, కోశాధికారి రామినేని శ్రీనివాసరావు తదితరులు వినతిపత్రం సమర్పించారు.

# 'ప్రభుత్వ జూనియర్ కళాశాల' గ్రాండ్ రిలీజ్

ప్రణవ్‌ప్రీతం, షాజ్ఞశ్రీ వేణున్ జంటగా నటిస్తున్న సినిమా 'ప్రభుత్వ జూనియర్ కళాశాల పుంగనూరు - 500143' ఈ చిత్రాన్ని ఓ యదార్థ సంఘటన ఆధారంగా రూపొందించారు డైరెక్టర్ శ్రీనాథ్ పులకురం. బ్లాక్ ఆంట్ పిక్చర్స్ బ్యానర్‌పై కొవ్వూరి అరుణ సమర్పణలో భువన్‌రెడ్డి కొవ్వూరి నిర్మాతగా వ్యవహరించారు.



ఇంటర్మీడియట్ టీనేజ్ లవ్‌స్టోరీగా ఈ సినిమా తెరకెక్కింది. సెన్సార్ నుంచి యూ.ఏ సర్టిఫికేట్ అందుకున్న 'ప్రభుత్వ జూనియర్ కళాశాల పుంగనూరు - 500143' సినిమా ఈ నెల 21న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది. తాజాగా ఈ చిత్ర గ్రాండ్ రిలీజ్ ప్రెస్ మీట్‌ను హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు శ్రీనాథ్ పులకురం మాట్లాడుతూ, 'ప్రభుత్వ జూనియర్ కళాశాల పుంగనూరు -500143' సినిమా ఈనెల 21న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వస్తోంది. ఆ రోజు మా జీవితాల్లో ఒక బిగ్ డే అనుకోవాలి. ఎన్నో ఇబ్బందులు దాటి మా సినిమాను రిలీజ్ వరకు తీసుకు రావడమే పెద్ద విజయంగా భావిస్తున్నాం. ఇది అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చే సినిమా. యువత, ఫ్యామిలీ అందరూ చూడొచ్చు. ట్రైలర్‌లో మీరు సినిమా క్వాలిటీ ఎంత బాగుందో చూశారు. మేము క్వాలిటీ కాంప్రమైజ్ కాకుండా 'ప్రభుత్వ జూనియర్ కళాశాల పుంగనూరు -500143' సినిమా తెరకెక్కించాం. మూవీ మీకు తప్పకుండా నచ్చుతుంది అన్నారు. నిర్మాత భువన్‌రెడ్డి కొవ్వూరి మాట్లాడుతూ, నాకు ఇండస్ట్రీవాళ్లతో పరిచయాలు లేవు. శ్రీనాథ్ ఒక సందర్భంలో కలిసినప్పుడు ఆయన చెప్పిన మాటలో సినిమా మీద ఆయనకున్న ఫ్యాషన్ అర్థమైంది. అలా 'జూనియర్ కళాశాల పుంగనూరు - 500143' సినిమా ప్రొడ్యూసర్‌గా మారాను. హీరోయిన్ షాజ్ఞ మాట్లాడుతూ, 'ప్రభుత్వ జూనియర్ కళాశాల పుంగనూరు- 500143' సినిమాతో హీరోయిన్‌గా మీ ముందుకు రావడం సంతోషంగా ఉంది అన్నారు. హీరో ప్రణీవ్ ప్రీతం మాట్లాడుతూ, 'ప్రభుత్వ జూనియర్ కళాశాల పుంగనూరు-500143' సినిమా మా అందరి లైఫ్‌లో ఎంతో స్పెషల్. ఈ సినిమాకు వర్క్ కావాలనే డ్రీమ్ లేదు. కొన్ని షార్ట్ ఫిలింస్ చేశాను. డైరెక్టర్ మా అందరికి లైఫ్ ఇచ్చారని చెప్పాలి. ఈ సినిమాలో హీరోయిన్ షాజ్ఞ క్యారెక్టర్ చాలా బాగుంటుంది. ఆమెకు మంచి పేరొస్తుందన్నారు.

# 'నింద' చాలా కొత్తగా ఉండబోతోంది..

## హీరో వరణ్ సందేశ్



వరుణ్ సందేశ్ హీరోగా 'నింద' అనే చిత్రాన్ని ది ఫేర్వెంట్ ఇండీ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజేష్ జగన్నాథం. నిర్మిస్తూ, దర్శకత్వం వహించారు. కాండ్రకోట మిస్టరీ అనే క్యాప్షన్‌తో యదార్థ సంఘటనల ఆధారంగా ఈ మూవీని నిర్మించారు. ఈ చిత్రం జూన్ 21న రాబోతోంది. మైత్రీ మూవీస్ ఈ సినిమాను నైజాంలో రిలీజ్ చేస్తోంది. ఈ మూవీ విశేషాలను పంచుకునేందుకు హీరో వరుణ్ సందేశ్ మీడియా ముందుకు వచ్చారు. ఆయన చెప్పిన సంగతులివే..

**'నింద' కథను అంగీకరించడానికి ప్రధాన కారణం ఏంటీ?**

రొటీన్ సినిమాలు చేస్తూ ఉండటంతో నాకే బోరింగ్‌గా అనిపించింది. ఎంట్రా ఇలాంటి సినిమాలే చేస్తున్నానని అనుకునే సందర్భాలు వచ్చాయి. దీంతో కాస్త గ్యాప్ తీసుకుని యూఎస్ వెళ్లా. ఆ టైంలోనే రాజేష్ ఈ నింద కథను చెప్పారు. విన్న వెంటనే ఎంతో నచ్చింది. ఈ సినిమా చేసేద్దామని అన్నాను.

**'నింద'లో మీ పాత్ర ఎలా ఉండబోతోంది?**

'నింద'లో నా పాత్రకి, నిజజీవితంలోకి నా పాత్రకి అస్సలు పోలిక ఉండదు. నేను బయట జాలీగా, చిల్‌లా ఉంటాను. నేను ఎప్పుడూ కూడా సీరియస్‌గా ఉండను కానీ ఈ చిత్రంలో నా వ్యక్తిత్వానికి, మనస్తత్వానికి పూర్తిగా భిన్నమైన పాత్రను పోషించాను. ఈ చినరతం ఎంతో సెటిల్డ్‌గా, మెచ్యూర్డ్‌గా కనిపిస్తాను.

**ఈ మూవీ దర్శకుడే నిర్మాతగా అవుతారని మీకు ముందే తెలుసా?**

'నింద' కథ విన్నప్పుడు ఈ మూవీని ఎవరు నిర్మిస్తారు? ఎవరు తీస్తారు అనే ఆలోచనలు రాలేదు. నాకు కథ నచ్చింది. రాజేష్ కథను నెరేట్ చేసిన విధానం మరింతగా నచ్చింది. ఇక ఆయనే సినిమాను నిర్మిస్తున్నాడని తెలిసి మరింత ఆనందం వేసింది. తన కథమీద తనకు ఉన్న నమ్మకంతోనే నిర్మించేందుకు ముందుకు వచ్చారు. ఆయనకు చాలా గట్స్, ధైర్యం ఉండడడం వల్లే దర్శకుడిగా, నిర్మాతగా ఈ సినిమా చేశారు.

**'నింద' సినిమాలో కొత్తగా ఎం చెప్పబోతున్నారు? ఎలా ఉండబోతోంది?**

సస్పెన్స్, క్రైమ్,థ్రిల్లర్ జానర్లలో ఎన్నో సినిమాలు వచ్చాయి.నింద విషయంలో స్క్రీన్ ప్లే చాలా కొత్తగా ఉండబోతోంది. నెక్ట్స్ ఏం జరుగుతుందో ఎవ్వరూ చెప్పలేరు, ఊహించలేరు. అసలు పూర్తి కథను, స్క్రిప్ట్‌ని ఆర్టిస్టులెవ్వరికీ నెరేట్ చేయలేదు. దీంతో నటించే ఆర్టిస్టుల్లోనూ ఓ క్యూరియాసిటీ పెరిగింది. అసలు నేరస్థుడు ఎవరు? అనే విషయం తెలియకపోవడంతో సహజంగా నటించారు. కథ చెప్పినప్పుడు నేను గెస్ చేసేందుకు ప్రయత్నించాను.కానీ నేను కూడా చెప్పలేకపోయాను.

**'నింద' టెక్నికల్‌గా ఎలా ఉండబోతోంది?** 'నింద' లాంటి చిత్రాలకు ఆర్ఆర్, కెమెరా వర్క్ చాలా ఇంపార్టెంట్. మాకు మంచి టెక్నీషియన్లు దొరికారు. సాంతు ఓంకార్ తన ఆర్ఆర్. మ్యూజిక్‌తో నెక్స్ లెవెల్‌కు తీసుకెళ్లారు. రమీజ్ కెమెరా వర్క్ కూడా అద్భుతంగా ఉంటుంది.

**'నింద'లో షూటింగ్‌లో ఎదురైన సవాళ్లు ఏంటీ?**

కానిస్టేబుల్ అనే సినిమా షూటింగ్‌లో నా కాలికి గాయమైంది. ఆ వెంటనే నింద షెడ్యూల్ ఉంది. అప్పటికే ఆర్టిస్టులంతా రెడీగా ఉన్నారు. సెట్ అయి ఉంది. నా ఒక్కడికోసం షూటింగ్ క్యాన్సిల్ చేయడం ఇష్టం లేక.. రాజేష్ డెడికేషన్, ఫ్యాషన్ చూసి ఆ గాయంతోనే షూటింగ్ చేశాను. రాజేష్ కోసమే ఆ రిస్క్ తీసుకున్నాను.

**దర్శక నిర్మాత రాజేష్ జగన్నాథంతో ప్రయాణం ఎలా ఉంది?**

రాజేష్‌గారి రూపం నాకు మంచి వ్యక్తి పరిచయం అయ్యారు. నాకు సొంత బ్రదర్‌లా మారిపోయారు. ఓ వయసు దాటాకా మనకంటూ కొత్త స్నేహితులు ఏర్పడరు. కానీ రాజేష్ లాంటి మంచి వ్యక్తి ఈ చిత్రంలో పరిచయం అయ్యారు.

**మైత్రీ వారు ఈ ప్రాజెక్టును ఎలా టేకప్ చేసి రిలీజ్ చేసేందుకు ముందుకు వచ్చారు?**

మా దర్శక నిర్మాత రాజేష్ ఫ్రెండ్ యూఎస్‌లో ఈ సినిమా రిలీజ్ చేస్తున్నారు. ఆయన మైత్రీ నవీన్‌కి తెలుసు అలా మైత్రీ శశిగారు మా సినిమా చూశారు. మూవీ నచ్చితేనే రిలీజ్ చేస్తామని శశి అన్నారు. ఆయన చిత్రాన్ని చూశారు. బాగా నచ్చింది. అందుకే మా సినిమాను రిలీజ్ చేసేందుకు ముందుకు వచ్చారు.

**నెక్ట్స్ ప్రాజెక్టులు ఏంటి?** నింద తరువాత ఓ క్రేజీ ప్రాజెక్ట్‌తో ఆడియెన్స్ ముందుకు రాబోతున్నారు. నిందలోని క్యారెక్టర్‌కు ఆ సినిమాలోని పాత్రకు అస్సలు పోలిక ఉండదు. అది జులైలో ప్రమోషన్స్ స్టార్ట్ చేసి ఆగస్టులో రిలీజ్ చేయాలని అనుకుంటున్నాం. అది కాకుండా కానిస్టేబుల్ అనే సినిమాను కూడా చేస్తున్నాను.

# 'డార్లింగ్' నుంచి ఖలసే సాంగ్ రిలీజ్

పాన్ ఇండియా సెన్సేషన్ హను-మాన్ తర్వాత కె నిరంజన్ రెడ్డి ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్, ప్రియదర్శి, నభా నటేష్ లీడ్ రోల్స్ పోషిస్తున్న కంప్లీట్ డిఫరెంట్ మూవీ 'డార్లింగ్'తో ప్రాజెక్ట్‌తో వస్తున్నారు. శ్రీమతి చైతన్య ఈ రోమ్ - కామ్‌ను ప్రజెంట్ చేస్తున్నారు. అశ్విన్ రామ్ డైరెక్ట్ చేస్తున్నారు. మేకర్స్ మ్యూజిక్ ప్రమోషన్‌లను కిక్ స్టార్ట్ చేశారు. సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ ఫ్రస్ట్రేషన్ ఆంథమ్ ఖలసేని రిలీజ్ చేశారు. వివేక్‌సాగర్ పెప్పీ నంబర్‌ను కంపోజ్ చేశారు. ఈ పాటను హనుమాన్ సిహెచ్‌తో కలిసి రామ్ మిరియాల పాడారు. రామ్ మిరియాల వాయిస్‌లో ఫన్ వైబ్ మరింత ఎనర్జీని క్రియేట్ చేసింది. ఈ పాట కామన్ మ్యాన్ ఫ్రస్ట్రేషన్ ప్రజెంట్ చేస్తోంది. అతని చుట్టూ ఉన్న వ్యక్తులు లైఫ్‌లో చిల్ అవ్వమని చెబుతుంటారు. కాసర్లశ్యామ్ సాహిత్యం హ్యూమరస్‌గా వుంది. ఫ్రస్ట్రేషన్ ఆంథమ్‌గా ప్రమోట్ చేస్తున్న ఈ పాటలో ప్రియదర్శి తన డ్యాన్స్ స్కిల్స్ చూపించారు. టైటిల్ గ్లింప్స్ అద్భుతమైన స్పందన లభించగా, ఫస్ట్ సింగిల్ కూడా ఇన్స్టంట్ హిట్‌గా నిలిచింది. బ్రహ్మానందం, విష్ణు, కృష్ణతేజ్, అనన్య నాగళ్ల కీలక పాత్రలు పోషిస్తున్న ఈ సినిమాలో పలువురు ప్రముఖులు నటీనటులు నటిస్తున్నారు. ఈ చిత్రానికి టాప్ టెక్నీషియన్స్ పని చేస్తున్నారు. నరేష్ రామదురై డీవోపీ వ్యవహరిస్తుండగా, హేమంత్ డైలాగ్ అందిస్తున్నారు. లవ్ టుడే ఫేమ్ ప్రదీప్ ఇ రాఘవ్ చిత్రానికి ఎడిటర్. గాంధీ ప్రొడక్ష్ డిజైనర్. నటీనటులు: ప్రియదర్శి, నభా నటేష్. సాంకేతికి సిబ్బంది: రచన, దర్శకత్వం: అశ్విన్‌రామ్ సంగీతం: వివేక్‌సాగర్ డీవోపీ : నరేష్ రామదురై ఎడిటర్: ప్రదీప్ ఇ రాఘవ డైలాగ్స్: హేమంత్ ప్రొడక్షన్ డిజైనర్ : గాంధీ పబ్లిసిటీ డిజైనర్ : అనంత్ కంచర్ల, క్రియేటివ్ ప్రొడ్యూసర్: సీతారామ్ వై, లిరిక్స్: కాసర్ల శ్యామ్ కొరియోగ్రాఫర్ : విజయ్ పోలాకి,



ఈశ్వర్‌పెంటి, ప్రాజెక్ట్ కన్సలెంట్: సన్నీ బాండ్, కాస్ట్యూమ్ డిజైనర్: పూర్ణిమారామస్వామి, ఎగ్జిక్యూటివ్ నిర్మాతలు: ప్రకాష్‌రెడ్డి పన్నాల, వంశీసంగెం, లైన్ ప్రొడ్యూసర్: మంచి వెంకట్, పీఆర్వో: వంశీ - శేఖర్ డిజిటల్: హాష్‌ట్యాగ్ మీడియా తదితరులు.

# 'లక్కీ భాస్కర్' నుంచి మొదటి గీతం 'శ్రీమతిగారు'



దుల్కర్ సల్మాన్, వెంకీ అట్లూరి కలయికతో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న 'లక్కీ భాస్కర్' చిత్రం నుంచి 'శ్రీమతి గారు' గీతం విడుదల వివిధ బాషలలో సినిమాలు చేస్తూ, దేశవ్యాప్తంగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు మలయాళ దుల్కర్ సల్మాన్. తెలుగులోనూ 'మహానటి', 'సీతా రామం' వంటి ఘన విజయాలను సొంతం చేసుకున్న ఆయన, ఇప్పుడు 'లక్కీ భాస్కర్' అనే మరో వైవిధ్యమైన చిత్రంతో అలరించడానికి సిద్ధమవుతున్నారు. బ్లాక్ బస్టర్ డైరెక్టర్ వెంకీ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని, ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ భారీ స్థాయిలో నిర్మిస్తోంది. 'లక్కీభాస్కర్' సినిమాలో బ్యాంక్ క్యాషియర్‌గా మునుపెన్నడూ చూడని కొత్త లుక్‌లో దుక్కర్ సల్మాన్ కనిపిస్తున్నారు. ఇటీవల విడుదలైన టీజర్ విశేషంగా ఆకట్టుకొని, సినిమాపై అంచనాలను పెంచేసింది. జాతీయ అవార్డు గ్రహీత జి.వి.ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం నుంచి 'శ్రీమతి గారు' అనే మొదటి గీతాన్ని జూన్ 19వ తేదీ చిత్ర బృందం ఆవిష్కరించింది. జి.వి.ప్రకాష్ కుమర్ స్వరపరిచిన ఈ మెలోడీ ఎంతో వినసొంపుగా ఉంది. వయోలిన్‌తో మొదలై, ఫ్లూట్ మెలోడీగా మారి, డ్రమ్ బీట్‌లతో మరో స్థాయికి వెళ్లి జి.వి.ప్రకాష్ కుమార్ ప్రత్యేకశైలిలో ఎంతో అందంగా సాగింది. ఈ పాట. విశాల్‌మిశ్రా, శ్వేతామోహన్‌లు తమ మధుర స్వరాలతో చక్కగా ఆలపించి, పాటకు మరింత అందాన్ని తీసుకు వచ్చారు. గీత రచయిత శ్రీమణి అందించిన సాహిత్యం, ఈ గీతానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 'కోపాలు చాలండి శ్రీమతి గారు.. కొంచెం కూల్ అవ్వండి మేడంగారు' అంటూ అందరూ పాడుకునేలా, తేలికైన పదాలతో అర్థవంతమైన సాహిత్యం అందించారు. కోపగించుకున్న భార్య పట్ల భర్తకు గల వాత్సల్యాన్ని తెలుపుతూ 'చామంతి నవ్వు', 'పలుకే ఓ వెన్నపూస' వంటి పదబంధాలను ఉపయోగిస్తూ, గాఢమైన ప్రేమను వ్యక్తీకరించారు. దర్శకుడి వెంకీ అట్లూరి గత చిత్రం 'సార్'లో స్వరకర్త జి.వి.ప్రకాష్ కుమార్, గాయని శ్వేతా మోహన్ కలయికలో వచ్చిన 'మాస్టారు మాస్టారు' గీతం ఎంతటి విజయం సాధించిందో తెలిసిందే. ఇప్పుడు ఈ శ్రీమతిగారు గీతం కూడా ఆ స్థాయి విజయాన్ని సాధించి, ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంటుంది అనడంలో సందేహం లేదు. 1980-90ల కాలంలో, అసాధారణ విజయాన్ని సాధించిన ఒక సాధారణ బ్యాంక్ క్యాషియర్ యొక్క ప్రయాణాన్ని 'లక్కీభాస్కర్' చిత్రంలో చూడబోతున్నాం. ఈ చిత్రంలో దుల్కర్ సల్మాన్ సరసన మీనాక్షి చౌదరి కథానాయికగా నటిస్తోంది.'లక్కీ భాస్కర్' చిత్రానికి అత్యుత్తమ సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు. నిమిష్ రవి ఛాయాగ్రాహకుడిగా వ్యవహరిస్తున్న ఈ సినిమాకి కళా దర్శకుడిగా బంగ్లాన్, ఎడిటర్‌గా నవీన్ నూలి బాధ్యతలు నిర్వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈమూవీ తెలుగు, తమిళం, మలయాళ, కన్నడ, హిందీ భాషల్లో విడుదల కానుంది.

# 'పోలీస్ వారి హెచ్చరిక' టైటిల్ లోగో

అభ్యుదయ దర్శకుడు బాబ్జీ దర్శకత్వంలో తూలికా తనిష్క్ క్రియేషన్స్ పతాకంపై బెల్లి జనార్ధన్ నిర్మిస్తున్న 'పోలీస్ వారి హెచ్చరిక' సినిమా టైటిల్ లోగోను యూత్ ఆడియెన్స్ ఐకాన్ డైరెక్టర్ తేజ ఆయన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా దర్శకుడు తేజ మాట్లాడుతూ 'ఏ సినిమాకైనా ప్రేక్షకులను ఆకర్షించేది, వారిని థియేటర్‌ల వద్దకు నడిచేలా చేసేది టైటిల్ మాత్రమే అని..ఈ 'పోలీస్ వారి హెచ్చరిక' అనే టైటిల్ కూడా అలాంటి శక్తివంత మైన మాస్ టైటిల్ అని, ఈ టైటిల్ దర్శక నిర్మాతలకు కొంగు బంగారంగా మారి విజయాన్ని చేకూరుస్తుందని పేర్కొన్నారు. విజయాలను సెంటిమెంట్‌గా మలుచుకున్న సక్సెస్‌ఫుల్ దర్శకుడు తేజ చేతులమీదుగా మా సినిమా పబ్లిసిటీ ప్రారంభించడం మాకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని, దీనిని ఒక శుభసూచికగా మేము భావిస్తున్నామని నిర్మాత బెల్లి జనార్ధన్ పేర్కొన్నారు. దర్శకుడు బాబ్జీ మాట్లాడుతూ, సినిమా షూటింగ్ రెండు తెలుగు రాష్ట్రాల్లోని అద్భుతమైన లొకేషన్‌లలో పూర్తి చేశామని, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుగుతుందని తెలిపారు. సన్నీ అఖిల్, అజయ్‌ఘోష్, రవికాలే, గిడ్డేశ్, శుభలేఖ సుధాకర్, షియాజీ షిండే, హిమజ, జయవాహినీ, శంకరాభరణం తులసి, ఖుషిమేఘన, రుచిత, గోవింద, హనుమ, బాబురాం తదితరులు ఈ చిత్ర తారాగణం. కాగా.. కెమెరా : నళినీకాంత్, సంగీతం : గజ్వేల్‌వేణు, ఎడిటర్ : శర్వాణి శివ, పబ్లిసిటీ అండ్ స్టిల్స్ : శ్రీకాంత్ భోక్రె ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్: హనుమంత రావు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ : ఎన్.పి సుబ్బ రాయుడు నిర్మాత: బెల్లిజనార్ధన్ రచన, దర్శకత్వం: బాబ్జీ తదితరులు.




# మహిష మూవీ షూటింగ్ పూర్తి

స్క్రీన్ ప్లే పిక్చర్స్ ప్రొడక్షన్‌లో, ప్రవీణ్ కె.వి దర్శకత్వంతో సరికొత్త కాన్సెప్టుతో నిర్మించిన మహిష మూవీ షూటింగ్ పూర్తిచేసుకుని పోస్ట్ ప్రొడక్షన్లో ఉండగా మూవీ ఫస్టలుక్‌ను రామకృష్ణ గౌడ్ (తెలుగు ఫిల్మ్ చాంబర్ కామర్స్ అధ్యక్షుడు) ఆధ్వర్యంలో హీరో శ్రీకాంత్ విడుదల చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ మూవీ కాన్సెప్ట్ కొత్తగా ఉందంటూ, ప్రేక్షకులు ఇలాంటి సినిమాని ఆదరిస్తారు అని కోరుకుంటూ, ఈ సినిమా గొప్ప విజయం సాధించాలి అని, మహిష మూవీ టీమ్‌కి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఇదే సందర్భంగా డైరెక్టర్ ప్రవీణ్ కె.వి. మాట్లాడుతూ ఈ సినిమా మంచి సస్పెన్స్ థ్రిల్లర్ మూవీ అని నటీనటులతో సంబంధం లేకుండా కథ ఆధారంగా సినిమా ఆద్యంతం మంచి సస్పెన్స్‌గా ముందుకి సాగుతుంది అంటూ, ప్రజలందరూ ఈ సినిమాని ఆదరించాలని కోరుకుంటున్నారు.



కాగా ఈ సినిమా సంగీతాన్ని శ్రీ వెంకట్ అందించగా, భార్గవి పిళ్ళై, గీతమాధురి, సాయిచరణ్ పాడిన పాటలు జనాలు ఇష్టపడతారు అని త్వరలో సినిమాలోని ఐదు పాటలను ఒక్కొక్కటిగా విడుదల చేస్తాం అని తెలియ చేసారు.

# 'కల్కి 2898 ఎడి' ఫెంటాస్టిక్ ప్రమోషన్

మోస్ట్ ఎవైటెడ్ అప్ కమింగ్ సైన్స్ ఫిక్షన్ ఎపిక్ 'కల్కి 2898 ఎడి' ఫెంటాస్టిక్ ప్రమోషన్ కంటెంట్‌తో గ్లోబల్ వైడ్‌గా సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్స్‌కి గ్రౌండ్ బ్రేకింగ్ రెస్పాన్స్ వచ్చింది. నిన్న విడుదలైన 'భైరవ అంథమ్' ఇండియన్ బిగ్గెస్ట్ సాంగ్ ఆఫ్ ది ఇయర్‌గా టాప్ చార్ట్‌లో వుంది. ఈ ఎక్సయిట్మెంట్‌ని మరింతగా పెంచుతూ మేకర్స్ ఎపిక్ జర్నీ ఎపిసోడ్ 1 - ది ప్రిల్యూడ్ ఆఫ్ కల్కి 2898ఎడిని రిలీజ్ చేశారు. ది ప్రిల్యూడ్ ఆఫ్ కల్కి 2898ఎడి వీడియోలో డైరెక్టర్ నాగ్ అశ్విన్ మాట్లాడుతూ, ఈ కథ బేసిక్‌గా అన్నింటికి క్లైమాక్స్. కలియుగంలో ఏం జరగొచ్చు. ఇలాంటి వాటన్నింటికి ఇది క్లైమాక్స్. కేవలం ఇండియన్‌లోనే కాదు వరల్డ్‌లో అందరూ ఈ కథకు రిలేట్ అవుతారు. చిన్నప్పటి నుంచి పౌరాణిక చిత్రాలంటే చాలా ఇష్టం. 'పాతాళభైరవి', 'భైరవ ద్వీపం', 'ఆదిత్య 369'నాకు ఇష్టమైన సినిమాలు. హాలీవుడ్ 'స్టార్‌వార్స్' లాంటి సినిమా చూసినప్పుడు చాలా బావున్నాయనిపించాయి. అయితే ఇవి మనకథలు కావా? ఎప్పుడూ వెస్ట్‌లోనే జరగాలా? అనిపించేది. మహాభారతంలో ఎన్నో గొప్ప పాత్రలున్నాయి. కృష్ణవతారంతో అది ఎండ్ అవుతుంది. అక్కడి నుంచి కలియుగంకు ఎంటరైనప్పుడు ఈ కథ ఎలా వెళుతుందనేది ప్యూర్ క్రియేటివ్ ఇమాజినేషన్.దీన్ని కథలా రాయాలనుకున్నా మనం చదివిన పురాణాలు, ఎపిక్స్ అన్నిటికి ఒక క్లైమాక్స్‌లా వుంటుంది. ప్రతి యుగంలో కలి పురుషుడిలా ప్రవర్తించేవారు ఉన్నారు. ఒక యుగంలో రావణుడు, ధుర్యోధనుడు.. ఇలా అన్నిట్లో ఒక రూపం తీసుకొని కలియుగంలో ఒక అల్టిమేట్ ఫైనల్ రూపం తీసుకుంటే అతనితో పోరాటం ఎలా ఉంటుందనే ఐడియాతో రాసుకున్నది. ఈ కథ రాయడానికి 5 సంవత్సరాలు పట్టింది. సరికొత్త ఈ సైన్స్‌ఫిక్షన్ మైథాలజీ అటెంప్ట్‌ని చూసి ప్రేక్షకులు ఎలా రియాక్ట్ అవుతారని క్యూరియస్ ఎదురుచూస్తున్నానని అన్నారు. 'కల్కి 2898 ఎడి'లో ఇండియన్ బిగ్గెస్ట్ సూపర్ స్టార్స్ అమితాబచ్చన్, కమల్‌హాసన్, ప్రభాస్, దీపికాపదుకొణె, దిశాపటానీ సహా ప్రముఖ నటీనటులు నటిస్తున్నారు.

విజనరీ డైరెక్టర్ నాగ్ అశ్విన్







# రికార్డు మెజార్టీతో చరిత్ర

2014 మే 26న కేంద్రంలో మోదీ సారథ్యంలో బిజెపి ప్రభుత్వం కొలువుదీరింది. ఈ క్రమంలోనే మహారాష్ట్ర బీడ్ లోక్‌సభ స్థానానికి భాజపా నాయకుడు గోపీనాథ్ ముండేఎంపిగా బాధ్యతలు స్వీకరించారు. అప్పటికే ఆయన తన సుదీర్ఘ రాజకీయ అనుభవంతో అక్కడి ప్రజల్లో చెరగని ముద్ర వేశారు. అయితే ఈ పదవి స్వీకరించిన తర్వాత సరిగ్గా తొమ్మిదోరోజు ఢిల్లీలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గోపీనాథ్ మరణించారు. దాంతో బీడ్ నియోజకవర్గానికి ఉప ఎన్నిక అనివార్యమైంది. అప్పటిదాకా రాజకీయాల్నే ఊపిరిగా భావించిన తన తండ్రి స్థానంలో తాను పోటీ చేయాలనుకున్నారు ప్రీతమ్. ప్రజా సేవలో ఆయన కన్న కలల్ని తాను నెరవేర్చాలనుకున్నారు. ఈ ఆలోచనలతోనే బరిలోకి దిగిన ఆమె. కాంగ్రెస్ అభ్యర్థి అశోక్‌రావ్ శంకర్‌రావ్ పాటిల్‌పై 6,96,321 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొంది.. సరికొత్త చరిత్ర లిఖించారు. ఈ ఎన్నికల్లో ప్రీతమ్‌కు 9,22,416 ఓట్ల బారీ మెజార్టీలతో గెలుపొంది. సరికొత్త చరిత్ర లిఖించారు. ఈ ఎన్నికల్లో ప్రీతమ్‌కు 9,22,416 ఓట్టురాగా, పాటిల్‌కు 2,26,095 ఓట్లు పోలయ్యాయి. అంటే ప్రీతమ్ తనకొచ్చిన వ్యక్తిగత ఓట్ల పరంగానే కాకుండా.. మెజార్టీ విషయంలోనూ మోదీజీని అధిగమించారని చెప్పచ్చు. ఇక 2019 లోక్‌సభ ఎన్నికల్లోనూ ఇదే నియోజన వర్గం నుంచి పోటి పడిన ఆమె. తన సమీప ప్రత్యర్థిపై 1,68,368 ఓట్ల మెజార్టీ సాధించి.. మరోసారి ఎంపిగా తన స్థానాన్ని నిలబెట్టుకున్నారు. ఇదే ఏడాది సార్వత్రిక ఎన్నికల్లో నలుగురు భాజాపా అభ్యర్థులు 6 లక్షల పైచిలుకు మెజార్టీతో గెలుపొందినా.. 2014లో ప్రీతమ్ సాధించిన రికార్డును అందుకోలేకపోవడం గమనార్హం.

అయితే తాజా లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో ప్రీతమ్ రికార్డును భాజపా నేత శంకర్ లల్వానీ బద్దలు కొట్టారు. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ లోక్‌సభ స్థానం నుంచి పోటీ పడిన ఆయన.. ఏకంగా 11,75,092 ఓట్ల అఖండ మెజార్జీ సాధించారు. తద్వారా దేశ ఎన్నికల చరిత్రలోనే అత్యధిక మెజార్జీ నమోదు చేసి రికార్డు సృష్టించారు.

# చిరుధాన్యాల ఉత్పత్తులు దేశవ్యాప్తంగా..



**ఉద్యోగం చేసేటప్పుడు ఉన్నట్టుండి ఆమె ఆరోగ్యం బాగా దెబ్బతింది. దాంతో చికిత్స చేయించుకుంటూనే ఆహారపుటలవాట్లూ మార్చుకోవాల్సి వచ్చింది. అదే ఆమెను సేంద్రియ వ్యవసాయం వైపూ మళ్లేలా చేసింది. ఆపై చిరుధాన్యాల ప్రయోజనాలను అందరికీ చేర్చాలనే లక్ష్యం ఆమెను వ్యాపారవేత్తను చేసింది. 'ఒగ్మో ఫుడ్స్' పేరుతో చిరుధాన్యాల ఉత్పత్తులను దేశవ్యాప్తంగా పంపిణీ చేస్తున్న సంజీత కేకే స్ఫూర్తి తెలుసుకుందాం..**

రాజస్థాన్‌కు చెందిన సంజీతకు చిన్నప్పటి నుంచి ఫొటోగ్రఫీ అంటే ఆసక్తి. రకరకాల వంటకాలను కెమెరాలో బంధించడమంటే ఇష్టం. దీంతో బిఎస్‌సి హెల్త్ అండ్ న్యూట్రిషన్ చదువుతూనే ఫుడ్ ఫొటోగ్రఫీ నేర్చుకుంది. ఎంబిఎ మార్కెటింగ్ అండ్ ఫైనాన్స్ పూర్తిచేసి కార్పొరేట్ సంస్థలో చేరింది. అప్పుడే ఆమెకు పలు అనారోగ్య సమస్యలు తలెత్తాయి.

వాటి నుంచి బయటపడటానికి సంజీత తన ఆహార పుటలవాట్లనూ మార్చుకోవాల్సి వచ్చింది. ఆ అనుభవం ఆరోగ్యానికి సేంద్రియ ఆహారమే సరైన పరిష్కారమనే అవగాహన కలిగించింది. దీన్ని మరి కొందరికి అందించాలన ఉద్యోగానికి రాజీనామా చేసింది.



**నగర శివారున...** పోషకాహారం గురించి చెప్పడానికి ఫుడ్ బ్లాక్ లైట్‌బైట్ ప్రారంభించా. పలు రకాల వంటకాల ఫొటోలు తీసి పొందు పరిచేదాన్ని. రకరకాల వంటల గురించి బ్లాగ్‌లో పోస్ట్ చేసేదాన్ని. ఫుడ్‌బ్లాగర్‌గా ఉంటూనే, సేంద్రియ వ్యవసాయం కూడా చేయాలని పించింది. దాంతో చెన్నై శివారుల్లోని మదురాంతకంలో 4 ఎకరాలు కొన్నాం. అందులో రసాయనరహితంగా కూరగాయలను పండించడం మొదలుపెట్టా. అక్కడ స్థానిక రైతుల వ్యవసాయవిధానాలను పరిశీలించేదాన్ని. వరి, గోధుమ పంటలతోపాటు గట్టుపై తమకోసం రోజూవారీ తినడానికి జొన్న, రాగులు, అరికెలు, సామలు, ఊదలు వంటి చిరుధాన్యాలను పండించుకోవడం చూశా. పోషకాలు నిండు ఉండి సూపర్‌ఫుడ్స్‌గా పిలిచే వీటిని నేనూ పండిస్తే ఎలా ఉంటుందనుకున్నా అంటుంది సంజీత.

**.ఆ పానీయమే...** మైనర్ మొల్లెట్స్ గురించి విన్నప్పుడు మొదటిసారిగా వాటి గురించి సంజీత తెలుసుకుంది. ఒకసారి మహిళారైతు ఒకామె. మిల్లెట్ పానీయాన్నిచ్చి తాగమంది. తమిళనాడులో కూళు అని పిలుస్తారట. రోజూ రెండు గ్లాసులు దీన్ని తాగితే శరీర ఉష్ణోగ్రతలు పెరగకుండా, అలాగే శక్తివంతంగా ఉంటుందని, వేసవిలో ఆరోగ్యానికి మంచిదని చెప్పింది. ఆ పానీయం చాలా రుచిగా ఉంది. ఆ మిల్లెట్స్‌ను పండించడానికి స్థలం. నీరు కూడా ఎక్కువ అవసరం లేకపోవడంవల్ల వీటిపై మరింత అధ్యయనం చేపట్టి, 2012-13 నుంచి ఊదలుసహా రెండుమూడు రకాల చిరుధాన్యాలను పండించడం మొదలుపెట్టానని బెబుతుంది సంజీత.

**వంటింట్లోనే...** ప్రొటీన్లు విటమిన్లు, ఖనిజలవణాలు పుష్కలంగా ఉండే చిరుధాన్యాల పంట చేతికొచ్చిన తర్వాత సంజీత వాటితో ఫ్లేక్స్ తదితర ఉత్పత్తుల తయారీ రైతులవద్ద నేర్చుకుంది. వంటింటల్లో తొలిసారి ఓట్స్‌తో భర్త కృష్ణకుమార్ కోసం ఫ్లేక్స్ ప్రయోగాత్మకంగా తయారుచేసిచ్చింది. సక్సెస్‌కావడంతో మరికొన్నిరకాల ఉత్పత్తుల చేసింది. వీటిని మార్కెట్‌లోకి తీసుకెల్లడానికి రూ.3 లక్షల పెట్టుబడితో 2017లో ఓగ్మో ఫుడ్స్ ప్రారంభించింది. మొదట నాలుగురకాల ఉత్పత్తులను తయారుచేసి ఆన్‌లైన్ వేదికగా విక్రయాలను మొదలుపెట్టింది. క్రమేపీ బిగ్ బాస్కెట్, స్పార్, నీలగిరీస్ సూపర్‌మార్కెట్ ఛెయిన్ ఆఫ్ చెన్నై, ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ ద్వారా వినియోగదారులకు ఈ ఫుడ్స్ దగ్గరయ్యాయి. తమిళనాడు నుంచి పుణె, ఒడిశా భువనేవ్వర్, కర్ణాటక తదితర ప్రాంతాలకు వీటిని పంపుతున్నాం. ఓవర్‌నైట్ మిల్లెట్స్, ఓట్స్, మిల్లెట్ స్నాక్స్, ఎనర్జీ బైట్స్, ఇడ్లీ, దోశ మిక్స్‌లవంటివి మొత్తం 30 రకాల ఉత్పత్తులను ఇప్పుడు వస్తున్నాయి. సేంద్రియ పద్ధతిలో పెంచే మిల్లెట్స్‌తో చేసే ఆ ఉత్పత్తులవల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహననూ కలిగిస్తున్నాం అంటున్న సంజీత ఉత్పత్తుల సంఖ్యను మరింతగా పెంచుతానంటోంది.









# ఆడంబరానికి పోల్కీ నగలు

పోల్కీ నగలు.. రాచరికపు హుందాతనానికీ, ఆడంబరానికీ అద్దం పట్టేలా ఉంటాయి. పోల్కీలంటే పాలిష్ చేయకుండా, కత్తిరించకుండా సహజంగా ఉపయోగించే వజ్రాలే. వీటిని నేలపొరల నుంచి సేకరించి, శుభ్రపరిచి నేరుగా నగల్లో పొదుగుతారు. అందుకే ఇవి రకరకాల ఆకృతుల్లో ఉంటాయి. సహజ మెరుపుతో ధగధగలాడే మొగలుల కాలంనాటి ఈ జ్యూయెలరీకి ఉత్తరాదిన బోలెడంత పావులారిటీ. ముఖ్యంగా రాజస్థాన్, గుజరాత్ ప్రాంతాల్లో వీటిని ప్రత్యేకంగా తయారుచేస్తారు. ఈ పోల్కీలు.. కుందన్, మీనాకారీ, జాడౌ పనితనంతో నగల్లో ఒదిగిపోయి చూపరులను కట్టిపడేస్తుంటాయి. ముఖ్యంగా ధనికవర్గాలు, బాలీవుడ్ తారలు ఎక్కువగా ఇష్టపడే ఇవి ఇప్పుడు సామాన్యులకోసం కొత్తదనాన్ని చుట్టుకుని వచ్చేశాయి. ముఖ్యంగా సెమీప్రెషియస్ రకాల్లో అన్నివర్గాలనూ ఆకట్టుకునేలా తయారుచేస్తున్నారు. అయితే, మొన్నమొన్నటివరకూ చిన్న చిన్న పోల్కీలు కుందన్ స్టైల్‌లో కనువిందు చేసి హారాలు.. ఇప్పుడు పెద్ద పెద్ద పోల్కీలతో జిగేల్‌మనిపిస్తున్నాయి. మరి వాటినోసారి మనమూ చూద్దామా!















# జీన్స్ ఎక్కువకాలం మన్నాలంటే!



ఈ రోజుల్లో చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా మహిళల క్యాజువల్ వేర్‌గా జీన్స్ మారిపోయింది. అయితే, వీటినీ సరిగా ఉంచుకోకపోతే అవి ఎక్కువకాలం నాణ్యంగా,మన్నికగా ఉండవు. ఈ పరిస్థితి తలెత్తకుండా జాగ్రత్తలిలా తీసుకోవాలి.

★ మొదటి సారి జీన్స్ నానబెట్టే సర్ఫ్ నీళ్లలో కాస్త రాళ్ల ఉప్పు కూడా వేయండి. ఇలా చేస్తే రంగు పోకుండా ఉంటుంది. మురికీ,మరకలూ త్వరగా వదులుతాయి.కొత్తదనమూ పోదు.

★. ముదురు రంగు జీన్స్‌లు మెరుపు తగ్గుతున్నాయా? అయితే వాటిని ఉతికిన తరవాత చివరిలో అరబకెట్ నీటిలో కప్పు బేకింగ్ సోడా కలిపి ముంచితీసి ఆరేయండి చాలు. మరకలు పడితే రెండు చెంచాల వంటసోడాలో కాస్త వినెగర్ కలిపి పేస్టులా చేసి మరక మీద రాయాలి. పావుగంటయ్యాక బ్రష్‌తో రుద్దితే త్వరగా వదిలిపోతుంది.

★. జీన్స్ కాస్త మందంగా ఉంటుంది కదా అని.. వేణ్నీళ్లలో నానబెట్టడం, బండకేసి బాదడం చేయొద్దు. దీనివల్ల దాని ఫైనింగ్‌తో పాటు మన్నికా తగ్గుతుంది. వీలైనంతవరకూ వీటిని చన్నీళ్లతోనే ఉతకాలి. అలానే జీన్స్‌ని వేసుకున్న ప్రతిసారీ ఉతికేయొద్దు. గాలికి ఆరనిచ్చి రెండు మూడుసార్లు వేసుకుంటే మంచిది.

## చెలి చిట్కా

మధుమేహానికి నాగముషిణి చెక్క గంధాన్ని శనగగింజ ప్రమాణం సేవిస్తూంటే రక్తంలో మూత్రంలో చక్కెరవ్యాధి కనిపించదు.

# పెళ్లి చేస్తే రుగ్మతలు తగ్గవు



**ఎన్.బి.సుధాకర్‌రెడ్డి**
**సైకాలజిస్టు**

**ప్రశ్న** : మా అమ్మాయి డాక్టరు కావాలన్న లక్ష్యంతో ఇంటర్ బైపిసి గ్రూపు చదువుతున్నది. పదవతరగతివరకు చాలా చక్కగా ఉండేది. ఇంటర్‌లో చేరిన తరవాత ఆమె ప్రవర్తనలో మార్పు వచ్చింది. ప్రతి చిన్న విషయానికి భయపడుతుంది. పనులు చేయడంలో నత్తను తలపిస్తుంది. భోజనం పూర్తి చేయడానికి 45 నిమిషాలు పడుతుంది. స్నానానికి వెళ్లి గంట అయినా బయటికి రాదు.నెమ్మదిగా నడుస్తుంది. చాలా సన్నబడింది. రుతు క్రమంలో కూడా తేడాలు వచ్చాయి. చదువు మీద దృష్టి నిలవడం లేదు. ఏకాగ్రత, జ్ఞాపక శక్తి బాగా తగ్గిపోతుంది. దీనితో మొదటి జ్ఞాపకశక్తి బాగా తగ్గి పోయింది. దీనితో మొదటి ఏడాది శక్తి బాగా తగ్గిపోయింది. దీనితో మొదటి ఏడాది అనినన సబ్జెక్టుల్లోను ఫెయిల్ అయ్యింది. ఇటీవల డాక్టరు వద్దకు తీసుకెళితే శ్శారీరకంగా లోపాలు లేవని, మానసిక రుగ్మతలతో బాధపడుతున్నదని చెప్పారు ఆయన సలహామేరకు సైకియాంట్రిస్టుకు చూపించాము. ఆయన అన్ని పరీక్షలు చేసి మా అమ్మాయి అబ్సెసివ్ కంపల్సిన్ డాజిరనడర్ (ఓసిడి)తో బాధ పడుతున్నాట్లు చెప్పారు. దీర్ఘకాలం మందులు వాడాల్సి ఉంటుందని తెలిపారు. నెల రోజులుగా క్రమం తప్పకుండా మందులు వాడుతున్నప్పటికి పెద్దగా మార్పు కనిపించడం లేదు. దీనితో మా అతనత మదుల కంటే మంనరతాలు వేయించడం మంచిదని సలహా ఇచ్చారు. నా స్నేహితురాలు ఒకామె పెళ్లి చేసేనత ఇల్లాంటి రుగ్మతలు తగ్గి పోతాయని చెప్పారు. పెళ్లి చేస్తే పిచ్చి కుదురుతుందన్న సామెత ఆధారంగా తన అభిప్రాయం చెప్పారు. కాలేజి లెక్చరర్ ఒకాయన చదువు మన్పించమని సలహా ఇచ్చారు. లేదా ఆర్ట్స్ గ్రూపులోకి అయినా మారితే మంచిదని చెప్పాడు. ఈ నేపథ్యంలో మంచి సలహా ఇవ్వండి. **- ఒక సోదరి, నెల్లూరు**



**జవాబు** : అమ్మా అమ్మాయి ఓసిడితో బాధపడుతున్నది. మీరు తెలియకుండా సమస్య తీవ్ర స్థాయికి చేరుకున్నది. కాబట్టి దీర్ఘకాలం చికిత్స తప్పని సరి. నెలరోజుల్లో ఎలాంటి మార్పు రాలేదని నిరాశ చెందకండి. రుగ్మత తీవ్రత వ్యక్తిని బట్టి చికిత్స చేస్తారు. అలాగే విలైతే సైకాలజిస్టు ద్వారా కౌన్సెలింగ్ కూడ చేయించండి. రసాయనాల అసమతుల్యతను తగ్గించడంతో పాటు, ఆలోచనలు, దృక్పథంలో కూడ మార్పు తేవలసిన అవసరం ఉంది. వ్యాయామాలు, యోగ, ధ్యానం, సమతుల ఆహారం పట్ల శ్రద్ధ వహించండి ఆత్మవిశ్వాసం పెంచి, ఆదరించి నెమ్మదిగా మార్పు దానికి ప్రయత్నం చేయండి. ఈ పరిస్థితులలో ఆమె ఇంటర్ బైపిసి చదివి మంచి మార్కులు తెచ్చుకుని డాక్టర్ కావడం కష్టం. కాబట్టి గ్రూపు మార్చడం ఒక విధంగా మంచిది కావచ్చు. అయితే ఆమెకు చికిత్స చేస్తున్న డాక్టర సలహా తీసుకోవడం మంచిది. ఇక మీ అత్తమాట విని మందులు మాని మంత్రాలు చేయించడం మంచిదికాదు. మంత్రాలకు చింతకాయలు రాలవు అన్నట్టు రుగ్మతలుకూడ తగ్గవు. ఇలాంటి మూఢ నమ్మకాలు ఎప్పటికీ మంచిదికాదు. ఇక పెళ్లి చేస్తే పిచ్చి కుదురుతుంది. రుగ్మతలు పోతాయి అన్న దానికి సరైన ఆధారాఉ లేవు. విపరీత శృంగార తపనతో కూడిన రుగ్మత పెళ్లి చేయడం వల్ల తగ్గిన సందర్భాలు ఏవైనా ఉండవచ్చు నేమో? కానీ అది శాస్త్రీయం కాదు. అయినా ఇంటర్ చదువుతున్న అమ్మాయికి పెళ్లి చేయడం అన్ని విధాలా తప్పు అన్న విషయం గుర్తించండి. అనవసరమైన ఆలోచనలు మాని క్రమం తప్పకుండా మందులు వాడండి.

వ్యథ

# టమాటా పాలక్ పాస్తా

సపందైన క్రీమీ టమాటా పాలకూర పాస్తా తయారీ చాలా కష్టమనుకుంటారు. నిజానికిది సులభమే. ఎలా చేయలంటే



**కావలసినవి :** 2 కప్పుల పాస్తా, 2 చెంచాలు ఆలివ్ నూనె, చెంచా చొప్పున మిరియాల పొడి, వెల్లుల్లి తరుగు, కాస్త ఉప్పు, ఒక ఉల్లపాయ, 2 టొమాటోలు, 50 గ్రాములు మష్రూమ్స్, కట్ట పాలకూర, 5 చెంచాలు వెజ్ మేయోనేజ్, 2 టేబుల్ స్పూన్లు చీజ్ తురుము తీసుకోవాలి.

**తయారీ :** పాస్తాలో ఉప్పు వేసి ఏడెనిమిది నిమిషాలు ఉడికించండి. అడుగంటకుండా అప్పుడప్పుడు కలియ తిప్పుతుండాలి.దించేసి, నీళ్ల తీసేయండి. కడాయిలో నూనెవేసి.. సన్న సెగమీద వెల్లుల్లి, ఉల్లి తరుగు వేయించండి. అర నిమిషం తర్వాత టొమాటో ముక్కలు రెండు నిమిషాల తర్వాత మష్రూమ్ ముక్కలు, పాలకూర తరుగు వేసి.. ఇంకో మూడు నిమిషాలు ఉడికించండి. చిటికెడు ఉప్పు, పావు చెంచా మిరియాల పొడి వేసి కలపండి. ఒకసారి కడాయి పక్కకు తీసి. మేయోనేజ్ వేసి కలిపి.. మళ్లీ స్టవ్వు మీద పెట్టండి. నీరు ఇంకి తర్వాత.. ఉడికించిన పాస్తా జతచేసి కలియతిప్పి దింపేయండి. ఇది రుచిగా ఉండటమే కాదు, మంచి పోషకాహారం కూడా.

# దాహం తీర్చిన సాయి

ఆధ్యాత్మికం

ఒకసారి **నానా సాహెబ్** చండోర్కర్ ఆఫీసు పనిమీద ఒక గ్రామానికి వెళుతూ దారిలో ఉన్న హరిశ్చంద్ర గుట్టను దాటవలసి వచ్చింది. కార్యాలయ సిబ్బందితో గుట్ట ఎక్కుతున్నాడు నాన. సగం దూరం ఎక్కేసరికి మధ్యాహ్నమైంది. అది మండు వేసవి (కనుక ఈ సంఘటన మే నెలలో జరిగి ఉంటుంది) నడి నెత్తిన సూర్యుదున్నాడు. నానకు గొంతుక పిడచకట్టుకుపోయింది. ఆయన అనుచరులంతా దగ్గరలో నీరు ఏమైనా లభ్యమవుతుందేమోనని చూచారు. కానీ, ఫలితం లేదు. నానా తీవ్ర దాహంతో ఉన్నాడు ఏమి చేయటానికి దిక్కుతోచలేదు. నానకు తన ఆరాధ్య దైవమైన సాయి గుర్తుకు వచ్చాడు. వెంటనే సాయిని మనసారా ప్రార్థించాడు. భక్తులందరకు తమ ఇష్ట దైవాలు సమయానికి సహాయం చేస్తాయి. ఈ సంగతి నానాకు తెలుసు. నర్సీ మెహతా హుండీని భగవానుడు గౌరవించాడు. ఏకనాథుని కోసం వంటలవాని రూపాన్ని దాల్చాడు రంగనాథుడు. దామాజీని కాపాడటం కోసం, విఠూ మహర్‌గా అవతరించాడు పాండురంగడు.

నానా సాయిబాబా ఇక్కడ ఉంటే బాగుండును అన్నాడు. ఆయన అనుచరులలో కొందరికి రుచించలేదు, ఆ మాట. అదే సమయానికి షిరిడీలో తన ప్రక్కన కూర్చున్న శ్యామాతో సాయి నానా ఆపదలో ఉన్నాడు అన్నాడు. సరిగ్గా అదే సమయానికి కట్టెల మోపు నెత్తిన పెట్టుకున్న భిల్లుని. 'నీవు కూర్చున్న బండ క్రింద' అని జవాబిచ్చాడు ఆ భిల్లుడు. ఆ బండను తొలగించగానే స్వచ్ఛమైన నీరు ఎగజిమ్మింది. నీటిని తృప్తిగా త్రాగి నడకసాగించాడు నానా తన పరివారంతో. కొంత కాలానికి షిరిడీకి వెళ్లాడు నానా. ఫలాన రోజున, ఫలానా సమయంలో ఏదైనా ఆపదలో ఉన్నారా? అని ప్రశ్నించాడు నానాను శ్యామా. వివరాలు చెప్పాడు నానా. నీటి జాడ చెప్పిన భిల్లుడు సాయే అని అప్పుడు తెలిసింది నానకు. సాయి నానాకు భౌతిక దాహాన్ని తీర్చాడు నీటి జాడను చూపి, ఆధ్యాత్మిక దాహాన్ని కూడా తీర్చాడు గీతార్థాన్ని తెలిపి.



**- యం.పి.సాయినాథ్**

# న్యూజిలాండ్ కెప్టెన్సీకి విలియమ్సన్ గుడ్ బై



**ఢిల్లీ:** న్యూజిలాండ్ కెప్టెన్ కేన్ విలియమ్సన్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. సెంట్రల్ కాంట్రాక్ట్ నుండి తప్పుకున్నట్లు ప్రకటించాడు. ఏడాది కాలానికి అంటే 2024-25 గాను తాను బ్లాక్ కాప్స్‌కు దూరంగా ఉండనున్నట్లు స్పష్టం చేశాడు. అదే విధంగా పరిమిత ఓవర్ల క్రికెట్ కెప్టెన్సీకి వీడ్కోలు పలుకుతున్నట్లు తెలిపాడు. న్యూజిలాండ్ క్రికెట్ బోర్డు ఈ విషయాన్ని ధృవీకరించింది. దీనిపై స్పందిస్తూ విలియమ్సన్ నిర్ణయాన్ని తాము గౌరవిస్తున్నామని పేర్కొంది. సెంట్రల్ కాంట్రాక్ట్ నుండి తప్పుకున్నా వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ మ్యాచ్‌లకు మాత్రం అందుబాటులోనే ఉంటానని అతడు చెప్పినట్లు వెల్లడించింది. తమ అత్యుత్తమ బ్యాటర్‌కు ఈ వెసులుబాటు కల్పించేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు పేర్కొంది. కాగా ప్రస్తుత టీ 20 ప్రంచ కప్-2024లో న్యూజిలాండ్ చేదు అనుభవం ఎదుర్కొంది. గ్రూప్ దశలో 4 మ్యాచ్‌లకు గాను 2 మాత్రమే విజలియమ్సన్ టీమ్ గెలిచింది. సూపర్-8 స్టేజ్‌కు కూడా చేరకుండానే వరల్డ్ కప్ టోర్నీ నుండి నిష్క్రమించింది.

ఈ నేపథ్యంలో కెప్టెన్ విలియమ్సన్ టీ 20 కెరీర్‌పై నీలి నీడలు కమ్ముకోగా, ఇప్పట్లో రిటైర్ కాబోనని మాత్రం చెప్పాడు. అయితే అనూహ్యంగా సెంట్రల్ కాంట్రాక్ట్ నుండి వైదొలగుతున్నట్లు ప్రకటించాడు. ఇందుకు విదేశీ లీగ్ (టీ20)లలో అవకాశాలు అందిపుచ్చుకోవడం, కుటుంబానికి ఎక్కువ సమయం కేటాయించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేన్ విలియమ్సన్ కివీస్ బోర్డుకు వెల్లడించాడు. సుదీర్ఘకాలం పాటు న్యూజిలాండ్‌కు సేవలు అదించే క్రమంలో తన కెరీర్‌ను పొడిగించుకునేందుకే ఈ ఏడాది కాలం పాటు దూరంగా ఉండనున్నట్లు వివరించాడు.




# రెండో వన్డేలోనూ భారత్ విక్టరీ

### ఉత్కంఠ పోరులో పోటా పోటీగా శతకాలు

### భారీ లక్ష్య ఛేదనలో 5 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికా ఓటమి

### విరుచుకుపడుతున్న టీమిండియా మహిళలు

**ఢిల్లీ:** స్వదేశంలో దక్షిణాఫ్రికాతో జరుగుతున్న మహిళల వన్డే సిరీస్‌లో టీమిండియా బ్యాటర్లు విరుచుకుపడుతున్నారు. దీనికి తగినట్లుగా దక్షిణాఫ్రికా బ్యాటర్లు కూడా అదే రేంజ్‌లో ఎదుర్కొన్నారు. అయితే భారీ లక్ష్య ఛేదనలో నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 321 పరుగులు చేసి 5 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికా ఓటమిపాలైంది. భారత్, దక్షిణాఫ్రికా బ్యాటర్లు విరుచుకుపడుతూ ఒకరిపై ఒకరు పోటా పోటీగా శతకాలతో చెలరేగిపోయారు. దీంతో ఇరు జట్ల మధ్య ఉత్కంఠ పోరు జరిగినా చివరకు రెండో వన్డేలో 5 పరుగుల తేడాతో టీమిండియా విజయం సాధించింది. టీమిండియా నిర్ణీత 50ఓవర్లలో 3వికెట్ల నష్టానికి326 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు దక్షిణాఫ్రికా చివరి వరకూ అలుపెరగని పోరాటం చేసినా ఫలితం దక్కలేదు. బెంగుళూరులో బుధవారం జరిగిన రెండో వన్డేలో తొలుత బ్యాటింగ్ ప్రారంభించిన టీమిండియా బ్యాటర్లు పట్టపగ్గాలు లేకుండా విధ్వంసం సృష్టించారు. భారత్ ఇన్నింగ్స్‌లో మంధన, హర్మన్ సెంచరీలతో విజృంభించగా, షఫాలీ వర్మ, దయాలన్ హేమలత, రిచా ఘోష్ ఓ మోస్తరు స్కోరు చేశారు. ముఖ్యంగా వైస్ కెప్టెన్ స్మృతి మంధన, కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ పట్టపగ్గాలు లేకుండా ఆకాశమే హద్దుగా చెలరేగిపోయారు. ఈ సిరీస్‌లో భాగంగా తొలి వన్డేలో 127 బంతుల్లో 117 పరుగులు, 12 ఫక్షర్లు, సిక్సన్ల సాధించిన మంధన రెండో వన్డేలోనూ శతకొట్టింది. 120 బంతుల్లో 136 పరుగులు, 18 ఫోర్లు, 2 సిక్సులు చేసి తన సత్తా చూపించింది. ఈ మ్యాచలో మంధన మెరుపు శతకంతో విరుచుకుపడితే హర్మన్‌ప్రత్ కౌర్ సుడిగాలి చెంచరీతో అలరించింది. 88 బంతుల్లో 103 పరగులు, 9ఫోర్లు, 3 సిక్స్‌లతో నాట్‌గా నిలిచింది. ఇక షఫాలీ వర్మ 38 బంతుల్లో 20 పరుగులు, 3 ఫోర్లు, దయాలన్ హేమలత 41 బంతుల్లో 24 పరుగులు, 1 ఫోరు, 2 సిక్స్‌లు, రిచా ఘోష్ 13 బంతుల్లో 25 పరుగులు, 3 ఫోర్లు, 1 సిక్స్ చేసి నాటౌట్‌గా నిలిచింది. దీంతో 3 వికెట్ల నష్టానికి 50 ఓవర్లలో 325 పరుగుల భారీ లక్ష్యాన్ని దక్షిణాఫ్రికా ముందుంచింది. దీంతో బ్యాటింగ్‌కు దిగిన దక్షిణాఫ్రికా బ్యాటర్లు లూరా వల్వర్డ్ 135 బంతుల్లో 135 పరుగులు, 12 ఫోర్లు, 3 సిక్స్‌లతో నాటౌట్‌గా సత్తా చాటింది, మరో బ్యాటర్ మార్జినే కాప్ 94 బంతుల్లో 114 పరుగులు, 11 ఫోర్లు, 3 సిక్స్‌లతో టీమిండియా బౌలర్లను పటిష్టంగా ఎదుర్కొన్నారు. వీరితో పాటు నదీని డి కెర్లాక్ 22 బంతుల్లో 28 పరుగులు, అన్నేక్ బోష్క 23 బంతుల్లో 18 పరుగులు చేసి జట్టు స్కోరు పెంచేందుకు తీవ్ర ప్రయత్నం చేశారు. టీమిండియా బౌలర్లు అరుంధతీరెడ్డి, దీప్తి శర్మ, మంధన తలా ఒక వికెట్, పూజా వస్త్రాకర్ 2 వికెట్లు పడగొట్టారు. దీంతో 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 321 పరుగులతో దక్షిణాఫ్రికా పరాజయం చెందింది.

### పావో నుర్మీ గేమ్స్‌లో..

# నీరజ్ చోప్రాకు స్వర్ణం




**ఢిల్లీ:** పావో నుర్మీ గేమ్స్‌లో ప్రపంచ, ఒలింపిక్ ఛాంపియన్ నీరజ్ చోప్రా స్వర్ణ పతకాన్ని దక్కించుకున్నాడు. దీంతో ఈ సీజన్‌లో తన జోరును కొనసాగిస్తూ ఇప్పుడు మూడో పతాకాన్ని సాధించడం విశేషం. ఫిన్‌లాండ్‌లోని టర్కులో జరిగిన పావో నుర్మీ గేమ్స్‌లో భారత్ స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా జావెలిన్‌ను 85.97 మీటర్ల దూరం విసిరి అగ్రస్థానాన్ని సంపాదించి విజేతగా నిలిచాడు. ఇక ఫిన్‌లాండ్‌కు చెందిన టోనీ కెరనెన్ 84.19 మీటర్ల దూరం విసిరి రెండో స్థానంలో రజతాన్ని నెగ్గగా, ఫిన్‌లాండ్‌కే చెందిన ఒలివెర్ హెలాండర్ 83.96 మీటర్ల దూరం విసిరి మూడో స్థానం కింద కాంస్య పతకాన్ని సంపాదించాడు.

ఇక గ్రెనెడాకు చెందిన, రెండుసార్లు ప్రంచఛాంపియన్ అండర్సన్ పీటర్స్ 82.58 మీటర్ల దూరం విసిరి నాలుగో స్థానంలో నిలిచాడు. ఈ ఏడాది నీరజ్ దోహా డైమండ్ లీగ్ మీట్‌లో రెండో స్థానాన్ని పొందగా, భువనేశ్వర్‌లో జరిగిన ఫెడరేషన్ కప్ మీట్‌లో పసిడి పతకాన్ని సొంతం చేసుకున్నాడు.

# టీమిండియా 'హెచ్ కోచ్'పై ఉత్కంఠ!

### అడ్వైజరీ కమిటీ ఇంటర్వ్యూకు గంభీర్, రామన్

### కమిటీ సిఫార్సు మేరకు బిసిసిఐ నిర్ణయం

**ఢిల్లీ:** భారత్ మాజీ ఓపెనర్లు గౌతమ్ గంభీర్, డబ్ల్యూవీ రామన్‌లు టీమిండియా హెడ్ కోచ్ పదవి కోసం క్రికెట్ అడ్వైజరీ కమిటీ (సీఏసీ) ఇంటర్వ్యూకు హాజరయ్యారు. ఆన్ లైన్ వేదికగా అడ్వైజరీ కమిటీ హెడ్ అశోక్ మల్హోత్రా నిర్వహించిన ఇంటర్వ్యూలో వీరిరువురూ పాల్గొన్నారు. కమిటీ సభ్యులు వారిని పలు ప్రశ్నలు అడిగారు. తదుపరి గంభీర్, రామన్‌లు తమ అనుభవాలు తదితర వివరాలను ప్రజెంటేషన్ ఇచ్చారు. సుమారు 40 నిముషాల పాటు ఈ ఆన్ లైన్ ఇంటర్వ్యూ జరిగింది. టీమిండియా కోసం వచ్చే మూడేళ్ల పాటు తమ అనుభవాలను ఎలా ఉపయోగిస్తారనే దానితో పాటు, పూర్తి స్థాయిలో సర్వీసు అందించేందుకు ఉన్న అవకాశాలను గూర్చి ఇరువురూ ఇంటర్వ్యూలో విపులీకరించారు. కాగా ప్రస్తుత టీ 20 వర్డ్ కప్-2024 టోర్నీ పర్యటనలో ఉన్న టీమిండియాతో పాటు, వారితో ఉన్న హెచ్ కోచ్, బ్యాటింగ్ దిగ్గజం రాహుల్ ద్రవిడ్ పదవీ కాలం గత ఏడాది నవంబరు నెలతో ముగిసింది. అయితే అమెరికా, వెస్టిండీస్‌లలో జరుగుతున్న టీ 20 ప్రపంచ కప్ కోసం ద్రవిడ్‌కు తాత్కాలికంగా పొడిగింపు ఇచ్చారు. ఈ నేపథ్యంలో కొత్త కోచ్ కోసం ఇది వరకే భారత్ క్రికెట్ కంట్రోలు బోర్డు (బిసిసిఐ) అన్వేషణ ప్రారంభించింది. ఇందులో భాగంగా హెడ్ కోచ్ పదవి భర్తీ కోసం ఇప్పటికే నోటిఫికేషన్ ఇవ్వడంతో పాటు, దరఖాస్తుల స్వీకరణ, స్క్రూటినీ పూర్తియ్యాయి. స్క్రూటినీ పూర్తయ్యాక చివరకు ఇద్దరిని ఎంపిక చేసింది. వీరిలో గంభ్బర్, రామన్‌లలో ఒకరిని ఖాయం చేసేందుకు క్రికెట్ కంట్రోల్ బోర్డు నిర్ణయించింది. ఇందుకు అనుగుణంగానే తుది ఇంటర్వ్యూను ఏర్పాటు చేసింది. ఇంటర్వ్యూ ముగిసిన తర్వాత క్రికెట్ అడ్వైజరీ కమిటీ ఇచ్చిన నివేదికలో సిఫార్సు చేసిన మేరకు నిర్ణయాన్ని వెలువరించాలనే యోచనలో క్రికెట్ కంట్రోల్ బోర్డు ఉంది.




# భారత్ ఆర్చరీ టీమ్‌కు టాప్ సీడింగ్



**ఢిల్లీ:** ప్రపంచ కప్ ఆర్చరీ స్టేజ్-3 టోర్నీ కాంపౌండ్ విభాగంలో భారత్ మహిళల, పరుషుల జట్లకు టాపన సీడింగ్ లభించింది. టర్కీలోని అంటాల్యాలో జరిగిన క్వాలిఫయింగ్ రౌండ్‌లో ఆసియా క్రీడల ఛాంపియన్, ఆంధ్రప్రదేశ్ ప్లేయర్ వెన్నం జ్యోతి సురేఖ, ప్రపంచ చాంపియన్ అదితి స్వామీ, ప్రణీత్ కౌర్‌లతో కూడిన భారత్ మహిళల జట్టు 2100 పాయింట్లు స్కోర్ చేసి టాప్ ర్యాంక్‌లో నిలిచింది. ఫలితంగా టీమ్ విభాగంలో భారత్ జట్టు నేరుగా క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ ఆడనుంది. జ్యోతి సురేఖ 705 పాయింట్లతో 2వ స్థానంలోన, అదితి 699 పాయింట్లతో 10వ స్థానంలో, పరిణత్ 696 పాయింట్లతో 14వ స్థానంలో నిలిచారు. నఅలాగే భారత్ పురుషుల కాంపౌండ్ జట్టు క్వాలిఫయింగ్‌లో భారత్ జట్టు అగ్రస్థానాన్ని దక్కించుకుంది. 710 పాయింట్లతో ప్రియాంశ్, 710 పాయింట్లతో అభిషేక్ వర్మ, 705 పాయింట్లతో ప్రథమేశ్‌లతో కూడిన భారత్ పురుషుల కాంపౌండ్ జట్టు క్వాలిఫయింగ్ రౌండ్‌లో 2125 పాయింట్లు సాధించి అగ్రస్తానాన్ని దక్కించుకుంది.

# చెస్ టోర్నమెంట్‌లో టైటిల్ దక్కించుకున్న అర్జున్

**ఢిల్లీ:** తెలంగాణ యువ చెస్ ఆటగాడు ఇరిగేసి అర్జున్ ఖాతాలో మరో ప్రతిష్టాత్మక టైటిల్ చేరింది. ఆర్మేనియాలోని జెర్మూక్ వేదికగా జరిగిన స్టెపన్ అవగ్యన్ మెమోరియల్ చెస్ టోర్నీమెంట్‌లో అర్జున్ విజేతగా నిలిచాడు. ఈ చెస్ టోర్నమెంట్ చివరి 9వ రౌండ్‌లో నల్లపావుతో బరిలోకి దిగిన అర్జున్, ఆర్మేనియాకే చెందిన పెట్రోస్యన్‌తో గేమ్‌ను 43 ఎత్తుల్లో డ్రా చేసుకున్నాడు. దీంతో 6.5 పాయింట్లతో అర్జున్ టైటిల్ నెగ్గాడు.

ఈ టోర్నీలో 9 గేములు ఆడిన అర్జున్ నాలుగింటిలో గెలిచి 5గేమ్‌లను డ్రా చేసుకున్నాడు. పెట్రోస్యన్‌తో మ్యాచ్ కంటే ముందే రష్యా ఆటగాడు వోలోడర్ ముర్జిన్‌ను ఓడించి మరో రెండు రౌండ్లు ఉండగానే టైటిల్ ఖాయంచేసుకున్నాడు. తాజావిజయంతో ప్రపంచ చెస్‌లైవ్ ర్యాంకింగ్స్‌లో2,778 పాయింట్లతో నాలుగోస్థానానికి దూసుకెళ్లాడు. కార్ల్‌సన్,నకముర, ఫాబియానో తొలి మూడు స్థానాల్లో ఉన్నారు.

# వాణిజ్యం

# ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జూన్ 19:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం తీవ్ర ఒడుదుడుకులు ఎదుర్కొన్నాయి. అంతర్జాతీయ మార్కెట్ల సానుకూల సంకేతాలతో బుధవారం ఉదయం ఉత్సాహంగా ప్రారంభమైన సూచీలు ఆద్యంతం అదే జోరును కొనసాగించలేకపోయాయి. కొత్త గరిష్టాల వద్ద ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గుచూపడంతో మార్కెట్లు ఒత్తిడికి గురయ్యాయి. ఫలితంగా ఆరంభ లాభాలు ఆవిరయ్యాయి. చివరికి సెన్సెక్స్ 36 పాయింట్లు లాభపడగా, నిఫ్టీ 41 పాయింట్లు నష్టపోయింది. ఉదయం 77,543 పాయింట్ల వద్ద ఉత్సాహంగా మొదలైన సెన్సెక్స్ ఒక దశలో 77,851 పాయింట్ల వద్ద సరికొత్త జీవనకాల గరిష్టానికి చేరింది. అయితే దేశీయంగా దిగ్గజ రంగ షేర్లలో అమ్మకాలు సూచీలను దెబ్బ తీశాయి. దీంతో ఇంట్రాడేలో 76,954 పాయింట్ల కనిష్టానికి చేరిన సూచీ, చివరికి 36.45 పాయింట్ల స్వల్పంగా లాభపడి 77,337.59 పాయింట్ల వద్ద ముగిసింది. అటు నిఫ్టీ కూడా 23,412-23,664 పాయింట్ల మధ్య కదలాడింది. మార్కెట్ ముగిసే సమయానికి 41.90 పాయింట్లు నష్టపోయి 23,516 వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.45 వద్ద ముగిసింది. బ్యాంకింగ్, ఐటి మినహా దాదాపు అన్ని రంగాల షేర్లు నష్టాలను చవిచూశాయి. మెటల్, చమురు, రియాల్టీ, ఆటో మొబైల్ సూచీలు 1-3 శాతం మేర నష్టపోయాయి. నిఫ్టీలో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, కోటక్ మహీంద్రా బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. టైటాన్ కంపెనీ, మారుతి సుజుకి, ఎల్అండ్‌టి, హిండాల్కో, భారతీ ఎయిర్‌టెల్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.



# ఎంపిక చేసిన మార్గాల్లో ప్రీమియం ఎకానమీ సేవలు

**న్యూఢిల్లీ, జూన్ 19:** దేశీయంగా ఎంపిక చేసిన కొన్ని మార్గాల్లో జులై నుంచి ప్రీమియం ఎకానమీ సేవలు ఆరంభిస్తున్నట్లు ఎయిరిండియా ఓ ప్రకటనలో తెలియచేసింది. దేశీయ సంస్థల్లో ప్రస్తుతం విస్తారా మాత్రమే డొమెస్టిక్ మార్గాల్లో ఈ శ్రేణి సేవలు అందిస్తోంది. ఇప్పటికే మూడు శ్రేణుల కాన్ఫిగరేషన్‌తో రెండు ఏ320 నియో విమానాల్లో మార్పులు చేయించినట్లు ఆ సంస్థ వెల్లడించింది. వీటిల్లో 8 బిజినెస్ క్లాస్, అదనపు లెగ్ రూమ్‌లతో మరో 24 ప్రీమియం ఎకానమీ, 132 ఎకానమీ సీట్లు ఉండనున్నట్లు వెల్లడించింది.

తమ అతిథులకు మెరుగైన ఆప్షన్లు ఉండాలనే ఈ నిర్ణయం తీసుకొన్నట్లు సంస్థ పేర్కొంది. తమ చిన్న శ్రేణి విమానాల్లో తొలిసారి ఎయిరిండియా ఇటువంటి సేవలను అందుబాటులోకి తెచ్చింది. 'మా విమానాల్లో ప్రయాణ అనుభవాన్ని మెరుగుపర్చేలా చిన్నశ్రేణి విమానాల్లో ఇంటీరియర్‌లో మార్పులు చేసి త్రీక్లాస్ క్యాబిన్‌ను అందుబాటులోకి తెచ్చాం' అని ఎయిరిండియా సిఇఒ, ఎండి క్యాంప్‌బెల్ విల్సన్ పేర్కొన్నారు. కంపెనీ నిర్వహిస్తున్న దేశీయ, స్వల్పదూరం ప్రయాణించే అంతర్జాతీయ విమానాల్లో ఈ సౌకర్యాలను తొలుత అప్‌గ్రేడ్ చేయనున్నాయి. వీటిల్లో ఎయిర్ బస్ ఏ350, బోయింగ్ బి777 విమానాలు ఉండనున్నాయి. ఇక పెద్ద విమానాల్లో రానున్న రెండేళ్లలో ఇటువంటి అప్‌గ్రేడ్లు చేసే అవకాశం ఉంది. వచ్చే యేడాదిలోపు ఎయిరిండియా త్రీక్లాస్ కాన్ఫిగరేషన్‌ను మొత్తం చిన్న ఆకారం విమానాల్లో సిద్ధం చేయాలని ప్లాన్ చేస్తోంది. ప్రస్తుతం ఉన్న విమానాలను మెల్లగా రీఫిటింగ్‌కు పంపనున్నారు. కొత్తగా వచ్చేవి మాత్రం త్రీక్లాస్ కాన్ఫిగరేషన్‌తోనే వస్తాయి.



# ఇండస్ టవర్స్‌లో ఎయిర్‌టెల్ వాటా విక్రయం..

**ముంబై, జూన్ 19:** బుధవారం దేశీయ స్టాక్ మార్కెట్లో ఇండస్ టవర్స్ లిమిటెడ్ కంపెనీ షేర్లు ఫోకస్‌లో కొనసాగుతున్నాయి. వాస్తవానికి వొడాఫోన్ సంస్థ తన టవర్స్ వ్యాపారంలో దాదాపు 20శాతం విక్రయించడంతో పెద్ద ప్రకంపనలు నమోదయ్యాయి. ఈ క్రమంలో భారీగా కంపెనీ షేర్లు బుధవారం చేతులు మారాయి. టెలికం దిగ్గజం ఎయిర్‌టెల్ బుధవారం ఇండస్ టవర్స్ కంపెనీలో ఒకశాతం వాటాను కొనుగోలు చేయడం విశేషం. ఈ క్రమంలో టెలికం దిగ్గజం ఏకంగా 2.695 కోట్ల ఈక్విటీ షేర్లను కొనుగోలు చేసింది. అయితే దీనికి ముందు ఇండస్ టవర్స్ వ్యాపారంలో ఎయిర్‌టెల్ 47.95 శాతం వాటాను హోల్డ్ చేస్తోంది. వొడాఫోన్ గ్రూప్ ఇండస్ టవర్స్ కంపెనీకి చెందిన 53.3 కోట్ల షేర్లను విక్రయించి రూ.17,065 కోట్లను సమీకరించింది. వొడాఫోన్ తన ఆర్థిక పరిస్థితులను క్రమబద్ధీకరించడానికి ఈ విక్రయం తీసుకుందని వెల్లడైంది. అయితే ఇంట్రాడేలో ఇండస్ టవర్స్ కంపెనీ షేర్లు దాదాపు 6శాతం పడిపోయాయి. బ్రిటన్‌కు చెందిన వొడాఫోన్‌గ్రూప్ ఇండస్ టవర్‌నస కంపెనీలో దాదాపు 19శాతం వాటాను బ్లాక్ డీల్ ద్వారా విక్రయించింది. అయితే బ్లాక్ డీల్ లావాదేవీకి ముందు, వొడాఫోన్ గ్రూప్ 567.2 మిలియన్ షేర్లను లేదా టవర్ కంపెనీలో 21శాతం వాటాను కలిగి ఉంది. అదే సమయంలో బ్లాక్ డీల్ కోసం ధర బ్యాండ్ ఒకోనక షేరుకు రూ.310-341 మధ్య నిర్ణయించబడింది.



# 'టాటా' వాహనాల ధరల పెంపు




**ముంబై, జూన్ 19:** ప్రముఖ ఆటోమొబైల్ సంస్థ టాటామోటార్స్ మరోసారి వాహనాల ధరల పెంపునకు సిద్ధమైంది. వాణిజ్య వాహనాల ధరలను పెంచనున్నట్లు బుధ వారం ప్రకటించింది. ఎక్స్ షోరూం ధరలపై 2 శాతం వరకు పెంపు ఉంటుందని పేర్కొంది. కొత్త ధరలు జులై 1 నుంచి అమల్లోకి వస్తాయని పేర్కొంది. నిర్వహణ వ్యయాలు, ముడి సరుకుల ధరలు పెరిగిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు టాటా మోటార్స్ ఎక్చేంజ్ ఫైలింగ్‌లో పేర్కొంది. నిర్దిష్ట మోడల్, వేరియంట్ ఆధారంగా ధరల పెంపులో మార్పు ఉంటుంది. అయితే కంపెనీ వాణిజ్య వాహన ధరల్ని పెంచడం ఈ యేడాదిలో ఇది మూడోసారి. మరోవైపు కంపెనీ టాటా మోటార్స్‌ను రెండు వేర్వేరు నమోదిత సంస్థలుగా ప్రకటించింది. ఇకపై కమర్షియల్ వాహనవిభాగం, దాని పెట్టుబడులు ఓ సంస్థగా ఉంటాయి. ప్యాసింజర్, ఎలక్ట్రిక్,జాగ్వార్ ల్యాండ్‌రోవర్‌తో కూడిన ప్రయాణికుల వాహనవిభాగం, దాని పెట్టుబడులు ఇంకో సంస్థగా ఉండనున్నాయి.

# భారీగా బంగారం, వెండి దిగుమతులు

**న్యూఢిల్లీ, జూన్ 19:** యుఎఇ నుంచి బంగారం, వెండి దిగుమతులు గత ఆర్థిక సంవత్సరంలో గణనీయంగా పెరిగాయి. 210 శాతం అధికంగా 10.7 బిలియన్ డాలర్ల విలువైన బంగారం, దిగుమతులు నమోదైనట్లు గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనీయేటివ్ (జిటిఆర్ఐ) సంస్థ అధ్యయనంలో తెలిసింది. 2022-23లో బంగారం, వెండి దిగుమతుల విలువ 3.5 బిలియన్ డాలర్లుగానే ఉంది. భారత్-యుఎఇ సమగ్ర అర్థిక భాగస్వామ్య ఒప్పందం (సిఇపిఎ) కింద యుఎఇకి భారత్ కల్పించిన కస్టమ్స్ డ్యూటీ రాయితీలే ఈ పెరుగుదలకు కారణమని జిటిఆర్ఇ ఓ నివేదికలో వెల్లడించింది. పెరిగిన దిగుమతులను నియంత్రించేందుకు కస్టమ్స్ డ్యూటీ రాయితీలను సమీక్షించాల్సిన అవసరాన్ని ప్రస్తావించింది. యుఎఇ నుంచి వెండి దిగుమతులపై 7శాతం టారిఫ్ రాయితీని భారత్ కల్పిస్తోంది. దిగుమతుల పరిమాణంపై ఎలాంటి పరిమితి విధించలేదు. అదే బంగారం అయితే ఒక ఆర్థిక సంవత్సరంలో 160 మెట్రిక్ టన్నుల వరకు ఒక శాతం డ్యూటీ రాయితీ కింద అనుమతించింది. 2022 మే నుంచి రెండు దేశాల మధ్య సిఇపిఎ అమల్లోకి వచ్చింది. దీనికి తోడు గిఫ్ట్ సిటీలోని 'ఇండియా ఇంటర్నేషనల్ బులియన్ ఎక్చేంజ్' ద్వారా యుఎఇ నుంచి ప్రైవేట్ సంస్థలు బంగారం, వెండి దిగుమతులకు ప్రభుత్వం అనుమతించింది. బంగారం, వెండి మినహా యుఎఇ నుంచి ఇతర ఉత్పత్తుల దిగుమతులు గత ఆర్థిక సంవత్సరంలో క్షీణించాయి. 2022-23లో 48బిలియన్ డాలర్ల విలువైన ఉత్పత్తులు యుఎఇ నుంచి భారత్‌కు రాగా 2023-24లో 9.8శాతం తక్కువగా 48బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. యుఇఎ నుంచి బంగారం, వెండి దిగుమతులు ఇక ముందూ ఇదే స్థాయిలో కొనసాగకపోవచ్చని జిటిఆర్ఐ వ్యవస్థాపకుడు అజయ్ శ్రీవాస్తవ పేర్కొన్నారు. ఎందుకంటే యుఎఇలో బంగారం లేదా వెండితవ్వకాలు లేవని, ఆ దేశానికి ఈ ఉత్పత్తుల ఎగుమతులతో ఒనగూడే అదనపు విలువ ఏమంత ఉండదన్నారు. 'ప్రస్తుతం భారత్‌లో బంగారం, వెండి ఆభరణాల దిగుమతులపై 15శాతం సుంకం అమలవుతోంది. ఇదే అసలు మూలంలోని సమస్య. టారిఫ్‌లను 5శాతా నికి తగ్గించినట్లయితే అక్రమ రవాణా, దుర్వినియోగానికి అడ్డుకట్ట పడుతుది' అని శ్రీవాస్తవ అభిప్రాయపడ్డారు. యుఎఇ నుంచి దిగుమతులపై తక్కువ టారిఫ్ నేపథ్యంలో ఆర్బిట్రేజ్ ట్రేడింగ్‌ను నియంత్రించేందుకు రాయితీతో కూడి కస్టమ్స్ సుంకాలను సమీక్షించాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు.



# 49% పెరిగిన డిజిటల్ రుణాలు

**ముంబై, జూన్ 19:** డిజిటల్ రుణాల గురించి ఆందోళనలు కొనసాగుతున్నప్పటికీ, వాటి డిమాండ్ మాత్రం గణనీయమైన వేగంతో పెరుగుతోంది. తాజాగా పరిశ్రమల సంఘం ఫిన్‌టెక్ అసోసియేషన్ ఫర్ కన్స్యూమర్ ఎంపవర్‌మెంట్ (ఫేస్) నివేదిక 2023-24 ఆర్థిక సంవత్సరంలో డిజిటల్ రుణాలు ఏకంగా 49శాతం పెరిగి రూ.1.46 లక్షల కోట్లకు చేరుకున్నాయని వెల్లడించింది. అలాగే డిజిటల్ రుణాలసంఖ్య 35శాతం పెరిగి 10కోట్లకుపైగా చేరాయని తెలిపింది. మొత్తం 37 రిజిస్టర్డ్ ఫిన్‌టెక్ కంపెనీల నుంచి ఫేస్ సమాచారం సేకరించింది. డిజిటల్ రుణాల విషయంలో భారతీయ రిజర్వ్ బ్యాంకు ఆందోళనలు వ్యక్తం చేస్తూనేఉంది. అటువంటి రుణాల్లో జరిగే మోసాలను అరికట్టేందుకు ఆర్‌బిఐ మార్గదర్శకాలను రూపొందిస్తోంది. నివేదిక ప్రకారం, ఈ యేడాది మార్చి త్రైమాసికంలో ఫిన్‌టెక్ కంపెనీలు సగటున రూ.13,418 రుణాన్ని అందించాయి. మొత్తం రూ.40,322 కోట్ల విలువైన 2.69 కోట్ల రుణాలను పంపిణీ చేశాయి. గతేడాది ఇదే సమయంలో సగటు డిజిటల్ రుణం రూ.12,648గా ఉందని పేర్కొన్నాయి.

# 4% తగ్గిన డీజిల్ డిమాండ్

**న్యూఢిల్లీ, జూన్ 19:** దేశవ్యాప్తంగా జూన్ ప్రథమార్థంలో డీజిల్ వినియోగం 4శాతం క్షీణించింది. కొన్ని ప్రాంతాల్లో నెలకొన్న తీవ్ర వేడి వాతావరణ పరిస్థితులు రవాణాపై ప్రభావం చూపించడం వల్లే వినియోగం తగ్గినట్లు తెలుస్తోంది. సాధారణంగా ఎన్నికల తరుణంలో ఇంధన విక్రయాలు పెరుగుతుంటాయి. కానీ ఈ యేడాది ఎన్నికల సమయంలో వినియోగం నెలవారీగా క్షీణిస్తూ వచ్చింది. ఎన్నికలు ముగిసిన మరుసటి నెలలోనూ వినియోగం తగ్గడం వాతావరణ పరిస్థితుల వల్లేనన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. జూన్ 1 నుంచి 15 మధ్య 3.95 మిలియన్ టన్నుల డీజిల్ విక్రయాలు నమోదైనట్లు ప్రభుత్వ రంగ ఆయిల్ మార్కెటింగ్ సంస్థల గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. క్రితం యేడాది ఇదే కాలంలోని గణాంకాలతో పోలిస్తే 3.9శాతం తక్కువ కావడం విశేషం. అంతేకాకుండా ఈ యేడాది మార్చిలో 2.7శాతం, ఏప్రిల్‌లో 2.3 శాతం, మే నెలలో 1.1 శాతం చొప్పున డీజిల్ విక్రయాలు క్షీణించాయి. ఇక జూన్ మొదటి 15 రోజుల్లో పెట్రోల్ అమ్మకాలు 1.42 మిలియన్ టన్నులుగా ఉన్నాయి. క్రితం యేడాది ఇదే కాలంలోనూ 1.41 మిలియన్ టన్నుల విక్రయాలే జరిగాయి. మే నెల మొదటి అర్ధ భాగంలోని విక్రయాలతో పోల్చి చూస్తే అమ్మకాలు 3.6శాతం తగ్గాయి. వేసవిలో అధిక వేడి నుంచి ఉపశమనం కోసం కార్లలో ఏసీ వినియోగం పెరుగుతుంది. ఇది అధిక ఇంధన వినియోగానికి దారితీస్తుంది. అయినా కానీ, ఈ వేసవిలో ఇంధన అమ్మకాలు క్షీణించాయి. ఏప్రిల్‌లో పెట్రోల్, డీజిల్ ధరలను లీటర్‌కు రూ.2 చొప్పున ప్రభుత్వ రంగ సంస్థలు తగ్గించడం కూడా అమ్మకాలకు ప్రేరణ నివ్వలేదని తెలుస్తోంది. పెట్రోలియం ఉత్పత్తుల మొత్తం అమ్మకాల్లో డీజిల్ వాటా 40శాతంగా ఉంటోంది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.